Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 192 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ మంగళవారం 05-08-2025 పేజీలు :12 వెల :2/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 9398191920.




# గ్లోబల్ జీసిసి రాజధానిగా హైదరాబాద్

- 2 వేలకు పైగా లైఫ్ సైన్సెస్ కంపెనీలు, 2 వందలకు పైగా ప్రఖ్యాత అంతర్జాతీయ సంస్థల
- కార్యకలాపాలు నగరం నుంచే భారత్ ఫార్మాస్యూటికల్ ఉత్పత్తిలో సుమారు 40 శాతం తెలంగాణలోనే
- ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న ప్రతి 3 టీకాల్లో ఒకటి హైదరాబాద్ నుంచే.
- మధుమేహం, ఆంకాలజీ, ఇమ్యునాలజీ, న్యూరో సైన్స్ రంగాల్లో ఎలీ లిల్లీ విశేష కృషి
- ఎలీ లిల్లీ (గ్లోబల్ కేపబిలిటీ సెంటర్) ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి




**హైదరాబాద్ :** తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 20 నెలల్లోనే చేసిన ప్రయత్నాల ఫలితంగానే ఈ రోజు హైదరాబాద్ ప్రపంచ స్థాయి గ్లోబల్ జీసిసి రాజధానిగా ఎదిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం గచ్చిబౌలిలో ఎలీ లిల్లీ (గ్లోబల్ కేపబిలిటీ సెంటర్) ప్రారంభోత్సవ కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఎలీ లిల్లీ సంస్థ లీడర్ షిప్‌ను, ఉద్యోగులను సిఎం సాదారంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ మాట్లాడుతూ తెలంగాణ లైఫ్ సైన్సెస్ రంగంలో ఈ రోజు చరిత్రక మైలురాయిగా నిలిచిపోతుందని ఆయన అన్నారు. ఈరోజు జరిగిన ఈ కార్యక్రమమే తిరుగులేని నిదర్శనమని ఆయన చెప్పారు. భారతదేశ లైఫ్ సైన్సెస్ రాజధానిగా హైదరాబాద్ ఇప్పటికే గుర్తింపు పొందిందని, 2 వేలకు పైగా లైఫ్ సైన్సెస్ కంపెనీలు ఇక్కడ ఉన్నాయన్నారు. 2 వందలకు పైగా ప్రఖ్యాత అంతర్జాతీయ సంస్థలు హైదరాబాద్ నుంచి తమ కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయని సిఎం రేవంత్ తెలిపారు. భారత్ ఫార్మాస్యూటికల్ ఉత్పత్తిలో సుమారు 40 శాతం తెలంగాణలోనే జరుగుతోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

జీనోమ్ వ్యాలీ పరిశోధన- అభివృద్ధి సముదాయంగా ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న ప్రతి 3 టీకాల్లో ఒకటి హైదరాబాద్‌లోనే అభివృద్ధి చేయడం లేదా తయారవుతుండటం తమకు గర్వకారణమని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీ, భారతదేశంలోని అతిపెద్ద లైఫ్ సైన్సెస్ పరిశోధన- అభివృద్ధి సముదాయంగా నిలిచిందన్నారు. ప్రపంచంలోని అగ్రశ్రేణి ఫార్మాస్యూటికల్, బయోటెక్నాలజీ సంస్థల కోసం హైదరాబాద్ అత్యంత ప్రాధాన్యత కలిగిన ప్రపంచ గమ్యస్థానంగా మారిందన్నారు. ఈ రోజు, ఎలీ లిల్లీ సంస్థ రాకతో, లైఫ్ సైన్సెస్ రంగంలో తాము మరో మెట్టుకు చేరుకున్నామని చెప్పారు. మధుమేహం, ఆంకాలజీ, ఇమ్యునాలజీ, న్యూరో సైన్స్ రంగాల్లో ఎలీ లిల్లీ సంస్థ కృషి ఒక గేమ్-ఛేంజర్‌గా నిలిచిపోతుందని తెలిపారు.

**తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా**

తమ ప్రభుత్వ చిత్తశుద్ధి, దృష్టికోణం, కృషి ఫలితంగానే ఇది సాధ్యమైందన్నారు. ఈ విజయం సాధించడంలో అహర్నిశలు మంత్రి శ్రీధర్ బాబు, జయేశ్ రంజన్, పాలుపంచుకున్నారని, ఈ సందర్భంగా వారికి ఆయన అభినందనలు తెలిపారు. ఇది తెలంగాణ రైజింగ్ 2047 దిశగా తాము వేసిన మరో ముఖ్యమైన అడుగు అని ఆయన అన్నారు. తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఆయన చెప్పుకొచ్చారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్దుతామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

**పరిశోధనలో కీలక పాత్ర**

తెలంగాణపై నిరంతర నమ్మకం ఉంచి, అండగా నిలిచి అన్ని విధాలుగా మద్దతు ఇస్తున్నందుకు పారిశ్రామికవేత్తలు, - పెట్టుబడిదారులు, ప్రపంచ శ్రేణి కార్పొరేషన్లకు, కంపెనీలకు ఈ సందర్భంగా సిఎం రేవంత్ ధన్యవాదాలు తెలిపారు. ఈ రోజు ప్రారంభమైన ఎలీ లిల్లీ నూతన కేంద్రం ఆ సంస్థ గ్లోబల్ కార్యకలాపాలను మరింత వేగవంతం

మిగితా 2లో



## హైదరాబాద్ అంతర్జాతీయ ఫార్మా కంపెనీలకు గమ్యస్థానం: శ్రీధర్ బాబు

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులకు అనువైన వాతావరణం ఉందని తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. రాష్ట్రంలో వివిధ రాష్ట్రాలు, దేశాలకు చెందిన ప్రజలు ఉన్నారని అన్నారు. అమెరికాకు చెందిన లిల్లీ ఫార్మా కంపెనీని, గచ్చిబౌలిలో ప్రముఖ ఫార్మా కంపెనీని సిఎం రేవంత్ రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఈ ప్రారంభోత్సవంలో సిఎం, మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ 2047 లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని, రాష్ట్రంలో ఫార్మా కంపెనీలకే ప్రత్యేకమైన జినోమ్ వ్యాలీ ఉందని తెలియజేశారు.

మెడ్ టెక్నాలజీకి రాష్ట్రం ప్రత్యేకమైన హబ్ గా ఎదుగుతోందని, అంతర్జాతీయ ఫార్మా కంపెనీలకు హైదరాబాద్ గమ్యస్థానంగా ఉందని ప్రశంసించారు. హైదరాబాద్ లో అత్యాధునికమైన కమాండ్ కంట్రోల్ సెంటర్ (Command Control Center) ఉందని, ఎఐ టెక్నాలజీ రీసెర్చ్

మిగితా 2లో



## మార్నింగ్ వాక్‌లో ఎంపీ చైన్ చోరీ

**న్యూఢిల్లీ :** కాంగ్రెస్ ఎంపీ సుధా రామకృష్ణన్ ఢిల్లీలో మార్నింగ్ వాక్ చేస్తున్న సమయంలో తన మెడలోని చైన్ కొట్టేశారని ఆమె సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. డిఎంకె నాయకురాలు రజతితో కలిసి చాణక్య పురిలోని పోలండ్ సమీపంలో మార్నింగ్ వాక్ చేస్తుండగా ఈ సంఘటన జరిగిందని ఆమె పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై కేంద్ర హెూంమంత్రి అమిత్‌షాకు కూడా లేఖ రాశారు. "ఉదయం 6.15 6.20 గంటల సమయంలో హెల్మెట్ పెట్టుకొని స్కూటీ మీద మాకు ఎదురుగా వచ్చిన ఒక వ్యక్తి.. నా మెడలోని బంగారు గొలుసును లాక్కొని పారిపోయాడు. మాకు ఎదురుగా బండిపై నిదానంగా వస్తుండటంతో అతడిని మేం చైన్ స్నాచర్‌గా అనుమానించలేదు. అతడు బలంగా గొలుసు లాగడంతో నా మెడమీద గాయాలయ్యాయి. నా డ్రెస్ కూడా కొద్దిమేర చినిగింది. కిందపడిపోకుండా ఎలాగోలా ఆగాను. తర్వాత మేమిద్దరం సహాయం కోసం ఎదురుచూశాం. కొద్ది సేపటికి

మిగితా 2లో



## బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై బిజెపి పూర్తి మద్దతు : రామచందర్ రావు

**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి బిసి రిజర్వేషన్లు ఇవ్వడం ఇష్టం లేదని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు తెలిపారు. ఢిల్లీలో కాంగ్రెస్ ధర్నాపై రామచందర్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. బిసిలకు 42 శాతం బిల్లు పెట్టినప్పుడు ముస్లింలకు 10 శాతం ఇస్తామని చెప్పలేదని అన్నారు.

ఈ సందర్భంగా తెలంగాణ భవన్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. హైదరాబాద్ లో చేసినట్లే ఢిల్లీకి వెళ్లి నాటకాలు చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ కు చిత్తశుద్ధి ఉంటే బిసిలకే 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని చెప్పాలని డిమాండ్ చేశారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామంటే బిజెపి పూర్తి మద్దతిస్తుందని తెలియజేశారు.

ముస్లింలకు 10 శాతం ఇస్తే, పదిశాతం బిసిలకు అన్యాయం జరుగుతుందని ఆవేదనను వ్యక్తం చేశారు. బిజెపి అడ్డుకుంటోందని ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ ను బిసిలు నమ్మరని అన్నారు. ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టే ఉద్దేశం

## అణు బెదిరింపుల పట్ల మరింత అప్రమత్తత అవసరం: రష్యా



**మాస్కో :** రష్యాకు చేరువలోని సముద్ర జలాల్లో రెండు అణు జలాంతర్గాములను మోహరించాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తమ నౌకాదళాన్ని ఆదేశించిన విషయం తెలిసిందే. దీనిపై ఇప్పటికే రష్యా స్పందిస్తూ తమ వద్ద కూడా తగినన్ని అణు జలాంతర్గాములు ఉన్నాయని పేర్కొంది. తాజాగా ఈ విషయంపై క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రీ పెస్కోవ్ మాట్లాడుతూ అణ్వాయుధాల వ్యాప్తిని నిరోధించడంపై తాము మరింత శ్రద్ధ వహిస్తామన్నారు. అణు బెదిరింపుల విషయంలో ప్రతి ఒక్కరూ మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రపంచ పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలన్నారు. ట్రంప్ ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కాఫ్ త్వరలో మాస్కోలో పర్యటించనున్న నేపథ్యంలో దిమిత్రీ పెస్కోవ్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. విట్కాఫ్ పర్యటనపై మాట్లాడుతూ ఆయనను మాస్కోకు

మిగితా 2లో

## ప్రత్యేక రాష్ట్రాల ఉద్యమ స్ఫూర్తి శిబూ సోరెన్ కన్నుమూత



**న్యూఢిల్లీ / రాంచీ:** గిరిజన భూ నేత, ప్రాంతీయ ఉద్యమ వెన్నెముక శిబూ సోరెన్ కన్నుమూశారు. మాజీ ముఖ్యమంత్రి, కేంద్ర మాజీ మంత్రి, ముక్తి మోర్చా (జెఎంఎం) వ్యవస్థాపకులు, రాజ్యసభ ఎంపి అయిన సోరెన్ గిరిజన ఉద్యమాల సైరన్ గా పేరొందారు. అనారోగ్య కారణాలతో దేశ రాజధాని ఢిల్లీలోని సర్ గంగారాం హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న ఈ నేత తమ 81వ ఏట సోమవారం మృతి చెందారు. నెలరోజుల క్రితం ఆసుపత్రిలో చేరిన ఆయన ఆరోగ్యం కొద్ది రోజులుగా విషమిస్తూ

మిగితా 2లో



2లో

## శ్రీకృష్ణుడే మొదటి రాయబారి: సుప్రీం ఆసక్తికర వ్యాఖ్యలు

## నువ్వు భారతీయుడివేనా..?: రాహుల్‌పై సుప్రీం ఆగ్రహం





**న్యూఢిల్లీ :** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. 2 వేల కిలోమీటర్ల మేర భారత భూభాగాన్ని చైనా ఆక్రమించుకుందని రాహుల్ చేసిన వ్యాఖ్యలను తప్పుబట్టింది. చైనా ఆక్రమించిందనే విషయం మీకెలా తెలుసని కాంగ్రెస్ నేతను ప్రశ్నించిన సర్వోన్నత న్యాయస్థానం.. నిజమైన భారతీయులెవరూ అలా మాట్లాడరని వ్యాఖ్యానించింది. రాహుల్ తరఫు న్యాయవాది అభిషేక్ సింఘ్వీ మాట్లాడుతూ..

మిగితా 2లో

సత్యమేవ జయతే



# గ్లోబల్ జీసీసి రాజధానిగా హైదరాబాద్

చేయడానికి ఉప యోగపడుతుందని సిఎం పేర్కొన్నారు. ఈ టెక్నాలజీ, ఇన్నోవేషన్ సెంటర్, ప్రపంచవ్యాప్తంగా రోగులకు పరిష్కారాల కోసం పరిశోధనలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. హైదరాబాద్‌లో టాలెంట్ ఉదని, లీడర్‌షిప్ ఉందని, దీంతోపాటు విజన్, మంచి పాలసీ, మౌలిక సదుపాయాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

**ఆరోగ్య సంరక్షణ ఆవిష్కరణలకు నెంబర్‌వన్ హబ్..**

తాను, తమ ప్రభుత్వం అన్ని వేళలా మీకు అండగా ఉంటామని వారికి సిఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. పారదర్శకత, అభివృద్ధి, ఆవిష్కరణలకు అనువైన వాతావరణం కల్పిస్తామన్నారు. హైదరాబాద్‌లో పని చేయబోయే ఎలీ లిల్లీ ఉద్యోగులు, కేవలం హైదరాబాద్‌లో నివసించడం, పనిచేయడం మాత్రమే కాదని, ఇప్పుడు మీరు మా కుటుంబ సభ్యులుగా మారారని సిఎం రేవంత్ తెలిపారు. మీ సహకారంతో, తెలంగాణను భారతదేశ లైఫ్ సైన్సెస్ రాజధానిగా మాత్రమే కాకుండా ప్రపంచంలో ఆరోగ్య సంరక్షణ ఆవిష్కరణలకు నంబర్ వన్ హబ్‌గ్గా తీర్చిదిద్దుతామని ఆయన పేర్కొన్నారు. మనమందరం కలిసి కొత్త ఆవిష్కరణలు చేద్దామని, ప్రజల జీవితాలను మారుద్దామని, ప్రపంచ ఆరోగ్య సంరక్షణ భవిష్యత్‌ను నిర్మిద్దామని సిఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు.

**క్రీడల్లో తెలంగాణను దేశానికి రోల్ మాడల్‌గా నిలపాలన్న సంకల్పంతో క్రీడా విధానం తెచ్చాం**

క్రీడల్లో తెలంగాణను రోల్ మోడల్ గా నిలుపాలనే సంకల్పంతోనే క్రీడా విధానాన్ని తెచ్చానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు హెచ్ఐసీసీలో నిర్వహించిన మొదటి ఎడిషన్ తెలంగాణ క్రీడా సదస్సు సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని మాట్లాడాడుతూ.. ఈ విధానంలో రాజకీయ జోక్యం తగ్గించాలన్న ఉద్దేశంతోనే పబ్లిక్ – ప్రైవేటు భాగస్వామ్యంతో క్రీడాపాలసీని రూపొందించామని తెలిపారు. క్రీడా రంగాన్ని ప్రోత్సహిస్తూ అత్యుత్తమ ఫలితాలను అందిస్తున్న కార్పొరేట్ సంస్థలు, ఆ రంగంలో విశేష అనుభవం ఉన్న వారిని ఆహ్వానించే ఒక బోర్డును ఏర్పాటు చేసినట్టు చెప్పారు.

హెచ్ఐసీసీలో నిర్వహించిన మొదటి ఎడిషన్ తెలంగాణ క్రీడా సదస్సు లో ముఖ్యమంత్రి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా తెలంగాణ క్రీడా విధానాన్ని ప్రకటించారు. దేశంలో క్రీడల అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రఖ్యాత సంస్థల ప్రతినిధులు, ప్రముఖ క్రీడాకారులు, క్రీడాభిమానులు ఈ కాంక్లేవ్ లో పెద్దఎత్తున రానున్న రోజుల్లో మంచి క్రీడాకారులను తయారు చేయాలన్న లక్ష్యంతో ఈ పాలసీ తెచ్చాం అన్నారు ఒక రోజు సదస్సు నిర్వహించి వదిలేయడానికి కాదు. వచ్చే రోజుల్లో ఈ దేశాన్ని ముందుకు నడిపించడానికి, ఒలింపిక్స్‌లో స్వర్ణం సాధించడమే లక్ష్యంగా పనిచేయాలి. ఈ వేదికలో పాల్గొన్న క్రీడాకారులంతా తెలంగాణ క్రీడా పాలసీలో భాగస్వాములే. క్రీడల్లో తెలంగాణను దేశానికి రోల్ మాడల్‌గా నిలపాలి. ఇది కొత్త ఆరంభం. ఇందుకు అందరికీ ఆహ్వానం పలుకుతున్నాం. క్రీడాభివృద్ధికి ఎలాంటి మద్దతు కావాలన్నా అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నాం. అందరం కలిసి ముందుకు సాగుదాం. తెలంగాణ పేరును ప్రపంచం ముందు నిలపడంలో మీ అందరి మద్దతు ఉండాలి.

నగరాలు, పట్టణాల్లో క్రీడామైదానాలు లేక, క్రీడలను ప్రోత్సహించే పరిస్థితులు లేని కారణంగా కాలేజీలు, విద్యా సంస్థల్లో యువత పెడదారులు పడుతున్నారు. ప్రభుత్వ పరంగా సరైన విధానాలు లేకపోవడం, క్రీడలను ప్రోత్సహించని కారణంగానే మాదక ద్రవ్యాలు వేగంగా విస్తరించే ప్రమాదం ఏర్పడుతోంది. మాదక ద్రవ్యాల వినియోగమే కాదు, అవి తెలంగాణలో అడుగు పెట్టాలంటే వణుకు పుట్టాలి. అందుకోసమే ఈగల్ వ్యవస్థను ఏర్పాటు చేశాం.

1956 ఒలింపిక్స్ ఫుట్‌బాల్ క్రీడలో 9 మంది క్రీడాకారులు హైదరాబాద్ నుంచి పాల్గొన్న చరిత్ర ఈ ప్రాంతానికి ఉంది. అక్కడి నుంచి ప్రారంభిస్తే ఆ తర్వాత ఎందరో క్రీడాకారులు ఇక్కడి నుంచి రాణించారు. అలా రాణించిన వారికి ప్రభుత్వం ఇంటి స్థలాలు, నగదు ప్రోత్సహకాలు, ఉద్యోగాలు కల్పించడం వంటి అనేక రకాలుగా ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. చదువులోనే కాదు క్రీడల్లో రాణిస్తే క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది. గడిచిన పది పదిహేను సంవత్సరాల కాలంలో క్రీడలకు ప్రోత్సహం లేక మైదానాలు ఫంక్షన్ హాళ్లుగా మారాయి.

ఇటీవలి ఒలింపిక్స్‌లో భారత్ 71 వ స్థానంలో ఉందంటే అందరూ ఆలోచించాలి. చిన్న దేశమైన దక్షిణ కొరియా 32 స్వర్ణ పతకాలు సాధిస్తే అందులో ఒక అమ్మాయి ఏకంగా 3 స్వర్ణాలు సాధించారు. 140 కోట్ల జనాభా ఉన్న భారత దేశానికి ఒక్క స్వర్ణం కూడా రాకపోవడం విచారకరం. 2036 ఒలింపిక్స్ నిర్వహించాలని దేశం ముందుకు వెళుతున్న నేపథ్యంలో కనీసం రెండు క్రీడలనైనా తెలంగాణలో నిర్వహించడానికి అవకాశం ఇవ్వాలని కోరాం.

దేశం ఒక బలమైన ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్న దశలో క్రీడల్లో కూడా బలంగా నిలవాలి. అందుకే తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్‌లో క్రీడాభివృద్ధి లక్ష్యాల కోసం ప్రత్యేక చాప్టర్ పెట్టాం. ఆ లక్ష్య సాధన దిశగానే క్రీడల్లో మంచి ఫలితాలు సాధిస్తున్న వారందరినీ ఈ వేదికపైకి ఆహ్వానించాం.

తెలంగాణలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ అకాడమీలను ప్రారంభిస్తున్నాం. ఇక్కడ శిక్షణ ఇచ్చే కోచ్‌ల సంఖ్య తక్కువగా ఉంది. అందుకే అత్యుత్తమ శిక్షణ కోసం దక్షిణ కొరియా యూనివర్సిటీతో ఒప్పందం చేసుకున్నాం" అని ముఖ్యమంత్రి గారు వివరించారు. ఈ కాంక్లేవ్‌లో ముఖ్యమంత్రి గారి సమక్షంలో తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ క్రీడాభివృద్ధికి సంబంధించి పలు సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుంది. వివిధ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ఈ సందర్భంగా ప్రోత్సాహకంగా ప్రభుత్వం నగదు బహుమతులను అందజేసింది.

కొరియాలో జరిగిన ఏషియన్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ 2025 లో స్వర్ణ పతకం సాధించిన అథ్లెట్ ఏ%ూస్త్రుయిథీుచీుఅఎఅఅ% కి 5 లక్షలు, బెల్జియం లో జరిగిన 14 వ అంతర్జాతీయ జిమ్నాస్టిక్స్ కప్ 2024 లో కాంస్య పతకం సాధించిన నిశికా అగర్వాల్‌కు 3 లక్షలు, 2024 జర్మనీలో జరిగిన ప్రపంచ (మూగ) షూటింగ్ చాంపియన్ షిప్‌లో 2 స్వర్ణాలు సాధించిన షూటర్ ధనుష్ శ్రీకాంత్‌కు 10 లక్షలు, ఈజిప్ట్‌లో వచ్చే సెప్టెంబర్ లో జరగబోయే గోల్ బాల్ అథ్లెటిక్స్‌లో పాల్గొంటున్న పవన్ కళ్యాణ్, పి. సాయి తేజ, కోచ్ శివకుమార్‌లకు 4.8 లక్షల రూపాయలను క్రీడా ప్రోత్సహాకం కింద అందజేశారు.

క్రీడలను ప్రోత్సహించడానికి గగన్ నారంగ్ (షూటింగ్), అభినవ్ బింద్రా (స్పోర్ట్స్ సైన్స్), పుల్లెల గోపీచంద్ (బాడ్మింటన్), ఫీఫా, ఒలంపిక్ వ్యాల్యూస్ ఎడ్యుకేషన్, గన్ ఫర్ గ్లోరీ, స్పోర్ట్స్ ప్రిక్స్, ఆస్పైర్, టెన్విక్ లాంటి సంస్థలతో ఒప్పందాలు కుదిరాయి.

ఈ కాంక్లేవ్ మంత్రి వాకిటి శ్రీహరి గారు, ప్రభుత్వ సలహాదారు (క్రీడా వ్యవహారాలు) ఏపీ జితేందర్ రెడ్డి గారు, తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనారెడ్డి గారు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ గారితో పాటు క్రీడారంగానికి చెందిన ప్రముఖులు హాజరయ్యారు.

# ప్రత్యేక రాష్ట్రాల ఉద్యమ స్ఫూర్తి శిబూ సోరెన్ కన్నుమూత

వచ్చింది. ఆయన మృతి వార్తను సోరెన్ కుమారుడు, ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ సమాచార మాధ్యమాల ద్వారా ప్రకటించారు. తమ ప్రియమైన దిషోమ్ గురూజీ (భూ నాయకుడు) ఇక లేరని, ఇక తాము అంతా కోల్పోయినట్లే అని భావోద్వేగంతో స్పందించారు. ఆయన మూత్రపిండాలకు సంబంధించిన సమస్యలతో బాధపడుతున్నారు. వయస్సు మీద పడటంతో చికిత్సకు శారీరక వ్యవస్థ సహకరించలేకపోవడంతో మృతి చెందారు. ఇక్కడి ఆసుపత్రిలోని నెఫ్రాలజీ విభాగం సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ ఎకె భల్లా ఓ ప్రకటన వెలువరించారు.

బహుళ స్థాయి వైద్య బృందం శక్తివంచన లేకుండా ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింది. ఆయన ప్రశాంతంగా ఈ రోజు చనిపోయారని వివరించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియచేశారు. ఆయన జనాదరణ పొందిన మాస్ లీడర్ అని తమ ప్రకటన ద్వారా నివాళులు అర్పించారు.

సోరెన్ 1944 జనవరి 11వ తేదీన జన్మించారు. అప్పట్లో అవిభక్త బీహార్‌లో ఉన్న రామ్‌గగఢ్ జిల్లాలోని మారుమూల నెమ్రా గ్రామంలో సంతాల్ తెగ కుటుంబంలో పుట్టిన ఆయన విద్యాభ్యాసం ఎక్కువగా ఈ జిల్లాలోనే సాగింది. శిబూ రూపీ కిస్కూను పెళ్లి చేసుకున్నారు. ముగ్గురు కుమారులు దుర్గా సోరెన్, హేమంత్ సోరెన్, బసంత్ సోరెన్, కుమార్తె అంజలి సోరెన్. కుమారులు కుమార్తె కూడా జెఎంఎం తరపున రాజకీయాల్లో ఉంటూ వస్తున్నారు.

**నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితం**

సోరెన్ 40 సంవత్సరాల రాజకీయ సేవల అనుభవం ఉన్న వ్యక్తి. దేశంలోని పలువురు ప్రాంతీయ నేతలకు స్ఫూర్తిగా నిలిచారు. లోక్‌సభకు ఎనిమిది సార్లు ఎన్నికయ్యారు. రెండు పర్యాయాలు రాజ్యసభ ఎంపిగా వ్యవహరించారు. ఇప్పుడు రెండో దఫా ఎగువ సభ సభ్యుడిగా ఉన్నారు. గిరిజన సంతాల్ తెగకు చెందిన సోరె జారండ్‌లోని రామ్‌గఢ్ జిల్లాలో జన్మించారు. అప్పట్లో ఈ ప్రాంతం బీహార్‌లో అంతర్భాగంగా ఉండేది.

రాజకీయ ప్రయాణం పలు కీలక మలుపులతో సాగింది. వామపక్ష కార్మిక సంఘాల నేత ఎకె రాయ్, కుర్మి మహతో నేత బినోద్ బిహారీ మహతో కలిసి ముందుకు సాగిన ఆయన 1972లో జారండ్ ముక్తి మోర్చా (జెఎంఎం)ను స్థాపించారు.

బీహార్ నుంచి తమ గిరిజన సంతాల్ ప్రాంతం విడిపోయేందుకు తమకంటూ ప్రత్యేక ఉనికి చాటుకునేందుకు జెఎంఎం ద్వారా గిరిజనులను పోగుచేసుకుని ఉద్యమం సాగించారు. ఈ క్రమంలో 2000 సంవత్సరంలో జారండ్ రాష్ట్రం అవతరించింది. కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు ఉద్యమానికి జెఎంఎం ఉద్యమం స్ఫూర్తి అయింది. శిబూ సోరెన్ పోరాట స్ఫూర్తి గురించి కెసిఆర్ పలు సందర్భాలలో ప్రస్తావించారు.

**దుమ్కా నుంచే ఎంపిగా విజయ ఢంకా**

శిబూ 1980లో తొలిసారిగా దుమ్కా ఎంపి స్థానంలో గెలుపొందారు. అప్పటి నుంచి ఈ జిల్లా పట్టణ కేంద్రం జెఎంఎంకు పెట్టని కోట అయింది. వరుస విజయాల దశలో ఆయనకు ఇక్కడ 2019లో అపజయం ఎదురైంది. ఆయనను అప్పుడు బిజెపికి చెందిన నళిన్ సోరెన్ అత్యధిక ఓట్ల మెజార్టీతో ఓడించారు. సోరెన్ కేంద్ర మంత్రిగా, మూడు సార్లు రాష్ట్ర ముఖ్యమంత్రిగా వ్యవహరించారు. అయితే ఎప్పుడు కూడా ఆయన పూర్తికాలం అధికారంలో ఉండలేకపోయారు.

2005లో తొలిసారి సిఎం అయ్యారు. అయితే అసెంబ్లీలో బల నిరూపణ చేసుకోలేకపోవడంతో తొమ్మిది రోజుల్లోనే పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. సంకీర్ణ రాజకీయాధికారాల సమీకరణల ఫలితంగా ఆ తరువాత రెండు సార్లు కూడా ఆయన ఎక్కువ రోజులు పదవిలో ఉండలేకపోయారు.

కేంద్ర మంత్రిగా కూడా ఇదే పరిస్థితి ఎదురైంది. 2004లో మన్మోహన్ సింగ్ ప్రభుత్వంలో మంత్రి అయ్యారు. అయితే అంతకు ముందటి ఓ కేసులో అరెస్టు వారంట్ ఎదురుకావడంతో పదవికి పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. బెయిల్ తరువాత తిరిగి మంత్రి అయ్యారు. అయితే జారండ్ సిఎంగా బాధ్యతలు తీసుకోవల్సి రావడంతో కేంద్ర మంత్రి పదవిని వదులుకున్నారు. అయితే పదిరోజులే సిఎంగా ఉన్నారు. తరువాత కేంద్ర బొగ్గు గనుల మంత్రిగా 2006లో నియుక్తులు అయ్యారు. కానీ తన మాజీ కార్యదర్శి శశినాథ్ ఝూ హత్య కేసులో ఆయన దోషిగా నిరూపితం కావడంతో రాజీనామా చేయాల్సి వచ్చింది. అప్పట్లో ఓ కేంద్ర మంత్రి దోషిగా నిర్ధారితం కావడం తొలిసారి అయింది. తరువాత ఈ కేసులో ఆయన నిర్దోషి గా బయటకు వచ్చారు.

**సోరెన్ మృతిపై రాష్ట్రపతి, ప్రధాని సంతాపాలు**

సీనియర్ నేత శిబూ సోరెన్ మృతి పట్ల రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మరణంతో దేశంలో సామాజిక న్యాయం సాధన దిశలో నష్టం వాటిల్లిందని తెలిపారు. గిరిజన తెగలకు ఆయన నాయకత్వం వహించారు. జారండ్‌కు ప్రత్యేక రాష్ట్ర ప్రతిపత్తి కల్పించారని పేర్కొన్నారు. అట్టడుగు స్థాయిలె ఆచప సేవలు ఘనీయం అని కితాబు వెలువరించారు.

ఆయన కుటుంబ సభ్యులకు, ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌కు సానుభూతి తెలియచేశారు. ప్రధాని నరేంద్ర మోడీ తమ సంతాపం వ్యక్తం చేస్తూ ఆయన గిరిజన తెగల సాధికారికతకు పాటుపడ్డారని తెలిపారు. పేదలు, అణగారిన వర్గాల పక్షపాతిగా పనిచేశారని పేర్కొన్నారు. హోం మంత్రి అమిత్ షా, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, ఖర్గే, బీహార్ సిఎం నితీశ్ కుమార్, నవీన్ పట్నాయక్, ఢిల్లీ సిఎం రేఖా గుప్తా, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇతర నేతలు సోరెన్ కుటుంబానికి సంతాపం తెలియచేశారు.

ఆర్జేడీ నేత లాలూ ప్రసాద్ యాదవ్ ఆయన తన స్నేహితుడని, ఇరువురం కలిసిచేసిన పోరాటాలు ఉద్యమాలు ఇప్పటికీ గుర్తుకు వస్తాయని స్పందించారు. ఉత్తరప్రదేశ్ సిఎం ఆదిత్యానాథ్, తమిళనాడు సిఎం స్టాలిన్ ఇతర రాష్ట్రాల రాజకీయ పార్టీల నాయకులు సోరెన్‌కు నివాళులు అర్పించారు.

# సూసైడల్ డిసీజ్‌కు అరగంటలో చికిత్స!






ట్రై జమైనల్ న్యూరాల్జియా.. ఇది నరాలకు సంబంధించిన వ్యాధి. కేవలం ముఖ భాగాన్ని మాత్రమే ప్రభావితంచేస్తుంది. ఎందుకంటే మెదడు నుంచి ముఖంలోనికొన్ని భాగాలకు అనుసంధానమై ఉన్న ట్రైజమైనల్ నరాలుదెబ్బతినడం వల్ల ఈ సమస్య ఏర్పడు తుందంటున్నారు వైద్యనిపుణులు. దీని వల్ల ముఖంలోని కొన్ని భాగాలలో హఠాత్తుగా షాక్ తగిలినట్లు భరించలేని నొప్పి వస్తుంది. ఈ నొప్పి కారణంగా రోగి తీవ్ర ఇబ్బందికి గురవుతాడు. అంతే కాకుండా కొంత మంది రోగులు ఈ నొప్పిని తట్టుకోలేక ఆత్మహత్యకు కూడా పాల్పడతారు. అందుకే ఈ వ్యాధిని 'సూసైడల్ డిసీజ్' అని కూడా అంటారు.

ట్రై జమైనల్ న్యూరాల్జియా సమస్యను సకాలంలో గుర్తించి, సరైన చికిత్స అందిస్తే ఉపశమనం పొందవచ్చంటున్నారు వైద్యనిపుణులు. అసలు ఈ ట్రై జమైనల్ న్యూరాల్జియా అంటే ఏంటి%ొ%ఈ వ్యాధి రావడానికి గల కారణాలేంటి, దీని లక్షణాలు, అందుబాటులో ఉన్న వైద్య చికిత్సలు తదితర అంశాలను నేటి ఊపిరిలో తెలుసుకుందాం. మెదడు నుంచి ముఖానికి అనుసంధానమై ఉండే ఒక నరాన్ని 'ట్రైజమైనల్ నర్వ్' అంటారు. ముఖంలోని కుడి, ఎడమ భాగాలకు ఇది కనెక్ట్ అయ్యి ఉంటుంది.

ఈ నరం మెదడు నుంచి ముఖం ప్రాంతానికి వచ్చిన తరువాత మూడు భాగాలుగా విడిపోతుంది. అందుకే దీనిని ట్రై జమైనల్ నర్వ్ అంటారు. ఈ నరాలు ముఖ భాగాలకు స్పర్శను తెలియచేస్తాయి. విడిపోయిన దాంట్లో మొదటి నరాన్ని వి1 అని, రెండో నరాన్ని వి2 అని, మూడో నరాన్ని వి3గా పిలుస్తారు. మొదటి నరమైన వి1 కన్నులోని నల్లగుడ్డుకు, నుదుటి భాగానికి అనుసంధానమై ఉంటుంది. వి2 ముక్కు పక్క భాగానికి, చెంప, పై పెదవికి అనుసంధానమై ఉంటుంది. వి3 నరం అనేది కింద పెదవి, దవడకు సంబంధం కలిగి ఉంటుంది.

**ఎందుకు షాక్..**

మెదడులో నుంచి వెళ్లే ట్రై జమైనల్ నరం పక్క నుంచి ఒక రక్తనాళం ఉంటుంది. సాధారణంగా ఈ రక్తనాళానికి, ట్రై జమైనల్ నరానికి మధ్య కొంత గ్యాప్ ఉంటుంది. కొన్నిసార్లు ఈ గ్యాప్ తొలగిపోయి, రక్తనాళం వచ్చి ఈ ట్రై జమైనల్ నరంపై పడుతుంది. సాధారణంగా రక్తనాళంలో రక్తం బొట్టు బొట్టుగా కొంత ప్రెషర్‌తో ప్రవహిస్తుంది. ఈ క్రమంలో రక్తనాళంలో జరిగే రక్తప్రసరణ పోటు, ఒత్తిడితో ట్రైజమైనల్ నరంపై షాక్ తగిలినట్లు అవుతుంది. దీంతో ఆ నరం కనెక్ట్ అయిన భాగంలో షాక్ తగిలినట్లుగా అయ్యి, తీవ్రమైన నొప్పి వస్తుంది. ఈ బాధని భరించలేని కొందరు రోగులు ఆత్మహత్యకు కూడా యత్నిస్తారు. అందుకే దీనిని 'సూసైడల్ డిసీజ్' అనికూడా అంటారు. అయితే రక్తనాళం ఈ ట్రై జమైనల్ న్యూరాల్జియా నర్వ్‌పై పడటానికి గల ప్రత్యేక కారణాలంటూ ఏమీ లేవు.

**ఎప్పుడు ఏ భాగానికి..**

రక్తనాళం వి1పైన పడితే అది సంబంధం కలిగి ఉన్న కనుబొమ్మ, నుదిటిపైన షాక్ తగిలినట్లు నొప్పి వస్తుంది.

రక్తనాళం వి2పైన పడినప్పుడు చెంప, ముక్కు పక్కభాగంపైన షాక్‌తో కూడిన నొప్పి వస్తుంది.

రక్తనాళం వి3పైన పడితే కింద పెదవి, దవడపై ఈ తరహా నొప్పి వస్తుంది. బ్రెయిన్ ఎంఆర్ఐ తీయడం ద్వారా ఈ వ్యాధిని నిర్ధారించవచ్చు.

లక్షణాలు:

ముట్టుకుంటే షాక్ తగిలిన ఫీలింగ్
బ్రష్ చేసినా
ఏదైన తాకినా
ఆహారం తీసుకున్నా
చల్లటి గాలి తగిలినా ఈ తీవ్రమైన నొప్పి వస్తుంది

**చికిత్సా పద్ధతి**

ఈ వ్యాధికి మూడు రకాల చికిత్సా పద్ధతులు ఉంటాయి. ముందుగా మాత్రలు ఇస్తారు. ఇవి షాక్‌ను కొంత నియంత్రిస్తాయి. ఆ తరువాత అందుబాటులో ఉన్న మూడు పద్ధతుల్లో చికిత్స అందించవచ్చు. అందులో మొదటి పద్ధతి బ్రెయిన్ సర్జరీ. రెండో పద్ధతి గామానైఫ్. మూడో పద్ధతి రేడియో ఫ్రీక్వెన్సీ అబ్లేషన్.

**బ్రెయిన్ సర్జరీ:** ఈ పద్ధతిలో మెదడుకు శస్త్ర చికిత్స చేస్తారు. రక్తనాళాన్ని, నరాన్ని వేరు చేసి, వాటి మధ్యలో ప్యాచ్ పెడతారు. దీంతో సమస్య తీరిపోతుంది. కానీ బ్రెయిన్ సర్జరీ అంటే కొంత రిస్క్‌తో కూడినదిగా చెప్పవచ్చు. ఈ సర్జరీ తరువాత రోగి కోలుకోవడానికి కొంత సమయం పడుతుంది.

**గామానైఫ్:** ఈ పద్ధతిలో రేడియేషన్‌తో చికిత్స చేస్తారు. రేడియేషన్ వల్ల కొంత దుష్ప్రభావం ఉండే అవకాశం ఉండవచ్చు.

**రేడియో ఫ్రీక్వెన్సీ అబ్లేషన్ పద్ధతి:** ఈ విధానంలో ఇంజెక్షన్ ద్వారా చికిత్స అందిస్తారు. ఈ ప్రక్రియ కేవలం అరగంటలో పూర్తవుతుంది. ఇందులో ముందుగా ప్రత్యేక వైద్యపరికరాలతో ప్రభావిత నరాన్ని గుర్తిస్తారు. అనంతరం ఇంజెక్షన్ ద్వారా రేడియో ఫ్రీక్వెన్సీ తరంగాలను ప్రభావిత నరంపైకి పంపుతారు.

దీని వల్ల నరం నుంచి మెదడుకు అందే సిగ్నల్స్ ఆగిపోతాయి. దీంతో షాక్ గాని నొప్పిగాని తగ్గిపోతుంది. ఈ పద్ధతి ద్వారా ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవు.

సక్సెస్ రేటు కూడా 95 శాతం ఉంటుంది. ఈ తరహాలో చికిత్సని అరగంటలో పూర్తి చేసిన తరువాత, రోగిని మూడు నాలుగు గంటలు అబ్జర్వేషన్‌లో ఉంచి డిశ్చార్జ్ చేస్తారు.

# హైదరాబాద్ అంతర్జాతీయ ఫార్మా కంపెనీలకు గమ్యస్థానం: శ్రీధర్ బాబు

సెంటర్ నిర్మాణానికి కూడా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చిందని అన్నారు. హైదరాబాద్ లో ఇప్పటికే చాలా అంతర్జాతీయ సంస్థలు ఉన్నాయని, ఇప్పుడు మరికొన్ని అంతర్జాతీయ సంస్థలు జతకలవడం సంతోషకరంగా ఉందని కొనియాడారు. పరిశ్రమలకు, పెట్టుబడులకు స్నేహపూర్వక వాతావరణం కల్పించామని పేర్కొన్నారు. గత 19 నెలల్లో తెలంగాణ రూ.3.2 లక్షల కోట్లు పెట్టుబడులు సాధించిందని, కొత్త పెట్టుబడుల సాధనలో గుజరాత్, తమిళనాడు తర్వాత తెలంగాణ నిలిచిందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. జినోమ్ వ్యాలీ, మెడ్ టెక్ పార్కును మరింత విస్తరించే ప్రణాళికలతో ఉన్నామని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.

# మార్నింగ్ వాక్‌లో ఎంపీ చైన్ చోరీ

పెట్రోలింగ్ వాహనం కనిపించడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాం. ఇలాంటి అత్యంత భద్రత కలిగిన ప్రాంతంలో ఎంపీగా ఉన్న ఒక మహిళపై జరిగిన ఈ దాడి దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ ప్రదేశం లోనే ఒక మహిళ సురక్షితంగా నడిచే పరిస్థితి లేకుంటే.. ఇక ఇతర ప్రాంతాల్లో రోజువారీ పనులను మేం ఎలా ధైర్యంగా పూర్తి చేసుకోగలం? ఈ ఘటన వల్ల నాకు మెడపై గాయాలయ్యాయి. నాలుగు సవర్ల గొలుసును పోగొట్టుకున్నాను. ఇదంతా నన్నెంతో బాధిస్తోంది" అని ఆమె లేఖలో పేర్కొన్నారు. ఆ నిందితుడిని గుర్తించి త్వరగా న్యాయం జరిగేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కేంద్ర హోం మంత్రి అమిత్‌షాను లేఖలో కోరారు. తమిళనాడు లోని మయిలాదుతురై పార్లమెంట్ నియోజక వర్గానికి సుధా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ప్రస్తుతం పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జరుగుతుండడంతో ఆమె ఢిల్లీలో ఉన్నారు. ఇక చాణక్యపురిలో పలు దేశాల దౌత్య కార్యాలయాలు, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన అధికారిక భవనాలు ఉంటాయి.

# శ్రీకృష్ణుడే మొదటి రాయబారి: సుప్రీం ఆసక్తికర వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ:** ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం, శ్రీ బాంకే బిహారీ టెంపుల్ ట్రస్ట్ వివాదంలో సుప్రీం కోర్టు ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. శ్రీకృష్ణుడే మొదటి రాయబారి అని, మధ్యవర్తిత్వం ద్వారా సమస్యను పరిష్కరించుకోవడానికి ప్రయత్నించాలంటూ ఇరు పక్షాలకు సూచించింది. ఇందుకోసం ఓ కమిటీని ప్రతిపాదించింది. ఆలయ నిధుల నుంచి రూ.500 కోట్లతో కారిడార్‌ను అభివృద్ధి చేయాలని ప్రతిపాదిస్తూ ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఒక ఆర్డినెన్స్ తీసుకువచ్చింది.

దీనిని సవాల్ చేస్తూ కొందరు వ్యక్తులు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఈ విచారణ సందర్భంగా శ్రీకృష్ణుడి రాయబారం గురించి సర్వోన్నత న్యాయస్థానం ప్రస్తావించింది. ఆర్డినెన్స్‌ను ఆమోదించడంలో తొందర ఎందుకని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. దీని రాజ్యాంగ బద్ధతను పరిశీలించాలని అలహాబాద్ హైకోర్టును ఆదేశించింది.

# అణు బెదిరింపుల పట్ల మరింత అప్రమత్తత అవసరం: రష్యా

ఆహ్వానించడానికి తాను ఎదురు చూస్తున్నామన్నారు. అటువంటి వారితో సంబంధాలు మెరురు పరుచుకోవడం చాలా ముఖ్యమైన విషయంగా భావిస్తున్నట్టు తెలిపారు. వీలైతే ఆయన పుతిన్‌తోనూ సమావేశమయ్యే అవకాశం ఉన్నట్టు తెలిపారు.ఇటీవల ట్రంప్ మాట్లాడుతూ.. ఉక్రెయిన్ అంశంలో కాల్పుల విరమణకు 10 రోజుల్లో ముందుకు రావాలని రష్యాకు హెచ్చరికలు చేశారు. దీంతో ఆగ్రహించిన మాస్కో మాజీ అధ్యక్షుడు దిమిత్రీ మెద్వదేవ్ రష్యా వద్ద సోవియట్ యూనియన్ హయాం నాటి అణుదాడి సామర్థం ఉందన్నారు. దీంతో ఆ దేశానికి చేరువ లోని సముద్ర జలాల్లో రెండు అణు జలాంతర్గాములను మోహరించాలని అమెరికా అధ్యక్షుడు ఆదేశించారు.

"ఒకవేళ మెద్వదేవ్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు వెనుక ఏదైనా ఉద్దేశాలు ఉంటే వాటికి సన్నద్ధమయ్యేందుకు ఇలా చేశా. మాటలు ముఖ్యం. వాటివల్ల కొన్నిసార్లు అవాంఛిత పరిణామాలు తలెత్తవచ్చు. ప్రస్తుత అంశంలో ఇలాంటివి జరగవచ్చని ఆశిస్తున్నా" అని తెలిపారు. మరోవైపు భారత్, రష్యా సంబంధాలపైనా ట్రంప్ పలు విమర్శలు చేసిన విషయం తెలిసిందే.

# నువ్వు భారతీయుడివేనా..?: రాహుల్‌పై సుప్రీం ఆగ్రహం

దేశంలో ఉన్న సమస్యలను ప్రశ్నించకపోతే రాహుల్ ప్రతిపక్ష నాయకుడు ఎలా అవుతారని వాదించారు. దీంతో ఆగ్రహించిన జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఏజీ మానిహ్‌లతో కూడిన ధర్మాసనం ఏదైనా సమస్య లేదా విషయంపై మాట్లాడాలంటే పార్లమెంట్‌లో మాట్లాడాలని, సోషల్ మీడియాలో కాదని పేర్కొంది. ఇటువంటి సమస్యలను పార్లమెంట్‌లో ఎందుకు లేవనెత్తరని ప్రశ్నించింది. 2022లో దేశ వ్యాప్తంగా చేపట్టిన భారత్ జోడో యాత్రలో భాగంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ పలు వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.

"2020 జూన్‌లో లడఖ్ లోని గల్వాన్ లోయలో చైనా సైనికులతో జరిగిన హింసాత్మక ఘర్షణ సమయంలో దాదాపు 2 వేల చదరపు కిలోమీటర్ల భారత భూభాగాన్నిచైనా స్వాధీనం చేసుకుంది. ఇది ఢిల్లీ వైశాల్యం కంటే ఎక్కువ. కానీ కేంద్రంలో అధికారంలో ఉన్నవారు దాని గురించి ఒక్క ప్రశ్న కూడా అడగరు. అరుణాచల్ ప్రదేశ్‌లో 20 మంది సైనికులు ప్రాణాలు కోల్పోయారు. ఆ భూభాగాన్ని తిరిగి ఇవ్వాలంటూ మన సైన్యం చైనా సైన్యంతో చర్చలు జరిపినప్పటికీ ప్రధాని మోడీ ఈ విషయంలో అబద్ధాలు చెబుతున్నారు. ఆక్రమణే జరగలేదంటున్నారు. దీని గురించి దేశ మీడియా ప్రశ్నించడం లేదు. ఇది నిజం కాదా ? ఇదంతా యావత్ దేశం గమనిస్తోంది" అని రాహుల్ వ్యాఖ్యానించారు. ఆయన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారడంతో రాహుల్ పై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. దేశ సైన్యాన్ని అవమానించేలా మాట్లాడారని ఆరోపిస్తూ 2022లో రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై ఉదయ్ శంకర్ శ్రీవాస్తవ అనే వ్యక్తి న్యాయస్థానంలో ఫిర్యాదు దాఖలు చేశారు.

# ఈ పదార్థాలతో.. ఆరోగ్య ప్రాప్తిరస్తు

మనం తినే ఆహారమే మన ఆరోగ్యాన్ని నిర్ణయిస్తుం. మంచి పోషకాలున్న తిండి తింటేనే ఎక్కువ రోజులు ఎలాంటి రోగాలు లేకుండా ఆనందంగా జీవిస్తాం. ప్రస్తుతమున్న జీవనంలో మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడం పెద్ద సవాలుగా మారిం. నిండైన ఆరోగ్యం కోసం పలు రకాల ఆహార పదార్థాలను తప్పనిసరిగా తీసుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచనలిస్తున్నారు..యాపిల్: యాపిల్స్ తినడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుం. క్యాన్సర్ వ్యాధులు రాకుండా ఉండే ఆస్కారం ఉంటుం. యాపిల్స్‌లో అధిక శాతం ఫైబర్, విటమిన్ సి, యాంటి ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి షుగర్, కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచుతాయి.చేపలు: చేపల్లో ఉండే ఒమేగా–3 అనే ఫ్యాటీ యాసిడ్ గుండె జబ్బులను తగ్గించడంతోపాటు ఇన్‌ఫ్లమేషన్‌ను సైతం తగ్గిస్తుంది. చేపలు తినడం వల్ల శరీరానికి అధిక ప్రొటీన్లు అందుతాయి. విటమిన్ డిసమృద్ధిగా లభిస్తుంది.బ్లూ బెర్రీస్: వీటిలో యాంటి ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. మరీ ముఖ్యంగా అంతోసైనిన్స్ అనే పదార్థం మన కణాలు డ్యామేజ్ కాకుండా కాపాడుతుంది. వీటిని రెగ్యులర్‌గా తీసుకోవడం వల్ల మెదడు సమస్యలు, గుండె సమస్యలు దరిచేరవు.నట్స్: ఆల్మండ్, వాల్‌నట్స్, పిస్తా లాంటివి గుండె సంబంధిత వ్యాధులను దూరం చేస్తాయి. ఇవి శరీరంలోని కొలెస్ట్రాల్, ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించేందుకు ఉపకరిస్తాయి.డార్క్ చాక్లెట్: డార్క్ చాక్లెట్‌లో ఉండే ఫ్లేవనాయిడ్లు రక్త ప్రసరణ, గుండె, మెదడు పనితీరును మెరుగుపరుస్తాయి. 70 శాతం అంతకంటే ఎక్కువ కోకో ఉండేవాటిని తీసుకోవడం ఉత్తమం.అవకాడో: అవకాడోలో ఉండే పోటాషియం, ఫైబర్, కొవ్వులు శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి గుండె పనిని మెరుగుపరుస్తాయి. మానవుని మెదడు, జాయింట్ల పనితీరును సైతం మెరుగుపరుస్తాయి.ఆలివ్ ఆయిల్: గుండె పనితీరు మెరుగుపర్చడంలో, చెడు కొలెస్ట్రాల్‌ను తొలగించడంలో ఆలివ్ నూనె ముందుంటుం. కార్డియోవస్కులర్ సమస్య నుంచి సైతం రక్షణ కల్పిస్తుం.గ్రీన్ టీ: ప్రతిరోజు ఉదయం గ్రీన్ టీ తాగడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉండటంతో పాటు జీవక్రియ సైతం క్రమపద్ధతిలో సాగుతుంది. ఇందులో ఉండే ఫ్లేవనాయిడ్లు, యాంటి ఆక్సిడెంట్లు శరీరానికి రక్షణ కవచంగా పనిచేస్తాయి.

## శ్రావణ సోమవారం శివాలయలలో భక్తుల ప్రత్యేక పూజలు.

.. సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా..వికారాబాద్ పట్టణం : శ్రావణ మాసం రెండో సోమవారం సందర్భంగా వికారాబాద్ శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయంలో భక్తులు రద్దీ స్వామి వారికి పంచామృతలతో అభిషేకం నిర్వహిస్తున్న భక్తులు,
స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు నెల రోజుల పాటు వికారాబాద్ వీర శైవ సమాజం ఆధ్వర్యంలో నిత్య అన్న ప్రసాద వితహరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు...

## చలో ఢిల్లీ బయలుదేరిన పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి బృందం...







సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా.. టిపిసిసి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో 42% బీసీ రిజర్వేషన్ల అమలును డిమాండ్ చేస్తూ దేశ రాజధాని ఢిల్లీలో 5, 6, 7 తేదీలలో జరగనున్న "ఛలో ఢిల్లీ" కార్యక్రమంలో పాల్గొనడానికి ఈరోజు వికారాబాద్ జిల్లా నుండి (ఉమ్మడి రంగారెడ్డి జిల్లా) నుండి పెద్ద ఎత్తున నాయకులు,కార్యకర్తలు చర్లపల్లి రైల్వే స్టేషన్ నుంచి ప్రత్యేక రైలు ద్వారా బయలుదేరారు.ఈ సందర్భంలో పరిగి ఎమ్మెల్యే %ఉ% డి.సి.సి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి గారు నాయకులు, కార్యకర్తల అవసరాలను స్వయంగా పరిశీలించి,వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక రైలులో ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు .ప్రతి ఒక్కరిని గుర్తించి, వారి రవాణా, భద్రతా ఏర్పాట్లు చూసుకుంటూ ఢిల్లీకి విజయవంతంగా తరలించారు.వెంట రంగారెడ్డి జిల్లా డి.సి.సి.అధ్యక్షులు చల్లా నరసింహ రెడ్డి గారు, మేడ్చల్ జిల్లా డి.సి.సి అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి గారు పాల్గొన్నారు..

## హత్నూర ఏపీఎంగా రాజశేఖర్



సత్యమేవ జయతే/హత్నూర: సంగారెడ్డి జిల్లా హత్నూర ఏపీఎంగా రాజశేఖర్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన ఏపిఎం దేవేందర్ అందోల్ మండలానికి బదిలీపై వెళ్లారు. నూతంగ బాధ్యులు చేపట్టిన చంద్రశేఖర్ మాట్లాడుతూ మండలంలోని మహిళా సంఘాల బలోపితం చేయడం కోసం కృషి చేస్తానని అన్నారు.

### విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం తో ఆవు మృతి




సత్య మేవ జయతే, నారాయణఖేడ్నారాయణఖేడ్ నియోజకవర్గం లో నోవా హాస్పిటల్ ప్రక్కన గల ట్రాన్స్ఫార్మర్ కు ఎలాంటి కంచ సదుపాయం లేకపోవడం తో ఆవు మృతి చెందడం జరిగింది . మృతి చెందిన ఆవు యొక్క యజమాని మాట్లాడుతూ పొలానికి మేపడానికి తీసుకు వెళుతున్న సమయంలో కరెంట్ షాక్ తగిలి అవును మృతి చెందిందని తెలిపారు ఆవు యొక్క విలువ సుమారు 40 వేలు నుండి అరవై వేలు ఉంటుందని అన్నారు . ఆవు మృతి చెందడంతో ఉపాధి కోల్పోయానని ప్రభుత్వం ఆదుకోవాలని రైతు వాపోయాడు, ఖేడ్ నియోజకవర్గంలో పలుచోట్ల ట్రాన్స్ఫారంలకు ఎలాంటి జాలీలు బిగించలేరు దయచేసి విద్యుత్ వినియోగదారు లు మాట్లాడుతూ ట్రాన్స్ఫార్మర్లకు జాలీలు లేదా ఇటుకలతో కూడిన గోడను బిగించాలని విద్యుత్ అధికారులను ప్రజలు కోరుతున్నారు.

# ప్రజా పాలనలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు




### 10వ వార్డులో జోరుగా సాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు

### 10వ వార్డ్ మాజీ కౌన్సిలర్ అంగోత్ దేవి రెడ్యా నాయక్

సత్యమేవ జయతే, వికారాబాద్ ప్రతినిధి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు వస్తాయని 10వ వార్డ్ మాజీ కౌన్సిలర్ ఆంగోత్ దేవి రెడ్యానాయక్ అన్నారు. సోమవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 10వ వార్డ్ మాజీ కౌన్సిలర్ అంగోత్ దేవి రెడ్యా నాయక్ మీడియాతో మాట్లాడుతూ, 10వ వార్డులో మొత్తం 40 ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని, 23 ఇండ్లకు ప్రొసిడింగ్ అందజేశామని, 10 ఇండ్లు బేస్మెంట్ లెవెల్ వరకు వచ్చేయని అన్నారు.2 ఇండ్లకు లెంత్ బీమ్ వరకు వచ్చాయని, 3 ఇండ్లకు ముగ్గులు వేశారని అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు అంగోత్ రాజు నాయక్, రెడ్డి ఆనంద్ కుమార్, బజార్ శ్రీనివాస్, ఉమ్మెంతల మనీలా, రెడ్డి అపర్ణ, బోయ బాల్ రాజ్ తదితరులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి పూర్తి సహకారం అందిస్తున్నారని అన్నారు. ధరావత్ దీప భర్త కాట్రావత్ ప్రవీణ్, మూడవత్ దీప భర్త కాట్రావత్ రాము ఇండ్ల నిర్మాణాలు బేస్మిట్ లెవెల్ వరకు వచ్చాయని అన్నారు. ప్రజా పాలనలో ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడంతో పాటు, ప్రజా సంక్షేమం కోసం ఆలోచించే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని కొనియాడారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వికారాబాద్ ఎమ్మెల్యే, శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ సహకారంతో వికారాబాద్ నియోజకవర్గ మరింత అభివృద్ధి చెందుతుందని కొనియాడారు. స్పీకర్ సహకారంతో 10వ వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుంటామని అన్నారు.

# విద్యాభివృద్ధి తోనే దేశాభివృద్ధి సాధ్యం




### ఎస్ సేవా ఫౌండేషన్ చైర్మన్ ఎంఏ బేగ్

సత్య మేవ జయతే. నారాయణ ఖేడ్దేశాభివృద్ధిలో విద్యావంతుల పాత్ర చాలా గొప్పదని విద్యార్థులంతా ఉన్నత చదువులు అభ్యసించి ఉన్నత లక్ష్యాలు సాధించి దేశ అభివృద్ధి కోసం కృషి చేయాలని ఎస్ సేవా ఫౌండేషన్ చైర్మన్ ఎంఏ బేగ్ అన్నారు. సోమవారం నాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నారాయణఖేడ్ లో 50వేల విలువగల ( వాలిబల్,క్రికెట్,షటిల్ స్కిప్పింగ్, చెస్ తదితర ) క్రీడా సామాగ్రి మరియు ఆంగ్ల నిఘంటువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రుల, గురువుల ఆశయ సాధన కోసం ముందుకు సాగితే సహృదయంతో ఉన్న దాతలు ముందుకు వస్తారని ఆయన తెలిపారు. తాను గతంలో చంద్రశేఖర్ ఆచార్యతో కలిసి ర్యాకల్ మరియు వాసర్ ఉన్నత పాఠశాలలో మూత్రశాలల నిర్మాణం మరియు విద్యాసామాగ్రి తినే ప్లేట్లు మరియు స్టీల్ వాటర్ బాటిల్ పంపిణీ చేశామన్నారు. అదేవిధంగా బాలికల ఉన్నత పాఠశాలలో నోట్ పుస్తకాలు మరియు ఇతర విద్యాసామగ్రిని గతంలో పంపిణీ చేశామన్నారు. ఈ విద్యా సంవత్సరం ఈ పాఠశాల విద్యార్థులందరికీ ఉపయోగపడే క్రీడా సామాగ్రి మరియు ఆంగ్ల నిఘంటువులు ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. ఈ అవకాశం కల్పించిన %+ఎవీ% మన్మథ కిషోర్ కి ధన్యవాదములు అన్నారు. రాబోవు రోజుల్లో ఈ ప్రాంతంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. ఇన్చార్జి హెచ్ఎం యాదగిరి, ఎస్ సేవా ఫౌండేషన్ బాధ్యులు శ్రీనివాసు, మునీర్,చంద్రశేఖర్,సాయి దత్త ,సామాజిక కార్యకర్త చంద్రశేఖర్ ఆచార్య ఉపాధ్యాయులు అశోక్ గౌడ్, రాజశేఖర్,వెంకట్రావు, హమీద్, రాజయ్య, జైపాల్ రెడ్డి తదితరులు పాలుగోన్నారు.

# ఆరు గ్యారంటీలతో రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ మోసం చేస్తుంది





### " జనహిత పాదయాత్రతో కాంగ్రెస్ కొత్త డ్రామాలు:గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజు రాథోడ్, మండల అధ్యక్షులు దశరథ్

సత్య మేవ జయతే. నారాయణ ఖేడ్నారాయణఖేడ్ మండల్: మహా సంపార్క్ అభియాన్ ద్వారా కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికి తీసుకెళ్లాలని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజు రాథోడ్, పార్టీ మండల అధ్యక్షులు దశరథ్ అన్నారు.నారాయణఖేడ్ మండలంలోని సంజీవనరావుపేట గ్రామంలో సర్పంచ్ ఎంబారి విఠల్ ఏర్పాటు చేసిన ఇంటింటికి బీజేపీ కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ... కిసాన్ సమ్మాన్ నిధి కింద దేశంలో 9.7 కోట్ల రైతన్నలకు రూ.20, 500 కోట్లను ప్రధాని మోదీ విడుదల చేశారని తెలిపారు. ఇందులో తెలంగాణాలో 30 లక్షల 80 వేల మందికి పైగా రైతుల ఖాతాల్లో నేరుగా డబ్బులు రిలీజ్ అయ్యాయనీ చెప్పారు. రాష్ట్రంలో అమలు చేసే చాలా పథకాలు కేంద్రం ప్రభుత్వం నిధులతోనే అమలు చేస్తున్నారనీ అన్నారు. ఈ విషయాలను బీజేపీ కార్యకర్తలు ప్రజలకు అర్థం అయ్యేలా వివరించి చెప్పాలని సూచించారు. గత 11 సంవత్సరాలలో మోదీ ప్రభుత్వం రైతుల సంక్షేమం, అగ్రికల్చర్, దాని అనుబంధం రంగాల కోసం ఏకంగా రూ.71 లక్షల కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు. బీసీ రిజర్వేషన్ అంశంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధంగా మత ప్రాతిపదికన రిజర్వేషన్ తెర పైకి తెచ్చి, మన మీద బురద చల్లే కుట్ర చేస్తుందని విమర్శించారు. బీసీ బిడ్డలకు అన్యాయం చేస్తే బీజేపీ ఎప్పుడు చూస్తూ ఊరుకోదని తెలిపారు. ఈ విషయంలో ప్రజలను చైతన్యం చేయాలని చెప్పారు. ఊరులో కాచిరు దగ్గర ఈ చర్చ పెట్టాలనీ విద్యావంతులు, గ్రామ పెద్దలను ఇందులో భాగస్వామ్యం చేయాలని చెప్పారు. కేంద్రం ప్రభుత్వం మహిళలకు, రైతులకు, కార్మికులకు, ఇలా చెప్పుకుంటూ పోతే అన్ని వర్గాల సంక్షేమం, మేలు కోసం ఆలోచన చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలని ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. లాస్ట్ కు ఇప్పుడు ఏం చేయాలో తెలియక జనహిత పాదయాత్ర అని కొత్త డ్రామాలు చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ నాయకులు జనాలను మాయ మాటలతో మోసం చేసి పాదయాత్ర చేయడం ఏమిటో అర్థం కావడం లేదన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటిలను అమలు చేసి ఈ పాదయాత్రలు చేస్తే బాగుంటుందని అన్నారు. ప్రజలు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను నమ్మే పరిస్థితి లేదన్నారు. వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు పక్కాగా గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సర్పంచ్ ఎంబారి విఠల్, ప్రధాన కార్యదర్శులు సచిన్, కానికేందర్, కిష్టయ్య, యాదగౌడ్,విష్ణు,విఠల్,లోకేష్ తదితరులు పాల్గొన్నారు..

## నవాబుపేట్ ప్రభుత్వ జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం బ్యాచ్ 2011-12...



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.. వికారాబాద్ జిల్లా నవపేట్ మండలం వట్టిమీనన్పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరిగింది ఆనాడు చదువుకున్నటువంటి జ్ఞాపకాలు గుర్తు చేసుకొని ఆటపాటలతో ఆనందించారు పూర్వ విద్యార్థులందరూ కలిసి గురువులందరికి సన్మానం చేయడం జరిగింది అదే రోజు ఫ్రెండ్షిప్ డే కలిసి రావడం చాలా సంతోషకరమని విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు ఉన్నత విద్యలు చదివి ఉన్నత శిఖరాలను అందుకోవాలని పూర్వ విద్యార్థులకు గురువులందరు సూచనలు తెలియజేశారు 13 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం చాలా శుభ పరిణామం అని గురువులందరూ తెలియజేశారు ఉపాధ్యాయులు

ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధానోపాధ్యాయులు స్వామి గోపికృష్ణ జగదీశ్వర్ బుచ్చిరెడ్డి వీరేశం వెంకటయ్య ఉషా మేడం రవీందర్ నాయక్ సార్లు అందరూ పూర్వ విద్యార్థులు అందరూ సంతోషం వ్యక్తం చేశారు.

## వికారాబాద్ మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్ జంగయ్య సేవలు మరువలేనివి...



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా.. వికారాబాద్ పురపాలక సంఘం వికారాబాద్ లో సోమవారం జంగయ్య , సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్విహించి పదవి విరమణ చేసిన సందర్భంగా ఆయా సంబంధిత అధికారులు ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ అభినందించారు.మున్సిపల్ కమీషనర్ మాట్లాడుతూ ఉద్యోగంలో ఎప్పుడైనా పదవి విరమణ తప్పదని ఆయన అన్నారు. వికారాబాద్ మునిసిపల్ కు జంగయ్య అసిస్టెంట్ సేవలు ఎంతో ఉపయోగపడ్డాయని ఆయన అభినందించారు.. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వారి సేవలు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు , మేనేజర్ విఠల్ డిప్యూటీ రాకేష్ రెడ్డి ,సానిటరీ ఇన్స్పెక్టర్ -ఏసుదాసు, టీఎంసీ వెంకటేష్ , మరియు కార్యాలయ సిబ్బంది మరియు బంధు మిత్రులు మరియు తదితరులు పాల్గొన్నారు..

## ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేస్తే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదు ఎంపీఓ యాదగిరి.



సత్యమేవ జయతే మోమిన్ పేట్ : గ్రామాలలో ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేయడం సరైనది కాదు ఎవరైనా ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, నేరమని, మండల పరిషత్ ప్రత్యేక అధికారి యాదగిరి అన్నారు. మోమిన్ పేట్ మండల పరిధిలోని కేసారం గ్రామంలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు, దుండగులు బంజారు దొడ్డిని కూల్చి వేశారనే సమాచారం అందుకున్న ఎంపిఓ యాదగిరి గ్రామపంచాయతీ సెక్రటరీ రవి గ్రామస్తులతో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించారు.దీనిని తీవ్ర చర్యగా ఆయన పరిగణించి ఈ దుర్ఘటనకు పాల్పడిన వ్యక్తులను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఆయన వెంటనే నిందితులను పట్టుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు.

### ప్రజావాణి కి వచ్చే దరఖాస్తులను పరిష్కారం చెయాలి..



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్... వికారాబాద్ ప్రజావాణి కి వచ్చే సమస్య లను సత్వరం పరిష్కారం చేయాలి అన్ని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్. అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం జిల్లా అధికారులతొ ప్రజావాణి నిర్వహించడం జరిగింది. ప్రజావాణి 147 పిర్యాదు లు వచ్చినట్లు తెలిపారు. జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మీ ఇంటి కోసం మా పోరాటం










### నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి

సత్య మేవ జయతే. నారాయణ ఖేడ్ నారాయణఖేడ్ భారత రాష్ట్ర సమితి నియోజకవర్గ కార్యాలయం నుండి సబ్ కలెక్టర్ ఆఫీస్ వరకు డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులతో ర్యాలీ నిర్వహించి సబ్ కలెక్టర్ గారికి అర్హులైన గత ప్రభుత్వంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు లాటరీ సిస్టం ద్వారా ఎంపిక చేసిన లబ్ధిదారులకు వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయాలని సబ్ కలెక్టర్ గారికి వినతి పత్రం అందించారు.

మాజీ ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ...

గత ప్రభుత్వంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు లాటరీ సిస్టం ద్వారా అర్హులైన నిరుపేదలకు వాటిని కేటాయించామని వారికి వెంటనే వాటిని పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.

లేనిపక్షంలో వారి కోసం బిఆర్ఎస్ పార్టీ ఎటువంటి పోరాటానికైనా సిద్ధమేనని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు, నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల పశు వైద్యశాల ఆకస్మికంగా తనకి చేసిన వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్









సత్యమేవ జయతే మోమిన్ పెట్:విద్యార్థుల కు నాణ్యమైన విద్యా బోధన అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు ఆదేశించారు.

సోమవారం వికారాబాద్ మండలం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను, ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.

కళాశాల లో విద్యార్థులు ఉండే తరగతి గదులను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు బోధనా విధానం పై పూర్తి వివరాలు అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ ఏ ఏ సబ్జెక్టు జరిగాయి , పోర్షన్ ఎంతవరకు పూర్తి అయినదని విద్యార్థులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. లెక్చరర్స్ కు సంబంధించిన హాజరు రిజిస్టర్ ని పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్నిమౌళిక వసతులతో పాటు విద్యా బోధనా ఉండాలన్నారు. కళాశాల లలో పెండింగ్ పనులు వుంటే త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అనంతరము పశువైద్య శాలను తనిఖీ చేసారు. పశువైద్య సిబంది ఒక్కరే ఉన్నందున ఆగ్రహం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్. కార్యాలయములో బయోమెట్రిక్ ఏర్పాటు చేయుటకు సంబంధిత అధికారికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ హర్ష చౌదరి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎన్. శంకర్ నాయక్, వికారాబాద్ ఎం పి డి ఓ వినయ్ కుమార్, ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్ రావు,మోమిన్ పేట్ ఎంపీడీఓ విజయలక్ష్మి, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ఆశీర్వాదం తో పాటు ఇతర ఉన్నతాధికారులు ఉన్నారు.

### ఓల్డ్ లింగంపల్లి శ్రీ పోచమ్మ తల్లి యూత్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన శ్రీ పోచమ్మ తల్లి తొట్టెల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్

సత్యమేవ జయతే – శేరిలింగంపల్లి శేరిలింగంపల్లి : శేరిలింగంపల్లి ఎల్బిజి క్రికెట్ గ్రౌండ్ పక్కన ఓల్డ్ లింగంపల్లి గ్రామం శ్రీ పోచమ్మ తల్లి యూత్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో ఆగస్టు ఆదివారం మూడో తేదీన శ్రీ పోచమ్మ తల్లి తొట్టెల మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ను ఆహ్వానించారు. ఈ ఆహ్వానానికి మన్నించి భేరి రామచందర్ యాదవ్ గారు ఆ అమ్మవారి దర్శనార్థం వచ్చి కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని సకల జనులు సంతోషంగా ఉండాలని వారు వారి రంగంలో అభివృద్ధి చెందాలని అన్నారు.ఈ సందర్భంగా శ్రీ పోచమ్మ తల్లి యూత్ అసోసియేషన్ సభ్యులను అభినందిస్తూ యువత చక్కని మార్గంలో ప్రయాణిస్తూ చక్కగా ఎదిగి చెడు మార్గంలో ప్రయాణించకుండా సన్మార్గంలో ప్రయాణిస్తూ సనాతన ధర్మాన్ని పాటిస్తూ దైవాన్ని ప్రార్థిస్తూ భక్తి



భావంతో ముందుకు సాగుతూ అభయ ఆంజనేయులుగా తమ లోని శక్తులను వెలికి తీసి దేశ కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పాలని అన్నారు. ఇది కేవలం యువతకు మాత్రమే సాధ్యమని మీ అందరి పైన ఆ అమ్మవారి ఆశీస్సులు ఉంటాయని అన్నారు. చెడు మార్గం శరీర తృప్తినిస్తే సన్మార్గం ఆత్మసంతృప్తినిస్తుందని అన్నారు. మీరందరూ చక్కగా ఆ పోచమ్మ తల్లిని ప్రార్థిస్తూ ఆ తల్లి కృపకు పాత్రులు కాగలరని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఆ తల్లి చల్లని దీవెనలు అందరి పైలా ఉండాలని కోరుకున్నానని అన్నారు శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి అమ్మవారి బండి పూజా కార్యక్రమంలో పాల్గొన్న పోతరాజులు బ్యాండ్ మేళాలకు ఘనంగా అట మాటలతో ఊరేగింపు మేకల బాబు యాదవ్,, అందెల సత్యనారాయణ యాదవ్, అందెల జయరాం యాదవ్, భరత్, రఘు గౌడ్, కిట్టు ముదిరాజ్, కొయ్యడ మనిష్ యాదవ్, మరియు గ్రామ పెద్దలు యువజన నాయకులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

సత్యమేవ జయతే



## వికారాబాద్ పట్టణంలోని 32 వ వార్డు టిఆర్ఎస్ కార్యకర్తల సమావేశం



%సత్యమేవ జయతే వికారాబాద్ వికారాబాద్ జిల్లా %దీ=ా% పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ గారి ఆదేశాల మేరకు...
వికారాబాద్ పట్టణ %దీ=ా% పార్టీ అధ్యక్షులు %ఖ%. గోపాల్ ముదిరాజ్ గారి అధ్యక్షతన.. ఈరోజు వికారాబాద్ పట్టణం ఎన్నెపల్లి లోని %దీ=ా% భవన్ (జిల్లా %దీ=ా% పార్టీ కార్యాలయం) లో వికారాబాద్ మునిసిపాలిటీ పరిధిలోని 32 వ వార్డు కు సంబంధించిన %దీ=ా% పార్టీ నాయకులు మరియు కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది.

ఈ సమావేశంలో భాగంగా వికారాబాద్ పట్టణ %దీ=ా% పార్టీ అధ్యక్షులు %ఖ%. గోపాల్ ముదిరాజ్ గారు మాట్లాడుతూ 32 వ వార్డులోని %దీ=ా% పార్టీ నాయకులు %డ% కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మరియు రాబోయే మున్సిపల్ ఎన్నికలకు %దీ=ా% పార్టీ నాయకులు ప్రతి ఒక్కరు ఒక సైనికుడిలా సిద్ధంగా ఉండాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ కౌన్సిలర్ అనంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ శేఖర్ రెడ్డి, వికారాబాద్ పట్టణ కార్యనిర్వాహక అధ్యక్షులు సుభాన్ రెడ్డి, పట్టణ జనరల్ సెక్రెటరీ గాండ్ల మల్లికార్జున్ నాయకులు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ మున్సిపల్ కమిషనర్ గారికి : వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ నాయకురాలు పుష్పిత్తలయ్య లేఖ....



సత్యమేవ జయతే - వరంగల్
వరంగల్ : విషయం: 29వ డివిజన్లోని రామన్నపేట ప్రాంతంలోని సమస్యల పరిష్కారానికి వినతిపత్రం.
నేను వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ నాయకురాలు పుష్పిత్తలయ్య. మా డివిజన్ నం. 29 లోని రామన్నపేట ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొంటున్న కొన్ని ముఖ్యమైన సమస్యల పరిష్కారానికి మీ దృష్టిని ఆకర్షించాలనుకుంటున్నాను.
- భారత్ పెట్రోలియం వెనుక ఉన్న స్మశానవాటికలో పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగాయి. దీనివల్ల అక్కడికి వచ్చే ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దయచేసి వాటిని తొలగించించి శుభ్రత నిర్వహించాలని అభ్యర్థిస్తున్నాము.
- అక్కడ ఉన్న టాయిలెట్లకు నల్లాలు లేవు. దీనివల్ల మంచినీటి మరియు కాలువల కలుషితం కావడమనే ప్రమాదం ఉంది. వెంటనే వాటికి సరైన డ్రైనేజ్ ఏర్పాట్లు చేయవలసిందిగా కోరుతున్నాము.
- స్మశానవాటికలో ఎలక్ట్రిక్ బర్నింగ్ ప్లాట్ఫాం ఏర్పాటు చేయాలి. ఆధునిక సౌకర్యాలు కలిగిన ప్లాట్ఫాం ఉంటే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుంది.
కావున, మీ ద్వారా సంబంధిత అధికారులను ఆదేశించి పై సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని మా వినతి.

## యువత మాదకద్రవ్యాల బారిన పడొద్దు

### - ఎస్ఐ కృష్ణారెడ్డి



సత్యమేవ జయతే - ఆదిలాబాద్
ఆదిలాబాద్ : యువత మాదకద్రవ్యాల బారిన పడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఎస్ఐ ఏ కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. నిర్మల్ జిల్లా కుభీర్ మండలకేంద్రలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం విద్యార్థులకు గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెడు అలవాట్లకు కనెక్ట్ కాకుండా చదువులపై ప్రత్యేక దృష్టిని సారించాలన్నారు. చెడు అలవాట్ల బారిన పడితే బంగారు భవిష్యత్తు సర్వ నాశనం అయిపోతుందని సూచించారు.
మత్తు పదార్థాలు వినియోగించినట్లయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 14500 కాల్ చేసి తెలపాలని కోరారు. పోలీసులు ఎల్లప్పుడూ మీకోసం సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఇలాంటి వారిపై కఠినంగా పోలీస్ శాఖ వ్యవహరించనున్నట్లు తెలిపారు. డ్రగ్స్ రైత సమాజం కోసం యువత నడుం బిగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ లక్ష్మణ్, అధ్యాపకులు విద్యార్థులు ఉన్నారు.

# జిల్లా పోలీస్ ఎస్పీ పై చర్యలు తీసుకోవాలని

# నేడు జిల్లా వ్యాపిత నిరసనలు కేవీపీస్ దళిత సంఘాలు..

**పెండింగ్ లో ఉన్న ఎస్సీ ఎస్టీ కేసుల విషయంలో వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి గారిని సమస్యలు చెప్పడానికి వెళ్తే, సిపిఎం పార్టీ కార్యదర్శి ఆర్ మహిపాల్ నీ, ప్రజా సంఘాల నాయకులని ఆఫీస్ నుండి బయటకు వెళ్ళండి దురుసుగా మాట్లాడిన,ఎస్పి నారాయణరెడ్డి ని వెంటనే సస్పెండ్ చేయాలి.. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆర్ మహిపాల్....**




సత్యమేవ జయతే వికారాబాద్... వికారాబాద్ జిల్లాలో దళితులపై దాడి చేసిన వ్యక్తులని అరెస్టు చేయాలని,ఎస్ పి కి చెపడానికీ వెళ్లిన,దళిత ప్రజా సంఘ నాయకులను అవమానపరిచే విధంగా దురుసుగా మాట్లాడిన వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని ఎస్పీ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్, దళిత ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాలోని చెనిగేష్పూర్,గోరేపల్లి రాస్నాం,జుంటిపల్లి,పర్సాపూర్, రేగడి మైలారం, పూడూరు మండల్లో చేతులు నరికిన అగ్రకులస్తును అరెస్టు చెయ్యలేదు. దళితులపై దాడి చేసిన నిందితులని అరెస్టు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్న పరిగి, తాండూర్ డిఎస్పి లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్నిలి డిమాండ్ చేస్తున్నాం.పూడూరు మండలం రేగడి మామిడిపల్లి గ్రామానికి చెందిన సంగారెడ్డి, ఎల్లారెడ్డి,మహేందర్ రెడ్డి, లింగారెడ్డి,మాధవరెడ్డి సామూహికంగా గుడ్డలతో మాల మాణిక్యంపై దాడి చేసి చంపడానికి ప్రయత్నించారు. దాడి చేసి 20 రోజులు గడుస్తున్నా ఇప్పటికీ నిందితులపై కేసు నమోదు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్న చెనుగోమూల్ ఎస్సై వెంటనే సస్పెండ్ చేయాలి.స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటికి దళితులకు పేద ప్రజలకు రక్షణ లేకుండా మనుధర్మాన్ని అవలంబిస్తున్నారని అన్నారు. పోలీసులు దళితులకు పేద ప్రజలకు రక్షణగా ఉండాల్సిన పోలీసులు దాడి చేసిన ఇంతవరకు వత్తాసు పలుకుతున్నారని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అదేవిధంగా ఈరోజు సాక్షాత్తు ఎస్పీ గారిని కలవడానికి వెళితే ఎస్పీ నారాయణ రెడ్డి ప్రజాసంఘాల నాయకులను బెదిరిస్తూ వెళ్లిపోండి అని హెచ్చరించారు.చట్టాలు పోలీసులు పేద ప్రజల కండగా ఉండాల్సింది పోయి రాజకీయ నాయకులకు బడా బాబులకు సేవ చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ఉన్నతాధికారులు వికారాబాద్ ఎస్పీనారాయణ రెడ్డి పై చట్టపరమైన చర్యలు తీసుకొని వెంటనే సస్పెండ్ చేయాలి. కెవిపిఎస్ దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా ఎస్పీ గారిపై రాష్ట్ర మానవుకుల సంఘానికి, రాష్ట్ర ఎస్సి ఎస్ టీ కమిషన్ కి, డీజీపీ గారికి పిర్యాదు చేస్తామని అన్నారు.ఇప్పటికైనా పోలీసు అధికారులు దళితులకు పేద ప్రజలకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ నవీన్ కుమార్, ఉప్పలి మల్కయ్య, సిఐటియు జిల్లా అధ్యక్ష ఉపాధ్యక్షులు ఆర్ మహిపాల్, బుస చంద్రయ్య,వ్యాకాస జిల్లా అధ్యక్షులు యు బుగ్గప్ప, రైతు సంఘం జిల్లా కార్యదర్శి సుదర్శన్, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు సతీష్ కుమార్,జివిఎస్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్,ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు కొత్తూరు చంద్రయ్య, బాధితులు మాణిక్యం లక్ష్మి బసవరాజ్ తదితరులు పాల్గొన్నారు..

# ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లే కేటాయించాలి..

### - మాజీ మంత్రి జీవన్‌రెడ్డి

### - జగిత్యాల కలెక్టర్‌కు

### లబ్ధిదారులతో కలిసి వినతి

సత్యమేవ జయతే - జగిత్యాల జగిత్యాల : ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లే కేటాయించాలని, జిల్లా కలెక్టర్‌కు ఇందిరమ్మ లబ్ధిదారులతో కలిసి వినతిపత్రం అందించారు. జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ నుండి మాజీ మంత్రి జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి సోమవారం కలెక్టరేట్‌కు తరలివెళ్లారు. డబుల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణంలో ఇల్లు కోల్పోయిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో కలిసి ప్రజావాణిలో సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. లబ్ధిదారులకు గతంలో కేటాయించిన ఇందిరమ్మ ఇళ్ల పట్టాల కాగితాలు కలెక్టర్‌కు అందజేశారు.
ఈ సందర్భంగా డబుల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణంలో ఇల్లు కోల్పోయామని, తమని ఆదుకోవాలని నిరుపేదలు జీవన్ రెడ్డికి లబ్ధిదారులు తమ గోడు వెళ్లబోసుకున్నారు. బిందెలతో నీళ్ళు మోసుకొని ఇల్లు నిర్మించుకున్నామని, కేసీఆర్ డబుల్ బెడ్రూమ్ ఇళ్లు వద్దు, మాకు ఇందిరమ్మ ఇళ్లే కావాలి, మా ఇల్లు మాకు కావాలని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు మోర పెట్టుకున్నారు. అనంతరం మాజీ మంత్రి జీవన్ రెడ్డి విలేకరులతో మాట్లాడారు. 2008లో ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు మంజూరు చేసిందని, డబుల్ బెడ్రూమ్ నిర్మాణంలో ఇల్లు కోల్పోయిన లబ్ధిదారులకు అందరికీ ఇల్లు మంజూరు చేయాలన్నారు. అర్హులందరికీ డబుల్ బెడ్రూమ్ ఇళ్ల మంజూరులో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.
అర్హతకు అనుగుణంగా ఇల్లు మంజూరు చేయాలి. వివిధ



దశల్లో ఉన్న 1611పరిశీలించి 52 కోట్లు అవసరం అవుతాయని నివేదిక ఇచ్చారని గుర్తు చేశారు. 3500ల డబుల్ బెడ్రూం ఇల్లు కేటాయించి రెండేళ్లు గడుస్తున్న కేవలం 500 మంది మాత్రమే ఇళ్లలోకి చేరారని, మిగిలిన వారు సైతం ఇళ్లలోకి వెళ్ళేందుకు గడువు విధించాలని కోరారు. వీరి కోసం పాఠశాల, ప్రార్థన మందిరాలు నిర్మించాలని సూచించారు. 2008లో ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు మంజూరు చేసేందుకు ఇందిరమ్మ గృహ నిర్మాణం పథకం కింద రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా జగిత్యాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు భూసేకరణ చేపట్టి 4000 మందికి ఇల్లు కేటాయించామన్నారు.
4000 మంది లబ్ధిదారులను ఎంపిక చేసిన ఇళ్లలో వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మాణంలో ఉన్న ఇళ్లకు నిధులు కేటాయించకుండా ఇళ్లను నిలిపి వేశారని, ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తే కాంగ్రెస్కు ఎక్కడ పేరు వస్తుందోనని వివిధ దశల్లో ఉన్న 2000 ఇళ్లను కూల్చివేసి, డబుల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణం తెర పైకి తీసుకు వచ్చారన్నారు. ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం చేపట్టామని, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇల్లు కూల్చివేయడంతో నిరాశ్రులయ్యారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో నిరుపేదల్లో ఆశలు చిగురించాయని, డబుల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణంలో ఇల్లు కోల్పోయామని, ఇళ్ల మంజూరిలో ప్రాధాన్యత ఇచ్చి, ఇల్లు కేటాయించాలని లబ్ధిదారులు కోరుతున్నారన్నారు. ఇందిరమ్మ గృహ నిర్మాణం పథకంలో కేటాయించిన ఇల్లు వివిధ దశల్లో ఉన్నాయని, డబుల్ బెడ్రూమ్ ఇళ్లలో మౌలిక వసతుల కల్పనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తే ఇళ్ల నిర్మాణాలు పరిశీలించాలని కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేయగా, నిర్మాణాలు పూర్తి చేసేందుకు రూ 52 కోట్లు అవసరం అవుతాయని కలెక్టర్ పరిశీలించి నివేదిక సమర్పించారు. 3500 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్రూమ్ ఇళ్లు కేటాయించి 20 నెలలు గడుస్తున్నాయని, ఎన్నికలకు ముందుగా ఎంటువంటి మౌలిక వసతులు కల్పించకుండా ఇల్లు కేటాయించారని, సీఎం రేవంత్ రెడ్డి మౌలిక వసతుల కల్పన కోసం నిధులు మంజూరు చేశారన్నారు. 3000 మంది లబ్ధిదారులు ఇప్పటికీ ఇళ్లలోకి చేరాల్సిన అవసరం ఉందని, పాఠశాల, ప్రార్థన మందిరాలు ఏర్పాటు చేయాలని, తాత్కాలికంగా పాఠశాల, బస్తీ దవాఖాన ఏర్పాటు చేయాలని, ప్రార్థన మందిరాల కోసం దాదాపు 20 ఎకరాలు ఖాళీ స్థలం ఉందని, ఆలయ నిర్మాణం, మసీదు, చర్చ్ నిర్మాణానికి స్థలం కేటాయించాలన్నారు. అర్బన హౌసింగ్ కాలనీలో పోలీస్ ఔట్ పోస్ట్ ఏర్పాటు చేయాలని, అర్బన్ హౌసింగ్ కాలనీ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడంతో పాటు మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని కలెక్టర్ సానుకూలంగా స్పందించారన్నారు. ఇల్లు లేని ప్రతి నిరుపేద సొంత ఇంటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నిజం చేస్తుంది అని జీవన్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ఇందిరమ్మ ఇళ్ళ లబ్దిదారులు, తదితరులు పాల్గొన్నారు.

### వైభవంగా రెండో శ్రావణ మాస ఉత్సవాలు..

### - స్వామియే శ్రీ కనక సోమేశ్వర..!

### - కిక్కిరిసిన భక్తజనం



సత్యమేవ జయతే - కరీంనగర్ కరీంనగర్ : మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ కనక సోమేశ్వర స్వామి కొండ శ్రావణమాసం రెండో సోమవారం సందర్భంగా భక్తుల రద్దీతో కిక్కిరిసిపోయింది. కొండపైకి కాలినడకన భక్తులు ఎక్కి సహస సిద్ధమైన కోనేరులో పుణ్యస్నానాలు ఆచరించి, సోమేశ్వర స్వామికి ప్రీతి పాత్రమైన వరద పాశం (బెల్లపు అన్నం) నైవేద్యాలు వండుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి వరద పాశం పోసి తమ మొక్కులను చెల్లించుకున్నారు.
ఇలా చేస్తే పాడి, పంట, ఆరోగ్యం, వర్షాలు సమృద్ధిగా ఉంటాయని భక్తుల నమ్మకం. ఆలయ ప్రధాన అర్చకుడు ప్రభాకర్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ వేడుకలకు ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, వరంగల్ జిల్లాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కల్పించారు. అనంతరం భక్తులకు మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు సంగ గంగరాజం, వైస్ చైర్మన్ ఇల్లెందుల తుక్కరం, కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

### పండుగ సాయన్న జయంతిని అధికారికంగా నిర్వహించాలి



సత్యమేవ జయతే - నల్గొండ నల్గొండ : బహుజన వీరుడు పండుగ సాయన్న జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని తెలంగాణ మహాసభ జిల్లా అధ్యక్షుడు పిట్టల అశోక్ అన్నారు. ఆగస్టు 8వ తేదీన పండుగ సాయన్న జయంతిని పురస్కరించుకుని ముదిరాజ్ సంఘం బీబీనగర్ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం సాగించిన బహుజన వీరుడు పండుగ సాయన్న జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పండుగ సాయన్న కేవలం భౌతిక దోపిడీకి వ్యతిరేకంగా మాత్రమే కాకుండా, సామాజిక న్యాయం కోసం, రాజ్యాధికారంలో బీసీలకు న్యాయమైన వాటా కోసం పోరాటం సాగించినట్లు తెలిపారు.సాయన్న వారసత్వాన్ని కేవలం జయంతి నాడు గౌరవించడంలో కాదు ఆయన కలలను నిజం చేసే దిశగా బీసీలు, బహుజనులు రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలన్నారు. బీసీలు తమ సామాజిక, రాజకీయ, ఆర్థిక హక్కుల కోసం సంఘటితమవాలని, రాజకీయ తలంపుల కోసం కాకుండా, సామాజిక న్యాయ సాధన కోసం పండుగ సాయన్న జయంతిని ఆగస్ట్ 8న గ్రామ గ్రామాన ఘనంగా జరుపుకోవాలనీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కనకబోయిన గోపాల్, కొర్ని పాండు, ఆరుముల్ల జహంగీర్, బోయిన కృష్ణ, సార నరసింహ, గుండెగల్ల అశోక్, ఎర్రోళ్ల బాలరాజు పాల్గొన్నారు.

# మొదటి తప్పుగా భావించి విధుల్లోకి తీసుకోవాలి..

- పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షుడు వంశీధర్ రెడ్డి

- ఒకరికే రెండు గ్రామాల్లో విధులు నిర్వహించడం వల్లే ఈ తప్పిదమని వెల్లడి



సత్యమేవ జయతే – జగిత్యాల జగిత్యాల : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటోతో ఫేస్ రికగ్నైజేశన్ యాప్ లో హాజరు వేసుకున్నారనే ఆరోపణతో బుగ్గారం మండలం చందయపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేయగా పంచాయతీ కార్యదర్శుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం మీడియా సమావేశంలో వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ సస్పెన్షన్ కు గురైన పంచాయతీ కార్యదర్శి రాజన్న కు మరో గ్రామ పంచాయతీ అయిన సిరికొండ కు కూడా ఇన్చార్జిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారని ఆ సమయంలో చందయ్య పల్లిలో నిర్ణీత సమయం లోగా అటెండెన్స్ వేయాల్సి ఉండగా అక్కడి గ్రామ సహాయకునికి అటెండెన్స్ వేయమని చెప్పడం వల్ల ఈ పొరపాటు జరిగిందని, ఇది కావాలని చేసిన పొరపాటు కాదని, మొదటి తప్పుగా భావించి పంచాయతీ కార్యదర్శిని విధుల్లోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

జులై 1, 2 తేదీలల్లో సిరికొండలో విధుల్లో హాజరైన రాజన్న తన సహాయకుడికి చందయ్యపల్లిలో అటెండెన్స్ వేయమని చెప్పడం వల్ల అతనికి ఫేస్ రికగ్నేషన్ యాప్ పై అవగాహన లేకపోవడంతో పొరపాటున ముఖ్యమంత్రి ఫోటో అప్లోడ్ అయిందని వివరణ ఇచ్చారు. గత 18 నెలలుగా గ్రామపంచాయతీలకు కేంద్ర నిధులు గాని, రాష్ట్ర నిధులు గాని రాకపోయినప్పటికీ తమ సొంత డబ్బులతో గ్రామ పంచాయతీకి సంబంధించిన అత్యవసర సేవలను అందిస్తున్నామని, గత ఆరు నెలల జీతం కూడా తమకు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.తాము ఖర్చుపెట్టిన బిల్లులు రాక ఆర్థిక ఇబ్బందులు, పని భారం, ఒత్తిడితో పంచాయతీ కార్యదర్శులు ఎన్నో ఇబ్బందులు పడుతూ కూడా 98 శాతం మంది కార్యదర్శులు సక్రమంగా విధులు నిర్వహిస్తున్నారని ఎవరో కొంతమంది చేసిన తప్పిదానికి పంచాయతీ కార్యదర్శుల వ్యవస్థను తప్పు పట్టడం సమంజసం కాదన్నారు. గ్రామపంచాయతీ విధులతోపాటు అదనపు పనుల వల్ల కూడా పంచాయతీ కార్యదర్శులు మానసిక ఒత్తిళ్లకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా బాధ్యులు శ్రీకాంత్, సతీష్ కుమార్, రాజు, రవి తోపాటు జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

# 'సమస్యల పరిష్కారంలో సింగరేణి గుర్తింపు కార్మిక సంఘాలు విఫలం'



ఖమ్మం : సొంతింటి కల నెరవేర్చలేకపోవడం, ఇన్కం ట్యాక్స్ రద్దు చేయించక పోవడం, మారు పేర్ల సమస్యను తీర్చలేకపోవడం ఇలా ఒక్కటేమిటి అన్ని సమస్యల పరిష్కారంలో గుర్తింపు ప్రాతినిధ్యం వహిస్తున్న సింగరేణి కార్మిక సంఘాలు విఫలం చెందాయని హెచ్ఎంఎస్ జనరల్ సెక్రెటరీ రియాజ్ అహ్మద్ తెలిపారు. సోమవారం సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని పీవీకే 5 ఇంక్లైన్ గని వద్ద హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించారు. నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి హెచ్ఎంఎస్ అధ్యక్షుడు తిప్పారపు సారయ్య, రియాజ్ అహ్మద్ పాల్గొని మాట్లాడారు. దాదాపు ఏడు సంవత్సరాలుగా కొత్తగూడెం ఏరియాలో సర్ఫేస్ కౌన్సిలింగ్ నిర్వహించకపోతే పలుమార్లు వినతి పత్రాలు అందజేసినా మేనేజ్మెంట్ వైఖరిలో మార్పు లేకపోవడం వల్ల, లోపభూయిష్టమైన సర్కులర్లతో కార్మిక వర్గాన్ని అన్యాయం చేస్తూ మేనేజ్మెంట్ చేపట్టే చర్యలకు వ్యతిరేకంగా హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించి కార్మికులకు తెలియజేయడం జరిగిందన్నారు.

గుర్తింపు ఏఐటీయూసీ, ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయూసీ వైఫల్యాల కారణంగా కార్మికులు పలు రకాల ఇబ్బందులకు గురికావడం జరుగుతుందన్నారు. ఎన్నికల సమయంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేక మాయమాటలతో మభ్యపెట్టడానికి ప్రయత్నాలు చేస్తున్నాయని దుయ్యబట్టారు. దానికి ఉదాహరణగా మేనేజ్మెంట్తో అగ్రిమెంట్ చేశామని చెప్పినా తెల్లారే క్యాంటీన్లు ప్రైవేట్ పరం చేయడం, మెడికల్లో అన్ఫిట్ చేసి సర్ఫేస్లో సూటబుల్ జాబ్ ఇవ్వకుండా డెసిగ్నేటెడ్ కార్మికులను జనరల్ అసిస్టెంట్ ఫస్ట్ కేటగిరి చేయడం, పారదర్శకత లేని పివికే సొసైటీ గురించి, ఇంక్రిమెంట్లు కల్పించడంలో విఫలం కావడం, రెండు కోటర్లు ఉన్నాయని సాకుతో ఒక కోటర్ హ్యాండ్ ఓవర్ చేసినా కార్మికుల జీతాల నుంచి పీనల్ రెంట్ రూపంలో విధించే కోత గురించి ప్రస్తావించడం, ఏళ్లు గడుస్తున్నా జూనియర్ అసిస్టెంట్ ఎగ్జామినేషన్ నిర్వహించక పోవడం, వికే ఓ సి ప్రారంభించడంలో అలసత్వం ప్రదర్శించడం. డిప్యుటేషన్ల దందాను నిలిపి వేయించడంలో విఫలం కావడం, లాభాల వాటా ప్రకటించడంలో జాప్యం చేయడం, మెకానికల్ ఫోర్ మెన్లకు కన్ఫర్మేషన్ లెటర్లు అందించడంలో విఫలం కావడం, మైనింగ్ సూపర్వైజర్లకు పెండింగ్లో ఉన్న ప్రమోషన్ కల్పించడంలో విఫలం కావడం, వంటి పలు రకాల సమస్యలతో సతమతమవుతున్నా పట్టించుకోకుండా కార్మిక గొంతుగా నిలవాల్సిన గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు ప్రేక్షక పాత్ర వహించడం వంటివి కార్మికులందరూ గమనించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, బ్రాంచ్ సెక్రటరీ ఆసిఫ్, పిట్ సెక్రెటరీ చిట్టిబాబు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ సందీప్, ఆర్ సి హెచ్ పి ఫీడ్ సెక్రటరీ పూర్ణచందర్, వర్క్ షాప్ పిట్ సెక్రటరీ అబ్దుల్ కరీం, కొత్తగూడెం ఏరియా కన్వీనర్ చంద్రశేఖర్, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణ ప్రసాద్, అనిల్, రెడ్డి, కిరణ్, కార్పొరేట్ బ్రాంచ్ సెక్రటరీ యాకూబ్, ఇతర కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలను విస్మరించిన ప్రభుత్వం : యూటీఎఫ్



సత్యమేవ జయతే – ఖమ్మం ఖమ్మం : విద్యారంగ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం విస్మరిస్తుదని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి, టీపీటీఎఫ్ రాష్ట్ర నేత పద్మ, టీజీటీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బన్సీలాల్ అన్నారు. సోమవారం కారేపల్లి మండలం కోవట్లగూడెం హైస్కూల్లో యూఎస్పీసీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమస్యలపై చర్చల పేరుతో తాత్సారం చేయడం తప్పా ప్రభుత్వం పరిష్కారం చూపడం లేదన్నారు. అన్ని క్యాడర్ల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ ని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జీహెచ్ఎం, ఎస్ఏ, పీఎస్ హెచ్ఎం ఖాళీలను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలన్నారు. జీఓ నంబర్ 25ను సవరించటం ద్వారా ప్రతి పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు జీతాన్ని వెంటనే చెల్లించాలని, కేజీబీవీ, యూఆర్ఎస్, సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులకు బేసిక్ పే అమలు చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ప్రతి ఏడాది వేసవిలో ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు నిర్వహించాలన్నారు. విద్యారంగంలో ఎన్జీవోల జోక్యాన్ని నివారించాలన్నారు. విద్యారంగ సమస్యలపై ఈ నెల 5వ తేదీన జరుగు ధర్నాను జయప్రదం చేయాలని వారు కోరారు. అనంతరం విద్యారంగ సమస్యలపై కరపత్రాన్ని నాయకులు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో యూఎస్పీసీ నాయకులు, కేవీ కృష్ణా రావు, బి.మంగీలాల్, ఎం.హరీశ్, బి.శ్రీనివాసరావు, ఏ.బన్సీలాల్, ఈరు నాయక్, మంద రాములు, శారద, ప్రేమ్ సాగర్, జ్యోతి పాల్గొన్నారు.

# కాంట్రాక్టర్ల కడుపు నింపి.. కర్షకుల పొట్ట కొడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం : అఖిలపక్ష నేతలు




సత్యమేవ జయతే – మహబూబనగర్ మహబూబనగర్ : రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కాంట్రాక్టర్ల కడుపు నింపి.. కర్షకుల పొట్ట కొడుతోందని అఖిలపక్ష పార్టీల నాయకులు మాజీ జెడ్పిటిసి అరవింద్ కుమార్, ఎం భాస్కర్, వెంకట్రామ రెడ్డి ఫైర్ అయ్యారు. నారాయణపేట-కొడంగల్ ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు మద్దతుగా అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఆదివారం నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ప్రాజెక్టు నిర్మాణం పనులను మెగా కంపెనీ, రాఘవ కన్స్ట్రక్షన్స్ కు అప్పగించిన ప్రభుత్వం రైతులను భయభ్రాంతులకు గురిచేసి పోలీసు పహారాలో భూ సేకరణ సర్వేను పూర్తి చేసిందన్నారు.

కాగా, ప్రాజెక్టులో భూములు కోల్పోయిన రైతులకు భూ పరిహారం అందించడంలో తీవ్రమైన అన్యాయానికి గురి చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల న్యాయమైన హక్కుల కోసం పోరాడేందుకు పార్టీలకతీతంగా సిద్ధమైనట్లు తెలిపారు. మక్తల్ నియోజకవర్గంలోని ఏ ఏ గ్రామాలకు సాగు నీటిని అందిస్తారో స్పష్టమైన హామీ ఇవ్వకుండా కేవలం కొడంగల్ కు సాగు నీటిని తరలించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులను ప్రలోభాలకు గురిచేస్తూ నష్టపరిహారం అందించడంలో మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బలవంతపు భూసేకరణకు పాల్పడిన ప్రభుత్వం నెల రోజులుగా రైతులు నిద్రాహారాలు మాని వివిధ మార్గాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ ప్రభుత్వంలో ఏమాత్రం చలనం లేదని విమర్శించారు.

పరిహారం పెంచమని అడుగుతున్న రైతులను నారాయణపేట ఆర్డిఓ అవహేళన చేస్తున్నారని మండిపడ్డారు. భూ నిర్వాసితులకు కేవలం ఎకరాకు రూ.14 లక్షల పరిహారం అందిస్తోందని, ప్రభుత్వం ఇస్తున్న పరిహారంతో బాధిత రైతులు మార్కెట్ లో అర ఎకరా భూమి దొరకదన్నారు. నిర్వాసితులకు సరైన పరిహారం ఇప్పించడంలో మంత్రి వాకిటి శ్రీహరి పూర్తిగా విఫలమైనట్లు ఆరోపించారు. మక్తల్ రైతులకు చెంతనే కృష్ణా నది పారుతున్నప్పటికీ చుక్క నీటిని వాడుకోకుండా సీఎం పైప్ లైన్ ద్వారా తన స్వంత నియోజకవర్గానికి సాగు నీటిని తరలిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో సాగునీటి ఇబ్బందులు ఏర్పడి రైతులు ఆత్మహత్యలకు పాల్పడే అవకాశం ఉందన్నారు. ఈ ప్రాంత రైతాంగానికి మద్దతుగా అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని గట్టిగా హెచ్చరించారు.

భూ నిర్వాసితులను ఆదుకునేందుకు ప్రభుత్వం తక్షణమే కమిషన్ ను ఏర్పాటు చేయాలని, 2013 భూ సేకరణ చట్టం అమలు మేరకు రైతులకు ఎకరాకు రూ. 60 లక్షల పరిహారం, ఇంటికో ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. భూ నిర్వాసిత రైతులకు మద్దతుగా అఖిల పక్ష పార్టీల ఆధ్వర్యంలో ఈ నెల 6 వ తేదీ నుంచి పాదయాత్రలు, నిరసన కార్యక్రమాలను ఉధృతం చేసి న్యాయం జరిగే వరకు ప్రభుత్వం పై పోరాడుతామని స్పష్టం చేశారు. సమావేశంలో మాజీ ఎంపీటీసీ హనుమంతు, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు కోరం శివకుమార్ రెడ్డి, వడ్ల మోనప్ప, ఉబేదుర్ రహిమాన్, బీజేపీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ గౌడ్, భూ నిర్వాసితుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ధర్మరాజు గౌడ్, గోపాల్ రెడ్డి, తరుణ్, షేక్ షమీ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులేని అనాథ విద్యార్థులకు చేయూత



సత్యమేవ జయతే – నిజామాబాద్ నిజామాబాద్ : కోటగిరి మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో తల్లిదండ్రులు లేని నిరుపేద విద్యార్థులకు కోటగిరి హైస్కూల్ విశ్రాంతి ఉపాధ్యాయుడు రమేష్ చేయుత నందించారు. అస్య ఫౌండేషన్ హైదరాబాద్ వారి సౌజన్యంతో 25మంది పేద విద్యార్థులకు కోటగిరి మండల విద్యాధికారి శ్రీనివాస రావు చేతుల మీదుగా బ్యాగులు, పెన్నులు సోమవారం పంపిణీ చేశారు.

తల్లిని నిరుపేద పిల్లలకు రమేష్ స్వచ్ఛందంగా ముందుకొచ్చి వాళ్లకు బ్యాగులు అందించడం అభినందనీయమన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేపట్టి పేదలకు ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు పార్వతి, రిటైర్డ్ ఉపాధ్యాయుడు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా బాజు మల్లాయిగూడెం జెడ్పీహెచ్ఎస్





సత్యమేవ జయతే – ఖమ్మం

ఖమ్మం : ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలోని బాజు మల్లాయిగూడెం ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారుతుంది. సుమారు ఏడున్నర ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ భవనం చుట్టూ ప్రహరీ గోడ లేకపోవడంతో రాత్రి వేళల్లో ఆకతాయిల వికృతచేష్టలకు వేదికగా మారింది. నాలుగున్నర దశాబ్దాల కింద ఇక్కడ ప్రభుత్వం పాఠశాలను నిర్మించింది. 1986 నుండి పదో తరగతి వరకు అప్గ్రేడ్ అయింది. నాటినుంచి వేలాదిమంది గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సరస్వతీ నిలయంగా ఉన్న ఈ పాఠశాల భవనానికి రక్షణ కరువైంది. రాత్రి వేళలు, పాఠశాల సెలవు దినాల్లో పరిసర ప్రాంత గ్రామాలకు చెందిన వారు మద్యం సేవించి సీసాలను పగలగొట్టి ఆవరణలో చిందరవందరగా పడేస్తున్నారు. దీంతో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు సీస ముక్కలు గుచ్చుకొని గాయాలైన సంఘటనలు అనేకం చోటు చేసుకున్నాయి.

- ప్రహరీ గోడ లేకపోవడం వల్లే..

పాఠశాల భవనం చుట్టూ ప్రహరీ గోడ లేకపోవడంతోనే అసాంఘిక శక్తులకు స్థావరంగా మారిందని ప్రధానోపాధ్యాయుడు వేణుమాధవ్ అన్నారు. రాత్రి వేళల్లో ఆకతాయిలు పాఠశాలలో మద్యం సేవిస్తున్నారు. ఈ విషయమై పోలీసులు, విద్యాశాఖ అధికారులు, గ్రామస్తుల దృష్టికి కూడా తీసుకువెళ్లామని చెప్పారు.

- ఎంతోమంది విద్యార్థులు తీర్చి దిద్దిన బడి

మా ఊరి బడి ఎన్నో వేల మంది విద్యార్థులను తీర్చిదిద్దిందని స్వయం సహాయక సంఘ సభ్యురాలు తాటికొండ రాణి అన్నారు. ఉన్నది మారుమూల గ్రామంలోనైనా ప్రతి ఏడాది 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు వస్తున్నాయి. పాఠశాల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలి.

# ఆయిల్పామ్ సాగుపై రైతు విజ్ఞాన యాత్ర



సత్యమేవ జయతే – మధిర మధిర : మధిర డివిజన్ పరిధిలో బోనకల్లు, చింతకాని మండలాల రైతులకు ఆయిల్పామ్ సాగుపై, వ్యవసాయ ఉద్యాన వన శాఖ ఆధ్వర్యంలో సోమవారం రైతు విజ్ఞాన యాత్ర నిర్వహించారు. ఈ రైతు విజ్ఞాన యాత్రలో సత్తుపల్లి మండలం బేతుపల్లి గ్రామంలో గల ఆయిల్పామ్ తోటలను రైతులు సందర్శించారు. ఈ సందర్భంగా మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు స్వర్ణ విజయ చంద్ర ఆయిల్ పామ్ సాగులో చేపట్టే యాజమాన్య పద్ధతులు, పొందే ప్రయోజనాలు వివరించారు. ఆయిల్ పామ్లో సాగు చేస్తున్న రైతులు అంతర పంటలుగా వక్క, మిరియాలు, కోకో వంటి వాటిని సాగు చేస్తూ పొందే ఆదాయం గురించి తెలియజేశారు. అనంతరం దమ్మపేట మండలంలో గల అప్పారావుపేట నందు గల ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని సందర్శించారు.

ఈ కార్యక్రమంలో బోనకల్లు, చింతకాని మండల వ్యవసాయ అధికారులు పసునూరి వినయ్ కుమార్, సోములపల్లి మానస, మధిర ఉద్యాన వన అధికారి విష్ణు, వ్యవసాయ విస్తరణ అధికారులు బంధం రజిత, మరీదు త్రివేణి, గోగుల హరికృష్ణ, నాగినేని నాగసాయి, బోయినపల్లి రాము, మురికిపుడి తేజ, బద్దల కార్తీక్, ధారగాని కళ్యాణి, షేక్ అయేషా, ఫాతిమా, ఎండీ తాహియా నౌషీన్, ఆయిల్ పామ్ ఏరియా అధికారి బి.నరేశ్, రైతులు పాల్గొన్నారు.

# అశలు.. ఆవిరి?

**- ఉమ్మడి జిల్లాలో రూ.259 కోట్ల బోనస్ పెండింగ్**

**- మూడు నెలలైనా మోక్షం కరువు**

**- ఉమ్మడి జిల్లాలో రైతన్నల ఎదురు చూపులు**

**- స్పష్టత ఇవ్వని అధికారులు**

**- కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు**

| జిల్లా | కొనుగోలు చేసిన సన్నధాన్యం | బోనస్ (రూ.కోట్లల్లో) |
|---|---|---|
| నారాయణపేట | 1.45 లక్షల మెట్రిక్ టన్నులు | 72.50 |
| మహబూబ్‌నగర్ | 1.05 లక్షల మెట్రిక్ టన్నులు | 52.50 |
| వనపర్తి | 99 వేల మెట్రిక్ టన్నులు | 49.50 |
| నాగర్‌కర్నూల్ | 79 వేల మెట్రిక్ టన్నులు | 39.50 |
| గద్వాల | 90 వేల మెట్రిక్ టన్నులు | 45.00 |
| మొత్తం సన్నరకం | 5.18 లక్షల మెట్రిక్ టన్నులు | 259.00 |

సత్యమేవ జయతే - వనపర్తి వనపర్తి : సన్నరకం వడ్లకు రూ.500ల బోనస్ ఇస్తామంటూ కాంగ్రెస్ సర్కారు బోగస్ మాటలు చెప్పిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యాసంగిలో కష్టనష్టాలకోర్చి పంటలు పండించగా, కాంగ్రెస్ మొండిచేయి చూపించింది. కాంగ్రెస్ సర్కారు సన్నవడ్లకు క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తామని అన్నదాతలకు హామీ ఇచ్చింది. కేవలం అసలు డబ్బులు మాత్రం వేసి ఇప్పటి వరకు బోనస్‌పై గుట్టుచప్పుడు కాకుండా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వ్యవహరిస్తున్నది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో యాసంగి వరి కొనుగోళ్లు ముగిసి మూడు నెలలు గడిచింది. వీటిపై ఏ అధికారిని అడిగినా వచ్చినప్పుడు ఇస్తాం అంటున్నారే తప్పా స్పష్టత లేకపోవడంతో అన్నదాతల ఆశలు ఆవిరి అవుతున్నాయి.

- ఉమ్మడి జిల్లాలో 5.18లక్షల క్వింటాళ్లు..

ఉమ్మడి జిల్లాలో 5లక్షల 18వేల క్వింటాళ్ల సన్నవడ్లు ప్రభుత్వం కొనుగోలు చేసిన అంచనా ఉన్నది. వీటికి ప్రైవేట్ వ్యాపారులు కొనుగోలు చేసింది అదనం. అయితే, సర్కారు కొనుగోలు చేసిన సన్నవడ్లకు మాత్రమే బోనస్ అందుతున్నది. యాసంగి విక్రయాలు సవ్యంగా సాగక సన్నరకాన్ని ప్రైవేట్‌గా కూడా చాలా వరకు రైతులు విక్రయించుకున్నారు. ప్రభుత్వ బోనస్‌కు ఆశపడకుండానే అధికశాతం రైతులు వ్యాపారులకు అమ్ముకున్నారు. అయితే, ప్రభుత్వం ఇచ్చే బోనస్‌కు ఆశించిన రైతులకు ఇప్పటి వరకు జాడే లేకుండా పోయింది. మే నెలలో ధాన్యం అమ్ముకున్న రైతులు బోనస్ కోసం అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. మహబూబ్‌నగర్, నారాయణపేట, వనపర్తి, నాగర్‌కర్నూల్, గద్వాల జిల్లాల వారీగా రైతులకు బోనస్ అందాల్సి ఉన్నది.

- 259 కోట్ల బోనస్ పెండింగ్..

సన్నవడ్లకు క్వింటాకు రూ.500ల బోనస్ ప్రకటించిన ప్రభుత్వం వాటిని అందించడంలో మాట నిలబెట్టుకోవడం లేదు. 5జిల్లాల వారీగా దాదాపు 5.18లక్షల మెట్రిక్ టన్నుల సన్నవడ్లను కొనుగోలు చేశారు. ఈ లెక్కన సన్న ధాన్యానికి సుమారు రూ.259కోట్ల బోనస్ డబ్బులను అందుకోవాల్సిన రైతులున్నారు. వానకాలం సీజన్‌లో ఆలస్యంగా బోనస్ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం యాసంగి సీజన్‌లోనూ చుక్కలు చూపెడుతుందన్న విమర్శలు వెలువెత్తుతున్నాయి.

ఇదిలా ఉండగా, ధాన్యం అమ్ముకున్న రైతులు ఒక్కొక్కరు ఒక్కొక్క కష్టాన్ని, నష్టాన్ని అనుభవించారు. ఈసీజన్‌లో పడినంత ఇబ్బంది గతంలో ఎప్పుడూ చూడలేదని స్వయంగా రైతులే తమ అనుభవాలను వెల్లడించారు. తూకాల సమస్య, లారీలు లేవని, ధాన్యం సరిగా లేదన్న సాకులతో రైతులకు ముచ్చెమటలు పట్టించారన్న ఆవేదన అన్నదాతల్లో ఉన్నది. ఇన్ని కష్టాలు అనుభవించినా చివరకు బోనస్ డబ్బులు ఇచ్చి సంతోషపెడతారనుకుంటే అది కూడా నిరాశ, నిస్పృహలకు లోను చేస్తుందన్న ప్రచారం ఉన్నది.

- మురిపించి మరిచిండ్రు..

బోనస్ అని ఆశపెట్టి రెండు నెలలు గడచినా బోనస్ ఇస్తలేరు. ఎప్పుడు వస్తుందో అధికారులను అడిగితే చెప్తలేరు. నేను 125 క్వింటాళ్ల సన్నరకం ధాన్యం అమ్ముకున్నా. మా సమిష్టి కుటుంబం మొత్తం 308 క్వింటాళ్లు అమ్ముకున్నాం. రూ.లక్షా 54వేలు వస్తాయని ఎదురు చూస్తూనే ఉన్నాం.

%-% జమ్ముల బాల్‌రెడ్డి, రైతు, ఏదుల

- నాలుగు నెలలవుతున్నది..

నేను వడ్లు అమ్మి నాలుగు నెలలైంది. సన్నరకం వడ్లు 234 క్వింటాళ్లు అమ్ముకున్నా. బోనస్ కోసం అధికారులను అడిగితే మాకు తెలియదంటున్నారు. రూ.లక్షా 17వేల బోనస్ డబ్బులు రావాలి. ఏప్రిల్ 12న అమ్మితే ఇప్పటి వరకు బోనస్ మాటే లేదు.

%-% కురుమన్న, రైతు, దంతనూరు, మదనాపురం మండలం

- ప్రభుత్వం నిధులు విడుదల చేసినప్పుడే బోనస్..

యాసంగిలో రావాల్సిన సన్నరకం వడ్ల బోనస్ డబ్బులు ఆగస్టులో విడుదల చేస్తారని సమాచారం ఉన్నది. రైతులకు కొంత ఆలస్యమైంది. ప్రభుత్వం నిధులు విడుదల చేసినప్పుడే బోనస్ డబ్బులు అందుతాయి. ఈ నెలలో తప్పనిసరి వచ్చే అవకాశం ఉన్నది.

%-% జగన్‌మోహన్, డీఎం, జిల్లా పౌరసరఫరాల శాఖ, వనపర్తి

## దేశ సమగ్రతను, ఆర్థిక రంగాన్ని కాపాడాలి : తమ్మినేని వీరభద్రం

సత్యమేవ జయతే - నల్గొండ నల్గొండ : దేశ సమగ్రతను, ఆర్థిక రంగాన్ని కాపాడాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం కోరారు. సోమవారం నల్గొండ జిల్లా కేంద్రంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి తో కలిసి విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. మోదీ ప్రభుత్వం తమకు ఓటు వేయని ముస్లిం, మైనార్టీల పౌరుసత్వాలను రద్దు చేసేందుకు దొడ్డి దారిన ఓట్ల తొలగింపు కార్యక్రమం చేపట్టారని విమర్శించారు. బీహార్‌లో ఎన్నికలవేళ 65 లక్షల ఓట్లను తొలగించారని తెలిపారు. త్వరలో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో ఈ ఓట్ల తొలగింపు పక్రియ చేపట్టనున్నారని చెప్పారు.

ముఖ్యంగా తమకు ఓటు వేయని ముస్లింలు, క్రిస్టియన్లను పౌరసత్వం పేరుతో ఓట్లను తొలగించి రాజకీయంగా లబ్ధి పొందాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. పౌర సత్వానికి ఆధార్, ఇతర ధ్రువీకరణ పత్రాలకు అర్హత లేదని కేవలం తాత ముత్తాతల జన ధ్రువీకరణ పత్రాలు ద్వారానే నిరూపించుకోవాలని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. దేశాన్ని మత ప్రాతిపదికన విభజించే కుట్ర మోదీ ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు. ఆపరేషన్ సింధూరం విషయంలో మోదీ ప్రభుత్వం అనేక అబద్ధాలు చెప్పిందని, ఆ విషయం ట్రంప్ నేరుగా చెబుతున్న ప్రధాని మోదీ నోరు ఎందుకు మెదపడం లేదనీ ప్రశ్నించారు.

మన శత్రువైన పాకిస్తాన్ సైనాధికారి మునీర్ ను ట్రంప్ పిలిచి విందు ఇవ్వడం మన దేశాన్నీ అవమానకరించినట్లే నన్నారు. ట్రంప్ ఇతర దేశాలకు సుంకాలు 15 శాతం వేస్తే మన దేశంపై వస్తువుల ఉత్పత్తిపై 25% సుంకాలు విధిస్తున్నాడని విమర్శించారు. ట్రంప్ చేస్తున్న వ్యాఖ్యలను ఖండించాల్సిన ధైర్యం మోదీకి లేదన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలన కాలయాపనతో సాగుతుందని విమర్శించారు. ఎన్నికల సమయంలో రాష్ట్రానికి అప్పులు ఉన్నాయని విషయం రేవంత్ రెడ్డికి తెలుసని ఆయన ఆచరణకు అమలు కాని హామీలు ఇచ్చి కాలయపన చేయడం సరైనది కాదన్నారు. వాగ్దానాల అమలు కోసం క్షేత్రస్థాయిలో ప్రజా ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు.

# ఊపిరి ఆగితే ఎలా?

**- ములుగు దవాఖానలో ప్రాణవాయువు కరువు**

**- మూతపడిన లిక్విడ్ ఆక్సిజన్ ప్లాంట్.. పనిచేయని సెంట్రల్ సిస్టమ్**

**- కాన్సన్‌ట్రేటర్లు సైతం మూలకు పడిన వైనం**

**- ఆక్సిజన్ లేక వరంగల్‌కు రెఫర్ చేస్తున్న వైద్యులు**

**- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న రోగులు, ప్రజలు**



సత్యమేవ జయతే - ములుగు ములుగు : ప్రజారోగ్యానికి పెద్ద పీట వేసిన గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం దవాఖానల్లో సకల సౌకర్యాలు కల్పించింది. పేద రోగులకు కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా అందించింది. ప్రస్తుత కాంగ్రెస్ సర్కారు హయాంలో అంతా రివర్స్ అయ్యింది. ఆస్పత్రుల నిర్వహణకు నిధులు ఇవ్వకపోవడంతో అత్యాధునిక పరికరాలు పనిచేయకుండా పోయాయి. రోగ నిర్ధారణ పరీక్షలు సైతం నిలిచిపోయాయి. ఆఖరికి రోగులకు ప్రాణవాయువుగా నిలిచే ఆక్సిజన్ ప్లాంట్లు సైతం మూతపడ్డాయి. దీంతో అత్యవసర వైద్యం కోసం వచ్చే రోగుల ప్రాణాలు గాలిలో దీపాలవుతున్నాయి. ఈ సమస్య ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో తీవ్రంగా ఉండడంతో వైద్యులు వరంగల్‌కు రెఫర్ చేస్తూ రోగులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు.

ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో రోగులకు అత్యవసరమైన ఆక్సిజన్ కరువైంది. రోడ్డు ప్రమాదాలు, గుండెపోటు, పాముకాటు, శ్వాసకోశ తదితర ప్రాణాంతక వ్యాధులతో వచ్చే వారికి ఇదే ప్రాణవాయువుగా ఉంటుంది. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం కరోనా సమయం (2021)లో ఈ దవాఖానలో రూ. 60 లక్షలతో లిక్విడ్ ఆక్సిజన్ ప్లాంట్‌ను నిర్మించింది. సెంట్రల్ ఆక్సిజన్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసి ఐసీయూ, ఆపరేషన్ థియేటర్లు, వార్డుల్లోని రోగుల బెడ్‌ల వద్దకు పైపుల ద్వారా నేరుగా చేరుకునేలా ఏర్పాట్లు చేసింది. ఏడాది పాటు ఈ ప్లాంట్ ద్వారా ఆక్సిజన్ ఉత్పత్తి జరిగి రోగులకు సేవలందాయి. తదనంతరం నిర్వహణ సరిగాలేక మరమ్మతుకు గురైంది. రెండేళ్లుగా బల్క్ సిలిండర్ల ద్వారా సెంట్రల్ సిస్టమ్ నుంచి రోగులకు ఆక్సిజన్ అందించారు. ప్రస్తుతం సెంట్రల్ ఆక్సిజన్ సిస్టమ్ కూడా మరమ్మతుకు గురికావడంతో ఆరు నెలలుగా రోగులకు ఆక్సిజన్ అందడం లేదు. అలాగే కరోనా సమయంలో దాతలు విరాళంగా ఇచ్చిన ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్లను సరైన రీతిలో వినియోగించుకోకపోవడంతో అవి కూడా మూలనపడ్డాయి. దీంతో అత్యవసర వైద్యం కోసం వచ్చే రోగులు ఇబ్బందులు పడుతున్నారు.

- చిన్న కారణం చూపి వరంగల్‌కు..

ములుగు ప్రభుత్వ దవాఖాన వైద్య విధాన పరిషత్ నుంచి మెడికల్ ఎడ్యుకేషన్‌కు ములుగు దవాఖాన బదిలీ అయినప్పటి నుంచి వైద్యులు రోగులకు సరైన వైద్య సేవలందడం లేదు. చిన్న కారణంతోపాటు ఆక్సిజన్ కొరత ఉందని రోగులకు వైద్యం అందించకుండా వరంగల్‌కు రెఫర్ చేస్తున్నారు. ఇందుకు ఉదాహరణగా ములుగు జిల్లా కేంద్రంలో ఉంటున్న సీఆర్పీఎఫ్ జవాన్ కుమారుడి ఘటన నిలుస్తున్నది. గత శుక్రవారం ఉదయం 6.30 గంటలకు ఐదేళ్ల బాలుడు రాత్రి నుంచి శ్వాస అందక ఇబ్బంది పడుతున్నాడని తల్లితోపాటు అమ్మమ్మ ప్రభుత్వ దవాఖానకు తీసుకొచ్చారు. పరీక్షించిన డ్యూటీ డాక్టర్ బాలుడికి ఆక్సిజన్ పెట్టాల్సిన అవసరం ఉందని, ఇక్కడ ఆ సౌకర్యం లేదని, వరంగల్ ఎంజీ ఎం ఆస్పత్రికి తీసుకెళ్లాలని సూచించారు. తన భర్త డ్యూటీపై భద్రాచలం వెళ్లాడని, చికిత్స అందించాలని బాలుడి తల్లి 8.30 గంటల వరకు ప్రాధేయ పడినట్లు తెలిసింది. పరిస్థితి విషమంగా మారుతుండడంతో 108లో ఎంజీఎంకు తరలించగా ప్రస్తుతం బాలుడు అక్కడ చికిత్స పొందుతున్నారు. ఈ పరిస్థితి ప్రతిరోజూ ఉంటుండడంతో రోగులు, వారి అటెండెంట్లు వైద్యులు, ప్రభుత్వం తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

- రిస్క్ చేయలేకపోతున్నాం

నేను ఇటీవలె బాధ్యతలు చేపట్టాను. దవాఖానలో ఒక్కొక్కటిగా సమస్యలను పరిష్కరించుకుంటూ వస్తున్నాను. రోగులకు కావాల్సిన సదుపాయాలు లేక, వారి ప్రాణాలను రిస్క్‌లో పెట్టలేక ఎంజీఎం ఆస్పత్రికి రెఫర్ చేస్తున్నాం. రెండేళ్ల నుంచి ఆక్సిజన్ ప్లాంట్ మూతపడి ఉంది. సెంట్రల్ ఆక్సిజన్ పైప్‌లైన్ కూడా మరమ్మతుకు గురైంది. ప్రస్తుతం రోగులకు బీ టైప్ సిలిండర్ల ద్వారా ఆక్సిజన్ అందిస్తున్నాం. ఇక్కడి సమస్యలపై ప్రభుత్వానికి నివేదించాం. నిధులు మంజూరైన తర్వాత వాటిని పరిష్కరిస్తాం.

%-% డాక్టర్ చంద్రశేఖర్, దవాఖాన సూపరింటెండెంట్

## సాగు నీరందించాలని తిప్పర్తి, మాడ్గులపల్లి మండలాల రైతుల ఆందోళన



సత్యమేవ జయతే - నల్గొండ నల్గొండ : ఏఎంఆర్‌పీ డీ39, డీ40 కాల్వల ద్వారా తమ భూములకు సాగు నీరు అందించాలని డిమాండ్ చేస్తూ నల్లగొండ జిల్లా తిప్పర్తి, మాడ్గులపల్లి మండలాల రైతులు సోమవారం ఆందోళన చేపట్టారు. నీటి పారుదల శాఖ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఈఈకి, కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ ఇలా త్రిపాఠికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లు పోరాటం చేసి సాధించుకున్న ఈ ప్రాంత ప్రజలకు ఏఎంఆర్పీ కాల్వ ద్వారా నీళ్లు అందించకుండా ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. ఓవైపు బ్రాహ్మణ వెల్లంల, అయిటిపాముల కాల్వలకు పూర్తిస్థాయిలో నిరంధిస్తూ తిప్పర్తి, మాడ్గులపల్లి ప్రాంత మండలాల రైతుల పట్ల పక్షపాతం వహించడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. వారబంది అమలు చేస్తున్నామంటూ.. అధికారులు పూర్తిస్థాయిలో తిప్పర్తి, మాడ్గులపల్లి మండలాలకు వచ్చే కాల్వలకు నీరు వదలడం లేదన్నారు. అయిటిపాముల బ్లాక్ వెళ్లే షెటర్లు కొంతమంది దుండగులు ధ్వంసం చేసినా అధికారులు వాటిని రిపేర్ చేయించకుండా తాత్సర్యం చేస్తున్నట్లు చెప్పారు. తిప్పర్తి, మాడ్గులపల్లి మండలాలకు సాగునీరు అందక, చెరువులు, కుంటల్లో నీరు లేక భూగర్భ జలాలు పడిపోయాయని, బోర్లు పోయక పొలాలు ఎండిపోయే స్థితికి వచ్చిందని ఆందోళన వ్యక్తం చేశారు.

- రైతుల గోస పట్టని మంత్రి వెంకట్‌రెడ్డి

తిప్పర్తి మండలం తనకు గుండెకాయ లాంటిదని చెప్పే స్థానిక ఎమ్మెల్యే, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి ఈ ప్రాంత రైతుల గోస కనపడట్లేదా లేక వినిపించడం లేదా అని తీవ్రంగా విమర్శించారు. మంత్రి నిర్లక్ష్యం వల్ల వందల టీఎంసీలు సాగర్ నుండి సముద్రం పాలవుతున్నా, అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుండి పూర్తిస్థాయిలో పానగల్ ఉదయ సముద్రానికి నీరు అందించడం లేదని మండిపడ్డారు. అధికారులు అక్కంపల్లి బాలెన్సింగ్ రిజర్వాయర్ నుండి నీటి విడుదలకు సంబంధించి తప్పుడు లెక్కలు చెబుతున్నారని, మంత్రికి ఏమాత్రం అవగాహన లేకుండా ప్రవర్తిస్తున్నారని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇప్పటికైనా అధికారులు, డీ39-డీ40 కాల్వల ద్వారా చివరి భూముల వరకు పూర్తిస్థాయిలో నీరంధించి, చెరువు, కుంటలను నింపాలని డిమాండ్ చేశారు.

ఈ ధర్నాలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు కందుల లక్ష్మయ్య, ముకిరాల కృష్ణ, గుండెబోయిన రామచంద్రు, గుండెబోయిన నాగరాజు, దేవిరెడ్డి లింగారెడ్డి, బొల్లెద్దు వెంకన్న, అంతటి చెన్నకేశవులు, చింతకుంట దయాకర్‌రెడ్డి, కె. సురేందర్ రెడ్డి, చెదురుపల్లి జనార్ధన్, చిన్నగోని వెంకన్న, రొట్టెల జానయ్య, జక్కలి రవి, కట్ట బిట్టుతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## పండుగ సాయన్న జయంతిని అధికారికంగా నిర్వహించాలి



సత్యమేవ జయతే - నల్గొండ నల్గొండ : బహుజన వీరుడు పండుగ సాయన్న జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని తెలంగాణ మహాసభ జిల్లా అధ్యక్షుడు పిట్టల అశోక్ అన్నారు. ఆగస్టు 8వ తేదీన పండుగ సాయన్న జయంతిని పురస్కరించుకుని ముదిరాజ్ సంఘం బీబీనగర్ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం సాగించిన బహుజన వీరుడు పండుగ సాయన్న జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పండుగ సాయన్న కేవలం భౌతిక దోపిడీకి వ్యతిరేకంగా మాత్రమే కాకుండా, సామాజిక న్యాయం కోసం, రాజ్యాధికారంలో బీసీలకు న్యాయమైన వాటా కోసం పోరాటం సాగించినట్లు తెలిపారు. సాయన్న వారసత్వాన్ని కేవలం జయంతి నాడు గౌరవించడంలో కాదు ఆయన కలలను నిజం చేసే దిశగా బీసీలు, బహుజనులు రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలన్నారు. బీసీలు తమ సామాజిక, రాజకీయ, ఆర్థిక హక్కుల కోసం సంఘటితమవాలని, రాజకీయ తలంపుల కోసం కాకుండా, సామాజిక న్యాయ సాధన కోసం పండుగ సాయన్న జయంతిని ఆగస్ట్ 8న గ్రామ గ్రామాన ఘనంగా జరుపుకోవాలనీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కనకబోయిన గోపాల్, కొర్ని పాండు, ఆరుముల్ల జహంగీర్, బోయిన కృష్ణ, సార నరసింహ, గుండెగల్ల అశోక్, ఎర్రోళ్ల బాలరాజు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరుచుకోవాలి - కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్



సత్యమేవ జయతే - నల్గొండ నల్గొండ : విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకుని, సాధించే దిశగా కృషి చేయాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం పెన్‌పహాడ్ జడ్పీహెచ్ఎస్, కేజీబీవీ, తాసీల్దార్ కార్యాలయాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ తెలుగు మీడియం పదో తరగతి బయో సైన్స్ క్లాస్‌ని విద్యార్థులతో కలిసి విన్నారు. అలాగే ఇంగ్లిష్ మీడియంలో పదో తరగతి విద్యార్థులను ఇంగ్లిష్ సబ్జెక్టు పై పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. తదుపరి ఉపాధ్యాయులతో సమావేశమై బోధనాభ్యసనాల తీరుపై సమీక్షించారు. అనంతరం కేజీబీవీని సందర్శించి, విద్యా బోధన, భోజనం సౌకర్యం, ఇతర సమస్యలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వంటగదిలోని కూరగాయలు, ఆయిల్, పప్పును పరిశీలించారు. తాజా కూరగాయలతో పాటు నాణ్యమైన సరుకులను మాత్రమే వంటకి ఉపయోగించాలని నిర్వహాకులకు సూచించారు.తదుపరి తాసీల్దార్ కార్యాలయంలో భూ భారతి అర్జీలపై అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. అధికారుల బృందాలు గ్రామాల వారీగా క్షేత్రస్థాయిలో పరిశీలించి భూ సమస్యలను వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా తాసీల్దార్ లాలూ నాయక్ స్పందిస్తూ.. భూ భారతి రెవెన్యూ సదస్సుల ద్వారా 2,953 అర్జీలు వచ్చాయని, 925 అర్జీలకి నోటీసులు జారీ చేయటం జరిగిందని, 10 అర్జీలను పరిష్కరించటం జరిగిందని, మిగిలినవి వివిధ దశల్లో పురోగతిలో ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఎంఈఓ రవికుమార్, ఆర్ ఐ రంజిత్ రెడ్డి, కేజీబీవీ ఎస్ఓ ఆసియా జబ్బీన్, పీఈటీ జానకమ్మ, ఉపాధ్యాయులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానిక సమస్యలపై ప్రజా ఉద్యమాలు : తమ్మినేని వీరభద్రం



సత్యమేవ జయతే - నల్గొండ నల్గొండ : స్థానిక సమస్యలపై ప్రజా ఉద్యమాలు నిర్వహించనున్నట్లు సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు తమ్మినేని వీరభద్రం తెలిపారు. సోమవారం నల్లగొండ పట్టణంలోని అలకాపురి కాలనీలో గల కోటిరెడ్డి ఫంక్షన్ హాల్‌లో సీపీఎం జిల్లా విస్తృత సమావేశం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి హాజరైన తమ్మినేని ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆగస్టు, సెప్టెంబర్ నెలలో గ్రామస్థాయిలో ప్రజా సమస్యలను అధ్యయనం చేసి వాటి పరిష్కారం కోసం క్షేత్రస్థాయిలో ఉద్యమాలు చేయాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ నెల 6 నుంచి 15 వరకు సమస్యలపై సర్వేలు, అధ్యయన బృందాలతో పర్యటన చేయాలన్నారు. ఈ నెల 10 నుంచి 20వ తేదీ వరకు సంతకాల సేకరణ, 20 నుంచి 30వ తేదీ వరకు సమస్యలపై అధికారులకు వినతి పత్రాలు, గ్రామ పంచాయతీల వద్ద ధర్నాలు నిర్వహించాలన్నారు. సెప్టెంబర్ 1న తాసీల్దార్ కార్యాలయాల ముందు ధర్నాలు, ముట్టడిలు నిర్వహించాలన్నారు.

- స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ కార్యకర్తలు సిద్ధం కావాలని సూచించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 11 ఏండ్లుగా ప్రజా సమస్యలను పరిష్కరించకుండా, భావోద్వేగాలను రెచ్చగొడుతూ విధ్వంసకర పాలన చేస్తుందని దుయ్యబట్టారు. దేశ పరువు దిగజారే విధంగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యవహరిస్తున్నా ఆ వ్యాఖ్యలను తిప్పికొట్టేందుకు ప్రధాని మోదీ నోరు ఎందుకు మెదపడం లేదో చెప్పాలన్నారు.

- ప్రజల దృష్టి మళ్లేలా కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలు

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా, కాళేశ్వరం, బనకచర్ల పేరిట ప్రజల దృష్టి మళ్లిస్తుందని దుయ్యబట్టారు. ఆచరణ సాధ్యం కానీ హామీలు ఇచ్చి ఇప్పుడు నిధుల కొరత పేరిట తప్పించుకోవడాన్ని ఆయన తీవ్రంగా నిరసించారు. ఇచ్చిన వాగ్దానాలు అమలు చేసేంత వరకు గ్రామ స్థాయిలో ప్రజలను చైతన్య పరిచి ఉద్యమాలు చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

- యూరియా కొరత లేకుండా చూడాలి : జూలకంటి రంగారెడ్డి

సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం వానకాల సీజన్ కొనసాగుతుందని, పెండింగ్‌లో ఉన్న రైతుబంధు, రైతు భరోసాను వెంటనే విడుదల చేయాలన్నారు. రైతులకు యూరియా కొరత రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పార్టీ నిర్ణయించిన కర్తవ్యాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని దానికోసం కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ప్రజా సమస్యలపై బలమైన పోరాటాలు చేసి పార్టీ బలోపేతానికి పాటుపడాలన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ.. భవిష్యత్‌లో పార్టీ తీసుకునే కర్తవ్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, నారి ఐలయ్య, డబ్బికార్ మల్లేశ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున, కందాల ప్రమీల, బండ శ్రీశైలం, చినపాక లక్ష్మీనారాయణ, సయ్యద్ హాసం, వీరేపల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# దంచికొట్టిన వాన.. హైదరాబాద్‌లో భారీగా ట్రాఫిక్ జామ్



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : హైదరాబాద్‌లో సోమవారం సాయంత్రం నుంచి దాదాపు గంట నుంచి గంటన్నర పాటు భారీ వర్షం కురిసింది. పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షపాతం నమోదైంది. అత్యధికంగా షేక్‌పేటలో 12.4 సెంటీమీటర్ల అతిభారీ వర్షం కురిసింది. గంటపాటు కురిసిన వర్షానికే రోడ్లన్నీ జలమయమయ్యాయి. లోతట్టు ప్రాంతాల్లోకి వరద నీరు పోటెత్తింది. పలుచోట్ల రోడ్లు నదులను తలపించాయి. పంజాగుట్ట, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిలింనగర్, మాదాపూర్, కొండాపూర్, గచ్చిబౌలి, ఖైరతాబాద్, అమీర్‌పేట్, ఎర్రగడ్డ, మూసాపేట, బోరుబండ, యూసఫ్‌గూడ, సనత్ నగర్, అబిడ్స్, ఆర్టీసీ క్రాస్ రోడ్స్, నారాయణగూడ, సికింద్రాబాద్, పఠాన్ చెరువు, రహమత్‌నగర్, కూకట్‌పల్లి, దుర్గం చెరువు, మణికొండ, దిల్‌సుఖ్‌నగర్‌తో పాటు నగరవ్యాప్తంగా వర్షం కురిసింది. వర్షం మొదలైన కొద్దిసేపటి నుంచి మాదాపూర్, గచ్చిబౌలి, ఐటీ హబ్ శిల్పారామం, అమీర్‌పేట, కూకట్‌పల్లి ప్రాంతాల్లో ట్రాఫిక్ స్తంభించింది. ఐకియా సెంటర్, ఏఎంబీ, ఇనార్బిట్ మాల్, కొండాపూర్‌లోనూ ట్రాఫిక్ నిలిచిపోయింది. వాహనాలు ఏమాత్రం ముందుకు కాదలడం లేదు. దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి నుంచి ఐకియా వరకు ట్రాఫిక్ స్తంభించింది. కొత్తగూడ, గచ్చిబౌలి, రాయదుర్గ్, హైటెక్ సిటీతో పాటు సెక్రటేరియట్ ప్రాంతాల్లో ట్రాఫిక్ నిలిచిపోయింది. అవుటర్‌రింగ్ రోరడ్ నుంచి శిల్పా లేఅవుట్, కొండాపూర్ కొత్త బ్రిడ్జి వరకు ట్రాఫిక్ నిలిచిపోయింది. అమీర్‌పేట, మైత్రివనం, పంజాగుట్ట, గ్రీన్‌పార్క్, బేగంపేట, బంజారాహిల్స్-12, మాసబ్ ట్యాంక్, మెహిదీపట్నం, నానల్, లక్డీకపూల్, సచివాలయం, దాదాపు రెండు గంటలకుపైగా ట్రాఫిక్ స్తంభించడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. భారీగా ట్రాఫిక్ స్తంభించడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మరోవైపు పలు ప్రాంతాల్లో రోడ్లపై మోకాల్లోతు వరకు వరద నీరు నిలిచింది. వరద నీటిని పోలీసులు, హైడ్రా, జీహెచ్‌ఎంసీ సిబ్బంది తొలగిస్తున్నారు. భారీగా ట్రాఫిక్ కావడంతో కంట్రోల్ చేయడం పోలీసులకు ఇబ్బందికరంగా మారింది.

## ఎంపీ మల్లు రవికి వ్యతిరేకంగా కొల్లాపూర్‌లో కాంగ్రెస్ శ్రేణుల రాస్తారోకో



సత్యమేవ జయతే - కొల్లాపూర్ కొల్లాపూర్ : నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు, కాంగ్రెస్ ఎంపీ మల్లు రవికి వ్యతిరేకంగా ఆ పార్టీ శ్రేణులు రాస్తారోకో చేశాయి. పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలోని ఎన్‌హెచ్ 167 రహదారిపై సోమవారం కాంగ్రెస్ పార్టీ నేతలు, మాదాసి కురువ సంఘం నాయకులు భారీ రాస్తారోకో నిర్వహించారు. పెద్దకొత్తపల్లి కాంగ్రెస్ నాయకుడు దండు నరసింహపట్ల మల్లు రవి అనుచితంగా ప్రవర్తించారని, ఆయన దండు నరసింహకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గో బ్యాక్ మల్లు రవి, మల్లు రవి డౌన్ డౌన్, స్థానికేతర పాలన వద్దు సోదరా అంటూ నినాదాలతో హోరెత్తించారు.

దాంతో జాతీయ రహదారిపై వాహనాలు భారీ ఎత్తున నిలిచిపోయాయి. ప్రయాణికులు, చిరు వ్యాపారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఉదయం 10:30 గంటల నుంచి దాదాపు రెండు గంటలకుపైగా రాస్తారోకో చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు, సింగిల్ విండో డైరెక్టర్, మాదాసి కురువ సంఘం జిల్లా నాయకుడు దండు చంద్రయ్య, కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపీటీసీ మాధవి భర్త అశోక్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ శశిరేఖ భర్త, కాంగ్రెస్ పార్టీ నాయకులు శివకుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎంపీటీసీ ఆది ధర్మేందర్‌లతోపాటు కాంగ్రెస్ నాయకులు నాగరాజు, ఈశ్వర్, ఎల్లయ్య, సుల్తాన్ తదితరులు క్రియాశీలక పాత్ర పోషించారు.

కాగా, ఈ నెల 2న కొల్లాపూర్ నియోజవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసేందుకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వచ్చారు. ఆ సందర్భంగా కొల్లాపూర్ పట్టణంలో బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఆ సభలో ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ.. పార్లమెంటు పరిధిలోని కొల్లాపూర్ నియోజక వర్గంలో తాను చేసిన అభివృద్ధి గురించి చెప్పారు. ఆ సమయంలో మంత్రి జూపల్లి వర్గీయులు మల్లు రవి ప్రసంగానికి అడ్డుతగిలారు. ప్రసంగాన్ని అడ్డుకున్న సమయంలో జూపల్లి.. దండు నరసింహను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేశాడని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు. అందుకు మల్లు రవి క్షమాపణ చెప్పాలని అంటున్నారు.

రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ అధ్యక్షుడైన మల్లురవిపైనే కాంగ్రెస్ నాయకులు తిరుగుబాటు చేయడం ఆ పార్టీలో అంతర్గత విభేదాలకు నిదర్శనంగా చెప్పవచ్చు.

## మహిళలకు చుక్కలు చూపిస్తున్న బంగారం ధరలు.. ఇప్పట్లో తగ్గేటట్లులేదుగా..

తాజాగా ఆగస్ట్ 5వ తేదీన దేశీయంగా బంగారం ధరలు స్వల్పంగా పెరిగాయి. తులం ధర 1 లక్ష 1410 రూపాయలు ఉంది. ఈ ధరలు ఉదయం 6 గంటలకు నమోదైనవి మాత్రమే. రోజులో పెరగవచ్చు.. తగ్గవచ్చు.. లేదా స్థిరంగా కొనసాగవచ్చు..

%బంగారం ధరలు మహిళలకు చుక్కలు చూపిస్తున్నాయి. తులం ధర కొందామంటే చేతిలో లక్ష రూపాయలు పెట్టుకోవాల్సిందే. ఒక రోజు స్వల్పంగా తగ్గితే మరో రోజు అంతకు రెట్టింపు పెరిగిపోతోంది. తాజాగా ఆగస్ట్ 5వ తేదీన దేశీయంగా బంగారం ధరలు స్వల్పంగా పెరిగాయి. తులం ధర 1 లక్ష 1410 రూపాయలు ఉంది. ఈ ధరలు ఉదయం 6 గంటలకు నమోదైనవి మాత్రమే. రోజులో పెరగవచ్చు.. తగ్గవచ్చు.. లేదా స్థిరంగా కొనసాగవచ్చు.

: సింగిల్ ఛార్జింగ్‌తో 142కి.మీ మైలేజ్.. ధర కేవలం రూ.45,000 మాత్రమే.. రికార్డ్ స్థాయిలో అమ్మకాలు!

ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,01560 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.93,110 ఉంది.

ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,01410 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.92,960 ఉంది.

హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,01410 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.92,960 ఉంది.

విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,01410 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.92,960 ఉంది.

బెంగళూరులో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,01410 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.92,960 ఉంది.

కేరళలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,01410 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.92,960 ఉంది.

కోల్‌కతాలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,01410 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.92,960 ఉంది.

ఇక వెండి ధర కిలో రూ.1,12,900 వద్ద కొనసాగుతోంది.

## ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌ను క్యాంప్ ఆఫీస్‌గా ఎలా మారుస్తారు?

### - మంత్రి కోమటిరెడ్డి తీరుపై నాగం వర్షిత్‌రెడ్డి ఫైర్



సత్యమేవ జయతే - నల్గొండ నల్గొండ : దశాబ్దాలుగా నల్లగొండ పట్టణం నడిబొడ్డులో ఉన్న ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ను మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తన క్యాంప్ ఆఫీసుగా ఎలా మారుస్తారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి ప్రశ్నించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మంత్రులు, రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు వచ్చినప్పుడు సేదతీరే వారని, అలాంటి గెస్ట్ హౌస్ ను క్యాంప్ ఆఫీసుగా మార్చడం వల్ల నల్లగొండకు వచ్చే అతిధులు ఎక్కడ బస చేస్తారన్నారు. క్యాంప్ ఆఫీస్ ప్రారంభ కార్యక్రమాన్ని బీజేపీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. శాంతియుతంగా నిరసన కార్యక్రమాన్ని చేపడితే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుగా వ్యవహరిస్తున్న జిల్లా పోలీస్ యంత్రాంగం అక్రమంగా అరెస్ట్ చేసి వివిధ మండల పోలీస్ స్టేషన్లకు తిప్పిందని ఆరోపించారు.

మంత్రికి ప్రజా సమస్యలు పట్టవని దుయ్యబట్టారు. డ్రామా బ్రదర్స్ ప్రజాదరణ కోల్పోయారని, తమకు సహకరిస్తే ఒక రకంగా సహకరించకపోతే ఇంకోరకంగా మాట్లాడడం కోమటిరెడ్డి బ్రదర్స్ కు ఆది నుండి అలవాటేనని ఎద్దేవ చేశారు. మంత్రిగా పనిచేస్తున్న కోమటిరెడ్డి ఇప్పటివరకు ఒక్క రాత్రి కూడా నియోజకవర్గ కేంద్రంలో బస చేయని విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. నల్లగొండ నియోజకవర్గ అభివృద్ధిపై దమ్ము ధైర్యం ఉంటే కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి బహిరంగ చర్చకు సిద్ధపడాలని సవాల్ విసిరారు.

- ఏ ఒక్క ప్రాజెక్ట్‌ను పూర్తి చేయించలే

మంత్రి హోదాలో జిల్లాలోని ఏ ఒక్క ప్రాజెక్టును కోమటిరెడ్డి పూర్తి చేయించలేకపోయారన్నారు. ఆయనకు రైతుల గోస పట్టడం లేదని, కోమటిరెడ్డికి రైతుల ఉసురు తప్పక తగులుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫసల్ బీమా పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం నేటికీ అమలు చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాదరణ కోల్పోయిందని, త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన అభ్యర్థులు గెలవడం ఖాయం అన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి, బండార్ ప్రసాద్, వీరెల్లి చంద్రశేఖర్, పిల్లి రామరాజు యాదవ్, పోతేపాక సాంబయ్య, లింగస్వామి పాల్గొన్నారు.

## అభివృద్ధిలో అంబర్ పేట పరుగులు

### - ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : అభివృద్ధిలో అంబర్ పేట నియోజకవర్గం పరుగులు పెడుతోందని స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తెలిపారు. ఇందులో భాగంగా నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో ప్రజలకు అంచెలంచలుగా మౌలిక వసతులు కల్పిస్తున్నామని అన్నారు. సోమవారం అంబర్ పేట డివిజన్ లోని పలు ప్రాంతాల్లో స్థానిక కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ తో కలిసి ఎమ్మెల్యే పర్యటించారు. బాపునగర్ లో రూ.24 లక్షల అంచనా వ్యయంతో ఏర్పాటు చేస్తోన్న వరద నీటి పైప్ లైన్ పనులను ఆయన ప్రారంభించారు.

అనంతరం చెన్నారెడ్డి నగర్ నుంచి పాదయాత్ర నిర్వహించి కొత్తగా ఏర్పాటు చేస్తోన్న సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదన్నారు. స్థానికులను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. అక్కడి నుంచి అంబర్ పేట ఎస్టీపీ వద్ద కొత్తగా ఏర్పాటు చేస్తోన్న ముస్లిం స్మశాన వాటిక నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు.

రూ.70 లక్షల అంచనా వ్యయంతో స్మశాన వాటికను మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. ఇందులో భాగంగా స్మశాన వాటికలో ప్రహరీ గోడ ఏర్పాటుతో పాటు సెంట్రల్ లైటింగ్ సిస్టం, మొక్కలు నాటి పచ్చదనం పెంపొందించి ఆహ్లాదకర వాతావరణం నెలకొల్పాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ధికారుకు సూచించారు. ఈ కార్యక్రమాల్లో జీహెచ్‌ఎంసీ అధికారులు శ్రీగంద్, దుర్గ తో పాటు బీఆర్ఎస్ నాయకులు జాఫర్, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

### కార్పొరేట్ శక్తులకు ఆదివాసీ, గిరిజనుల ఖనిజ సంపదను కట్టబెడుతున్న కేంద్రం

సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : దేశంలోని ఆదివాసీ, గిరిజనుల ఖనిజా సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పన్నంగా కేంద్ర ప్రభుత్వం కట్టబెడుతోందని తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.అంజయ్య నాయక్ ఆరోపించారు. సోమవారం హిమాయత్ నగర్‌లో సమాఖ్య రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీలు, గిరిజనుల సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఆరోపించారు.

ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్రం అమాయక ఆదివాసీలను అంతం చేస్తుందని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన హామీలను అమలు చేసి, పెండింగ్‌లో ఉన్న రూ.216 కోట్లు ట్రైకార్ రుణాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 9న జరిగే ప్రపంచ ఆదివాసీ గిరజన దినోత్సవంను ఘనంగా నిర్వహించాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో నేతలు పల్లా నర్సింహరెడ్డి, రమేష్, కుటుంబరావు, ఆర్.శంకర్ నాయక్, స్వరూప నాయక్ పాల్గొన్నారు.

# పీఆర్టీయు టీఎస్ సభ్యత్వ నమోదుకు విశేష స్పందన

**ఉపాధ్యాయుల రక్షణ కవచం పీఆర్టీయు టీఎస్:**

**జిల్లా అధ్యక్షులు మోరెడ్డి బౌద్ధా రెడ్డి.**

శ్రీరంగాపూర్ మండల అధ్యక్షులు వసంతపురం రాజు నేడు శ్రీరంగాపూర్ మండల పరిధిలో పీఆర్టీయు టీఎస్ శ్రీరంగాపూర్ మండల శాఖ అధ్యక్షులు శ్రీ వసంతపురం రాజు, ప్రధాన కార్యదర్శి శ్రీ నాయిని విష్ణువర్ధన్ నాయుడు గార్ల ఆధ్వర్యంలో 2024-25 సంవత్సరానికి గాను సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. సీపీఎస్ రద్దు కై వేలాది మందితో ధర్నా జిల్లా అధ్యక్షులు మోరెడ్డి బౌద్ధా రెడ్డి: ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా అధ్యక్షులు శ్రీ మోరెడ్డి బౌద్ధా రెడ్డి గారు మండల ఉపాధ్యాయులతో ఉపాధ్యాయ సమస్యలపై చర్చించారు. త్వరలో సంఘం ఆధ్వర్యంలో చేబట్టబోయే పలు అంశాలను ఉపాధ్యాయులతో పంచుకున్నారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఒపీయస్ విధానాన్ని తీసుకువస్తామని మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఈ నెలాఖరులోపు సీపీఎస్ విధానాన్ని రద్దు చేయకుంటే సంఘం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1,2025 న వేలాదిమందితో హైదరాబాద్ నడిబొడ్డున ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని ఉద్దేశించి పేర్కొన్నారు. మండల పరిధిలోని ఏ పాఠశాలకు వెళ్ళినా సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఉపాధ్యాయులు బ్రహ్మరథం పట్టారు. సంఘం ఏర్పడిన నాటినుండి ఉపాధ్యాయుల సంక్షేమమే ఏకైక ఎజెండాగా దూసుకెళ్తున్న సంఘం పీఆర్టీయు టీఎస్ ఒక్కటే అని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్రీ రామచంద్రయ్య గారు, శ్రీ శివ శంకర్ యాదవ్ గారు, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ నాగేశ్వర్ రెడ్డి గారు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు శ్రీ జయంత్ రెడ్డి గారు, పెబ్బేరు మండల అధ్యక్షులు శ్రీ దాసరి చిన్న రాములు గారు, ప్రధాన కార్యదర్శి శ్రీ దుర్గా ప్రసాద్ గారు, శ్రీరంగాపూర్ మండల బాధ్యులు శ్రీ నరేష్ గారు, శ్రీ సుధాకర్ గారు, శ్రీ దామోదర్ బాబు గారు, పెబ్బేరు మండలం బాధ్యులు శ్రీ బి.రవి కుమార్ గారు, ప్రాథమిక సభ్యులు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.





# దమ్మపేట మందలపల్లి గ్రామాలలో పర్యటించిన ఎమ్మెల్యే

**నూతనంగా నిర్మించబోయే సీసీ రోడ్ల**

**శంకుస్థాపన**

**హైమాస్ట్ లైట్ల ప్రారంభోత్సవం,**

అశ్వరావుపేట నియోజకవర్గం దమ్మపేట మండల కేంద్రంలో మార్కెట్ యార్డ్ వెనుక బజారులోని సయ్యద్ బాజీ ఇంటి నుండి పందూరి అంజిబాబు ఇంటి వరకు నాయుడు బాబూరావు ఇంటి వద్ద నుండి నంగెడ్ల రాములు ఇంటివరకు నిర్మించనున్న రెండు సిసి రోడ్ల పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు అలానే వివిధ అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న పలు కుటుంబాలను పరామర్శించి మెరుగైన వైద్యం కోసం అవసరం ఉంటే తనను సంప్రదించాలని సూచించారు అనంతరం ఇటీవల పదవ తరగతి పరీక్షా ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరచటమే కాకుండా ట్రిపుల్ ఐటీ బాసర నందు సీటు సాధించిన పట్టణానికి చెందిన షేక్ అబ్దుల్ రెహమాన్ కుమార్తె షేక్ నాసియాను అభినందించి శాలువతో సన్మానించారు భవిష్యత్తులో చదువుల తల్లికి ఎలాంటి అవసరం ఉన్న తనను సంప్రదించాలని సూచించారు అనంతరం మందలపల్లి గ్రామపంచాయతీలో నూతనంగా ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైటులను ప్రారంభించారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు స్థానిక గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## నమ్మదగిన సమాచారంపై

## వాహనాలు తనిఖీ, 45.256 కె జి ల గంజాయి స్వాధీనం

ఇల్లందు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ పి . శ్రీనివాసరెడ్డి తన సిబ్బందితో కలిసి బొజ్జాయిగూడెం పంచాయతీ ఆఫీస్ దగ్గర నమ్మదగిన సమాచారం పై వాహనాలు తనిఖీ చేస్తుండగా, కొత్తగూడెం వైపు నుండి ఇల్లందు వైపుకు ఒక మహీంద్రా %శఖఎ%300 కారు, రిజిస్ట్రేషన్ నెంబర్ %ూ12జుఖ%3236 వెళ్తుండగా ఆపి తనిఖీ చేయగా కారు లో ఉన్న వ్యక్తులను అదుపులోకి తీసుకొని కారు తనిఖీ చేయగ కారు లో నిషేధిత గంజాయి లభించినది. ఇట్టి గంజాయిని హరిబాబు ఏ హరిఓం %తీ/శీ% మహాకాల్, జాల్నా జిల్లా, మహారాష్ట్ర రాష్ట్రం ఆదేశాల మేరకు ఒడెస్సా, అలూరికోట కు చెందినా రాము, తాతారావు వద్ద నుండి మహాకాల్, జాల్నా జిల్లా, మహారాష్ట్ర రాష్ట్రం కు భద్రాచలం, ఇల్లందు మీదగా తరలిస్తుండగా ఇల్లందు మండలం బొజ్జాయిగూడెం గ్రామపంచాయతీ ఆఫీస్ దగ్గర పట్టుకొని వారి వద్ద నుండి 22,62,800/- రూపాయల విలువ చేసే 45.256 కేజీల గంజాయి, 3 మొబైల్ ఫోన్స్ మరియు మహీంద్రా %శఖఎ%300 కారు రిజిస్ట్రేషన్ నెంబర్ %ూ12జుఖ%3236 లను వారి వద్ద నుండి స్వాదినపరచుకోని, పోలీస్ స్టేషన్ కు వచ్చి ఎస్సై. ఎస్ హెచ్ ఓ, టి . సురేష్ కు అప్పజెప్పడం జరిగింది, ఇల్లందు ఎస్ హెచ్ ఓ కేసు నమోద చేసి ముగ్గురు ముద్దాయిలను రిమాండ్ నిమితం పంపనైనది.



అరెస్ట్ చేయబడిన ముద్దాయిలు:
A1. తేజావత్ శంకర్ s/o ముగ్యా,50లంబాడా, ఎలక్ట్రీషియన్, r/o కొట్యా తండా H/o తానంచర్ల, మరిపెడ మండల్, మహబూబాబాద్ జిల్లా%ూ%2. తేజావత్ జంకుw/o వీరన్న,35yrs లంబాడ, కూలి, %తీ/శీ% కోటియా తండా, తానంచర్ల, మరిపెడ మండలం, మహబూబాబాద్ జిల్లాA3. అంగూర్ సంతు s/o భీమ,38బాడ, డ్రైవర్, రాజ్ నాయక్ తండ, సూర్యాపేట జిల్లా.పరారీలో ఉన్నా ముద్దాయిలు: A4. రాము r/o ఆలూరు కోట of ఒడిస్సా రాష్ట్రం
%ూ%5. తాతారావు r/o ఆలూరు కోట ఒడిస్సా రాష్ట్రం
%ూ%6. హరిబాబు ఏ హరి ఓం %తీ/శీ% మహాకల్, జల్నా జిల్లా, మహారాష్ట్ర రాష్ట్రం

స్వాధీనం చేసుకున్న కేసు సొత్తు
1. 22,62,800/- రూపాయలు విలువ. 45.256KGs% గంజాయి
2. 3 మొబైల్స్
3. మహీంద్రా XUV%300 కారు %bearing no. TS12EK3236

## అబయజనేయ స్వామి ఆలయ విగ్రహ పునఃప్రతిష్ఠాపన

తొర్రురు మండలంలోని చెర్లపాలెం గ్రామంలో శ్రీ అబయజనేయ స్వామి వారి ఆలయ విగ్రహ పునఃప్రతిష్ఠాపన మహోత్సవం సోమవారం రోజు శ్రద్ధాభక్తులతో వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రాజరామ్మోహన్ రెడ్డి దంపతులు, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి దంపతులు, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చంద్ర రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు..ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన సభలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ చెర్లపాలెం గ్రామానికి ఈ ఆలయం ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాధాన్యత కలిగి ఉంది. గ్రామస్థుల ఏకాగ్రతతో, సమిష్టి కృషితో పునఃప్రతిష్ఠాపన మహోత్సవం ఘనంగా జరుగుతున్నందుకు హర్షించటం జరుగుతోంది. దేవుడి ఆశీస్సులతో గ్రామానికి శాంతి, సమృద్ధి కలగాలని ఆకాంక్షిస్తున్నాను అని పేర్కొన్నారు..
టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.ఈ ఆలయం మా స్వగ్రామంలో ఉండటం మాకు గర్వకారణం. భక్తుల భక్తిశ్రద్ధలతో ఆలయం పునఃప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా జరగడం ఎంతో ఆనందంగా ఉంది. గ్రామస్తుల ఐక్యతకు ఇది నిదర్శనం" అని తెలిపారు..జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చంద్ర రెడ్డి మాట్లాడుతూ.అంజనేయ స్వామి భక్తులకు ఈ ఆలయం ప్రేరణ స్థలమవుతుంది. ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి సాంప్రదాయ విలువలు, ధార్మిక చైతన్యాన్ని అందిస్తాయి" అని అన్నారు..
వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య విగ్రహ పునఃప్రతిష్ఠాపన కార్యక్రమం సాంప్రదాయబద్ధంగా నిర్వహించబడింది. అనంతరం ప్రత్యేక హోమాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఆలయంలో అన్నదానం నిర్వహించబడింది. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువజన నాయకులు, భక్తజనులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..



## రేషన్ డీలర్లు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య సమన్వయకర్తలు

**నూతన కమిటీఎన్నికల కార్యక్రమంలో**

**మల్లిబాబు యాదవ్, బానోత్ వెంకన్న .**



. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య నిక్కచ్చితమైన సమన్వయకర్తలుగా రేషన్ డీలర్లు చిత్తశుద్ధితో వ్యవహరించాలని, కామేపల్లి మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ డీలర్లను ఉద్దేశించి తెలిపారు. కామేపల్లి మండలం రేషన్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా కొత్త లింగాల క్రాస్ రోడ్ లోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్లో బానోతు నరసింహా నాయక్ అధ్యక్షతన జరిగింది. జిల్లా అధ్యక్షులు భానోత్ వెంకన్న, ప్రధాన కార్యదర్శి షేక్ జానీ మియా, వర్కింగ్ ప్రెసిడెంట్ దొండ దుర్గయ్య సమక్షంలో కామేపల్లి మండల రేషన్ డీలర్ల నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. గౌరవ అధ్యక్షులుగా భూక్యా శంకర్, అధ్యక్షులుగా భూక్యాకుమార్, ప్రధాన కార్యదర్శి కిన్నెర రవి ఎన్నుకోబడ్డారు. తదనంతరం జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రేషన్ డీలర్ల పరిస్థితి దుర్భరంగా ఉండేదని, వచ్చే అంతంత మాత్రం కమిషన్లతో ప్రజలకు ఇచ్చే పంపిణీ కష్టంగా ఉండేదని, కానీ ప్రజా ప్రభుత్వమైన కాంగ్రెస్ ప్రభుత్వంలో అలాంటి పరిస్థితి లేదని, దానికి తోడు గత పది సంవత్సరముల నుండి ఇవ్వని రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఇప్పుడు దాదాపు పది లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు మంజూరు అయ్యాయని, గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్ల అవినీతి వలన కాంగ్రెస్ ప్రభుత్వం లోటు బడ్జెట్లో ఉన్నప్పటికీ ప్రజల సంక్షేమం కొరకు, పేదల ఆర్థిక స్థితి మెరుగు పడటానికి ఇలాంటి సాహసమైన నిర్ణయం తీసుకుందని,ఈ ఘనత కేవలం కాంగ్రెస్ పార్టీకి మాత్రమే దక్కిందని, ఆనాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి మరియు నేడురేవంత్ రెడ్డి ప్రభుత్వం మాత్రమే రేషన్ కార్డులు జారీ చేసిందని తెలిపారు. ఇకపోతే రేషన్ కార్డులు ప్రతి కుటుంబానికి ఒక ఆత్మ గౌరవం లాంటిదని, దీనివలన ఆ కుటుంబానికి ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్మెంట్, ఇందిరమ్మ ఇల్లు, 500 రూపాయలకే గ్యాస్ లాంటి బహుళ ప్రయోజనాలు అందే అవకాశం ఉందని, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన రేషన్ డీలర్ల హామీలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తానని మల్లి బాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులుగా మూడు వినయ్, సహాయ కార్యదర్శిగా కత్తి ప్రవీణ్, కోశాధికారిగా బానోతు నరసింహ నాయక్, కమిటీ సభ్యులుగా అజ్మీర ద్రౌపది అజ్మీర రవీందర్ గా ఎన్నుకోబడ్డారు. తదనంతరం నూతనంగా ఎన్నిక కాబడిన కమిటీని సత్కరించుకున్నారు.

నాటి మున్సిపల్ చైర్మన్ మరియు మున్సిపల్ అధికారులు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి.

## జిల్లా జాయింట్ కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది పి డి ఎస్ యు.



ఇల్లందు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (మెయిన్ రోడ్ హై స్కూల్) స్థలంలో నిర్మించిన షాపుల కిరాయిని పాఠశాలకి ఇవ్వాలని, అదేవిధంగా షాపుల నిర్మాణ ప్రారంభంలో ఇల్లందు మున్సిపల్ అధికారులు మరియు నాటి చైర్మన్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరుతూ ఈరోజు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యూ) ఆధ్వర్యంలో కొత్తగూడెం జిల్లా జాయింట్ కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పి.డి.ఎస్.యూ ప్రధాన కార్యదర్శి జే గణేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వం హరితహారం పేరుతో ప్రభుత్వ పాఠశాల స్థలాలలో మొక్కలు నాటగా, ఇల్లందు పట్టణ నడి ఒడ్డున గల ఎంతో చరిత్ర కల్గిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల (మెయిన్ రోడ్ హై స్కూల్) స్థలాన్ని పట్టణ అభివృద్ధి పేరుతో పాఠశాల స్థలంలో షాపులను నిర్మించారు. షాపుల నిర్మాణ ప్రారంభ దశలో విద్యార్థులు, విద్యార్థి సంఘాలు పాఠశాల స్థలం దుర్వినియోగం అయ్యే ప్రమాదం ఉందని, పాఠశాల స్థలంలో విద్యాశాఖ కాకుండా ఇతర ఏ శాఖలు కూడా ఎలాంటి నిర్మాణాలు చేపట్టారాదు అని పాఠశాల స్థలాన్ని పాఠశాల కోసమే వినియోగించుకోవాలని వినతులు, ఆందోళనలు చేపట్టడం జరిగింది. ఇ విషయమై పాఠశాల పూర్వ విద్యార్థులు కూడా స్పందించి తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ క్రమంలో నాటి మున్సిపల్ చైర్మన్ మరియు అధికారులు పట్టణ అభివృద్ధికి సహకరించాలని ఆ స్థలంలో నిర్మించిన షాపుల ద్వారా వచ్చే కిరాయిని పాఠశాల అభివృద్ధికి కేటాయిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. కానీ షాపులు ప్రారంభమై మూడు సంవత్సరాలు కావస్తున్న నేటికీ అణా పైసా పాఠశాల అభివృద్ధికి కేటాయించలేదు. కొన్ని షాపులు నిరుపయోగంగానే ఉన్నాయి. ఈ సమస్య పరిష్కారం చేయాలని ఇల్లందు మున్సిపల్ కమీషనర్, మండల విద్య శాఖ అధికారులకు కూడ వినతి పత్రం ద్వారా తెలియజేశాం అని కావున తక్షణం మూడు సంవత్సరాల కిరాయితోపాటు ఇకనుంచి ఆ షాపుల కిరాయిలను పాఠశాలకే ఇవ్వాలని కోరూతున్నాట్లు, పాఠశాల అభివృద్ధికి సహకరించాలని కోరుతున్నట్లు లేని పక్షంలో ఆందోళన చేపడుతాం వారు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకుడు వి.విజయ్ డి.అరుణ్ జె.చంటి తదితరులు పాల్గొన్నారు

## వనపర్తి లో హరితహారం కార్యక్రమం కు ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లెల చిన్నారెడ్డి గారురాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు



వనపర్తి లోని ప్రభుత్వ పీజీ కాలేజీ లో నిర్వహించిన హరితహారం కార్యక్రమం కు ముఖ్య అతిధిగా పాల్గొన్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి గారుచిన్నారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం లో 24 శాతం ఉన్న అడవులు, మొక్కలు అటవీ శాఖ లెక్కల ప్రకారం 33% ఉండాలి అని దానిని పెంచే విధంగా రాష్ట్ర ప్రభుత్వం హరితహారం కార్యక్రమం చేపట్టింది అని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్, సిబ్బంది, విద్యార్థులు, కాంగ్రెస్ నాయకులు భాస్కర్, నాగార్జున పాల్గొన్నారు.

## బిసి 42 శాతం రిజర్వేషన్ కై ఢిల్లీ కి బయలుదేరిన వనపర్తి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు





తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం దేశంలోనే మొట్టమొదట కులగణన చేసి అట్టి బిల్లును రాష్ట్ర అసెంబ్లీ ఆమోదం తెలుపగా కేంద్ర ప్రభుత్వాన్ని బీసీ బిల్లును ఆమోదించి షెడ్యూల్ 9 లో చేర్చి చట్టబద్రత కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం కోరగా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తూ కాలం గడుపుతున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ అధినేత మల్లికార్జున్ ఖర్గే, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గారు, రాష్ట్ర తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, తెలంగాణ పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, కేంద్ర ప్రభుత్వాన్ని కి కనువిప్పు కలిగించి బీసీల చిరకాల ఆకాంక్ష నెరవేర్చాలని చలో ఢిల్లీ కార్యక్రమానికి పిలుపునిచ్చారు. చలో ఢిల్లీ కార్యక్రమానికి మద్దతుగా వనపర్తి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి బయలుదేరారు . చలో ఢిల్లీ కార్యక్రమానికి కాంగ్రెస్ శ్రేణులు బయలుదేరిన బస్సు ను రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి గారుజెండా ఊపి ప్రారంభించారు.

శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాములు యాదవ్, పెద్దమందడి మండల అధ్యక్షుడు పెంటన్న యాదవ్, చిన్నంబాయి మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, పెబ్బేరు మండల సీనియర్ నాయకులు సహదేవుడు ముదిరాజ్, మండల అధ్యక్షులు రాముడు యాదవ్, పెబ్బేరు మండల కిసాన్ సెల్ అధ్యక్షులు కురుమూర్తి,శ్రీరంగాపూర్ పట్టణ అధ్యక్షులు గోవింద్, వనపర్తి జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ దేవన్న యాదవ్, వనపర్తి జిల్లా మీడియా కమ్యూనికేషన్ కన్వీనర్ ఎస్ పురుషోత్తం యాదవ్, పెబ్బేరు మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అనిల్, బహుజన రమేష్, సురేష్, దాకేష్ పాల్గొన్నారు

## ఇంటి వద్దనే సుఖ ప్రసవము సేవలు అందించిన అంబులెన్సు సిబ్బంది.



:ఇనుగుర్తి మండలం కోమటిపల్లి గ్రామానికి చెందిన సబిరెడ్డి మాధవి (26)మధ్యాహ్నం పురిటి నొప్పులతో బాధ పడుతుంటే అంబులెన్సు సర్వీస్ కి సమాచారం అందిచారు. కోమటిపల్లికి చేరుకునే సమయానికి మాధవికి పురిటి నొప్పులు ఎక్కువకావటంతో ఈఎంటి అజ్మీర వీరన్న సమయస్ఫూర్తితో ఇంటి వద్దనే డెలివరీ చేయడం జరిగినది. మాధవి ఆడ బిడ్డకు జన్మనిచ్చింది. తల్లి బిడ్డ క్షేమంగా ఉండడంతో ఇద్దరిని మహబూబాబాద్ ఏరియా జనరల్ హాస్పిటల్ కి తరలించడం జరిగింది. సరైన సమయానికి చేరుకుని సర్వీస్ అందించిన ఈఎంటి ఏ. వీరన్న ను మరియు పైలట్ పి.శ్రీనివాస్ ను గ్రామస్తులు అభినందించారు

# జనం పేట గ్రామంలో మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమం



శ్రీరంగాపురం మండలం జానంపేట గ్రామంలో మండల అధ్యక్షుడు నలవోతుల విష్ణువర్ధన్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో ఇంటింటికి బిజెపి ప్రతి ఇంటికి బూత్ అధ్యక్షుడు కార్యక్రమం జానంపేట గ్రామంలో నిర్వహించడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వనపర్తి అసెంబ్లీ ఎన్నికల కన్వీనర్, రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి గారు, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్ గారు, పాల్గొడం జరిగింది, ఈ కార్యక్రమంలో జానంపేట బూత్ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, దేవా చారి, సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి గార్లు పాల్గొని గ్రామంలోని ప్రతి ఇంటికి నరేంద్ర మోడీ గారు కేంద్రం ద్వారా ఇచ్చే నిధులను వివరించడం జరిగింది, ఇప్పటికే కరోనాకాలం నుండి పేదలకు ప్రధానమంత్రి గరీబ్ యోజన పథకం ద్వారా ఉచిత రేషన్ బియ్యం పంపిణీ, ప్రతి గ్రామ పంచాయతీకి గాను ట్రాక్టరు, అలాగే గ్రామ పరిశుభ్రత కార్మికులకు వేతనాలు, పిఎం కిసాన్ నిధులు, వైకుంఠధామాలు, రైతు వేదికలు,, పీఎం విశ్వకర్మ యోజన, అనేక పథకాలు ప్రతి గడపకు చేరవేయడంలో భాగంగా స్థానిక ఎన్నికల దృష్టిలో ఉంచుకొని భారతీయ జనతా పార్టీ ప్రతి గడపకు వెళ్లి కేంద్రం వచ్చే నిధులను వారికి వివరించడం జరిగింది, అలాగే స్థానిక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ నాయకులకు ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించడానికి చేతకాక 42 శాతం బీసీల రిజర్వేషన్ కోసమని కేంద్రంపై అబద్ధపు నిందలు వేస్తూ ఎన్నికలు నిర్వహించడానికి చేతకావడం లేదు అలాగే రెండు విడుదలవారీగా రైతు భరోసా మోసం చేసి రైతు రుణమాఫీ చేశామని దొంగ మాటలు చెప్పడం జరిగింది వీటిని అన్నింటిని ప్రజలు గమనిస్తూ వారు మోసపూరితమైన హామీలకు మోసపోయామని సమాధానాలు చెపుతున్నారు, ఇట్టి కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సిట్టి రాజుల శివ, మండల ఉపాధ్యక్షుడు మల్లేష్ యాదవ్, కిసాన్ మోర్చ మండల అధ్యక్షుడు గోపాల్ యాదవ్, పెబ్బేరు పట్టణ అధ్యక్షులు క్రాంతి కుమార్ నాయుడు, మాజీ అధ్యక్షుడు కంచ ఆంజనేయులు నాయుడు, పెబ్బేరు మండల అధ్యక్షుడు నాగరాజు యాదవ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# భారత్ వికాస్ పరిషత్ మానుకోట శాఖ అధ్యక్షుడిగా ఓబిలిశెట్టి రామకృష్ణ ఎంపిక...






### భారత్ వికాస్ పరిషత్ ఒక కార్యచరణాత్మక దేశభక్తియుత సంస్థ.. యువతలో దేశభక్తి నైతిక విలువలను పెంపొందిస్తోంది తెలంగాణ రాష్ట్ర బీవీపీ ప్రధాన కార్యదర్శి శివరామకృష్ణ

ఆగస్టు 3 ఆదివారం నాడు మానుకోట వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో మానుకోటలో ప్రత్యేక సమావేశం జరిగినట్టు భారత్ వికాస్ పరిషత్ ఓ ప్రకటనలో తెలియజేసింది. 2025-26 సంవత్సరానికి భారత్ వికాస్ పరిషత్ మానుకోట జిల్లా అధ్యక్షులుగా ఒలిశెట్టి రామకృష్ణను ఎంపిక చేసారు ఈ ఎన్నిక ఐదు సూత్రాల పునాదిపై నడుస్తోంది అన్నారు, ప్రజాసేవకు ఈ నూతన కమిటీ బాట అన్నారు, అదేవిధంగా గత సంవత్సరం భారత్ వికాస్ పరిషత్ అధ్యక్షులుగా పని చేసిన కందుల నాగరాజు భారత్ వికాస్ పరిషత్ తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల విభాగనికి కన్వీనర్ గా బాధ్యతలు స్వీకరించారని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బీవీపీ ప్రధాన కార్యదర్శి శ్రీ శివరామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. భారత్ వికాస్ పరిషత్ ఒక కార్య చరణాత్మక దేశభక్తి సంస్థ అన్నారు. ఇది సంపర్క్, సహ యోగ

సంస్కార, సేవ, సమర్పణ అనే ఐదు మూల సూత్రాలపై నడుస్తోంది అన్నారు. సమాజంలోని అన్ని వర్గాలను కలుపుకుంటుంది అన్నారు సామూహిక సహకారంతో సామాజిక మార్పులు సాధిస్తుంది అన్నారు యువతలో దేశభక్తి నైతిక విలువలను నాటుతోంది అన్నారు అవసరమైన వారికి అండగా నిలుస్తోంది అన్నారు స్వ ప్రయోజనాన్ని తెగించి సమాజానికి అంకితం అవుతుందిఅన్నారు, ఈ ఐదు సిద్ధాంతాల ప్రాతిపదికన ఏర్పడిన సంస్థయే భారత్ వికాస్ పరిషత్ అన్నారు. మానుకోట గత శాఖ ఏడాది అద్భుతంగా సేవలందించిందని కొనియాడారు నూతన కమిటీ కూడా గత కమిటీ బాటలో నడుస్తూ దిగ్విజయంగా ముందుకు సాగాలని అన్నారు ఈ కార్యక్రమం లో తెలంగాణ సేవా కన్వీనర్ వివి నాగేందర్, అడ్వకేటు చలపతిరావు శాఖ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ సభ్యులు విశ్వనాథం, పూనం మాల్పాని,భూపాల్ రెడ్డి,జానకిరామ్ వెంకటేష్ లక్ష్మణ్ లక్ష్మీనారాయణ గంగాధర్, ఉపాధ్యాయులు రిటైర్డ్ టీచర్ సంక బద్రి నారాయణ బొడ్ల వెంకటయ్య నారాయణ రిటైర్డ్ ఎంఈఓ నరసింహారెడ్డి సుజాత, లలిత వాసుదేవ్ , పెనుగొండ నలిని తదితరులు సుమారు 120 మందికిపైగా పాల్గొన్నారు,

## గ్రీవెన్స్ లో వినతులను పరిశీలించి పరిష్కరించాలి:: ఇంచార్జి జిల్లా కలెక్టర్ లెనిన్ వత్సల్



గ్రీవెన్స్ లో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో ఇంచార్జి కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో , రెవెన్యు అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్‌తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం మండలం ఓటాయి (రెన్యా తండ) కు చెందిన మాలోత్ సంగీత ఇందిరమ్మ ఇల్లు సర్వే లో తమకు ఇల్లు మంజూరు కాలేదని సర్వే చేయించి తమకు ఇల్లు మంజూరు చేయగలరని కోరారు. నెల్లికుదురు మండలం రావిరాల కు చెందిన గుండె వెంకన్న తను వికాలంగుడనని చార్జింగ్ సైకిల్ ఇప్పించగలరని కోరారు. గార్ల మండలం బాలాజీ తండా లో గల భూమి తనకు పసుపు కుంకుమల కింద ఇతర వ్యక్తుల నుండి కొనుగోలు చేసి ఇచ్చిన భూమిని సాగు చేసుకుంటుండగా కొందరు వ్యక్తులు తమకు తెలియకుండా ఆర్.ఓ.ఎఫ్.ఆర్. పట్టా చేయించుకున్నారని ఇప్పుడు తమను వ్యవసాయం చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని సమస్య పరిష్కరించి న్యాయం చేయాలని ధరావత్ సుశీల కోరారు. గార్ల మండలం బుద్దారం తండ గ్రామానికి చెందిన భూక్య రాందాస్ 2020 సం.లో సీతారామ ప్రాజెక్ట్ కింద తమ భూములు కోల్పోయి ఇంతవరకు డబ్బులు రాలేదని, తమ చుట్టు ప్రక్కల రైతులకు అందరికి డబ్బులు వచ్చాయని తమకు రావాల్సిన డబ్బులను ప్రభుత్వ నుండి ఇప్పించాలని కోరారు. గార్ల మండలం మర్రిగూడానికి చెందిన బానోత్ నవీన్ నాయక్ తమ తండ్రి ఆరోగ్య పరిస్థితి సరిగా లేనపుడు కొందరు వ్యక్తులు తమ తండ్రి పేరున ఉన్న భూమిని అక్రమంగా పట్టా పాసు పుస్తకాన్ని పొందారని అట్టి పాసు పుస్తకాన్ని రద్దు పరచి తమకు న్యాయం చేయాలని అన్నారు. ఈ సందర్భంగా ఈ రోజు నిర్వహించిన గ్రీవెన్స్ లో వివిధ శాఖలకు సంబంధించి (130 ) దరఖాస్తులను సత్వర చర్యలకై సంబందిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో సంబంధిత,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## స్నేహితుల దినోత్సవం సందర్భంగా సహస్ర ఫౌండేషన్‌కు మానవతా గౌరవం

### సహస్ర ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పత్తెపు ప్రవీణ్ కు"విశిష్ట సేవ పురస్కారం

వరంగల్ జిల్లా ధర్మారం గ్రామానికి చెందిన ప్రముఖ సమాజ సేవకుడు, సహస్ర ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పత్తెపు ప్రవీణ్ కు "విశిష్ట సేవ పురస్కారం" లభించింది. ఈ అవార్డును బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ తరపున అందించడం జరిగింది. స్నేహితుల దినోత్సవం సందర్భంగా ఈ ఘనత లభించడం విశేషం. ప్రతి రోజు ఆకలితో బాధపడుతున్న వందల మందికి ఉచితంగా భోజనాన్ని అందిస్తూ...రోడ్డు పైన నిరాధారంగా మరణించిన వృద్ధుల దహన సంస్కారాలను స్వయంగా నిర్వహిస్తూ...పేద కుటుంబాలకు




కూరగాయల పంపిణీ చేస్తూ...మరణించిన పేదల కుటుంబాలకు ఆర్థిక సాయం కల్పిస్తూ...వికలాంగులకు వీల్ చైర్లు అందిస్తూ...ప్రతిభావంతులైన విద్యార్థులకు పురస్కారాలు ప్రదానం చేస్తూ...సహస్ర ఫౌండేషన్ తన సేవల తాలూకు ముద్రను ప్రజల మనస్సుల్లో చెరగని రీతిలో ముద్రించింది. "ఎక్కడో ఓ మూలలో ఒకరి కన్నీరు తుడవాలి" అన్న తపనతో సాగిన ఈ ప్రయాణం నేడు ప్రజల నమ్మకంగా మారింది. ఈ సందర్భంగా పలువురు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచంద్ర, వెలాసిట్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కొండల రెడ్డి, బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు పులి దేవేందర్, సభ్యులు పులి రంజిత్, బోనాల రమేష్, ఇతర ప్రముఖులు

## చల్లసముద్రం పంచాయతీ కేంద్రంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీ.హెచ్.సి)ని ఏర్పాటు చేయాలి

### ప్రగతిశీల యువజన సంఘం - (పి వై ఎల్)ప్రగతిశీల మహిళా సంఘం (పి ఓ డబ్ల్యు)ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం



చల్ల సముద్రం పంచాయతీ కేంద్రంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలనీ కోరుతూ ప్రగతిశీల యువజన సంఘం(పి వై ఎల్), ప్రగతిశీల మహిళా సంఘం (పి ఓ డబ్ల్యు) ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పివైయల్ కొత్తగూడెం డివిజన్ నాయకుడు బి.అనిల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పివైయల్ రాష్ట్ర అధ్యక్షుడు మోకాళ్ళ రమేష్, రాష్ట్ర కమిటీ సభ్యుడు మోతిలాల్, ప్రగతిశీల మహిళా సంఘం(పి ఓ డబ్ల్యు)జిల్లా కార్యదర్శి కల్తి సుభద్ర లు మాట్లాడుతూ ఉమ్మడి చల్లసముద్రం పంచాయితీ పరిధిలో సుమారు 15 వేల జనాభా ఉన్నదని, ప్రస్తుతం ఐదు పంచాయతీలకు ప్రధాన కేంద్రంగా ఉన్నదని, ఇక్కడ నివసించే ప్రజలు ఎక్కువగా ఆదివాసీ గిరిజన ఆర్థికంగా వెనకబడిన వారని, ప్రజలు రోగాలబారిన పడితే వైద్య సేవల కోసం ప్రైవేట్ హాస్పిటల్ కి వెళుతున్నారని, వేల కి వేలు ఖర్చులు చేస్తు అప్పులపాలవుతున్నారని ఆవేదన చెందారు. ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలంటే మహ-బాద్ జిల్లా కేంద్రానికి గాని, ఇల్లందు మండల కేంద్రానికి గాని వెళ్లాల్సి వస్తుందని అన్నారు. మారుమూల పల్లెలనుండి రవాణా సౌకర్యం లేకపోవడంతో అనారోగ్యం పాలైనప్పుడు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అందువల్ల చల్ల సముద్రం పంచాయతీ కేంద్రంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలనీ, ఆదివాసి,గిరిజన ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విషయంపై స్థానిక శాసనసభ్యులు చొరవ చూపాలని కొరారు. ఈ ప్రాంత ప్రజల కోసం పి హెచ్ సి ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వం, వైద్య అధికారులు చర్యలు తీసుకోవాలని లేదంటే దశల వారీ ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్థామని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి మాజీ వార్డు మెంబర్ ఐలు నారాయణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ నాయకుడు రావూరి ఉపేందర్, పి ఓ డబ్ల్యునాయకురాలు ఐలు కంట్లమ్మ,న్యూడెమోక్రసీ చల్ల సముద్రం ఏరియా కార్యదర్శి నరాటి వెంకన్న,ఐలు శ్రీను,గంగారపు కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కొరతతో రైతులు అల్లాడుతున్నారు %-% యూరియా కట్టలు ఇవ్వలేని స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం"




.కొమరారం గ్రామంలోని రైతులు ప్రస్తుతం యూరియా మందు కొరతతో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాలు వచ్చి పంటలు వేసే సమయం వచ్చినా, అవసరమైన ఎరువులు అందుబాటులో లేకపోవడం రైతులను నిరాశకు గురిచేస్తోంది. యూరియా కట్టలు అందక పంటల సాగు వాయిదా పడుతోంది, పంటల ఉత్పత్తిపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉంది. ఈ సంక్షోభ సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రైతులకు కనీసమైన యూరియా సరఫరా చేయడంలో పూర్తిగా విఫలమైంది. రైతుల కష్టాలు తీర్చాలి అని చెప్పిన ప్రభుత్వం, ఇప్పుడు రైతుల అవసరాల వైపు కనీస శ్రద్ధ చూపడం లేదు.

ఈ పరిస్థితిని చూస్తే, గత ప్రభుత్వాన్ని %-% ముఖ్యంగా కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని %-% రైతులు గుర్తుచేసుకుంటున్నారు. అప్పట్లో అవసరమైన యూరియా కట్టలు ముందుగానే ప్రణాళికతో రైతుల చేతికి అందేవి. మౌలిక సదుపాయాలతో కూడిన వ్యవసాయ మద్దతు వ్యవస్థ రైతులను భరోసాతో సాగు చేసుకునేలా చేస్తుంది.కానీ ఇప్పుడు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితి పూర్తిగా మారిపోయింది. సరఫరాలో పారదర్శకత లేకపోవడం, ముందస్తు ప్రణాళిక లేకపోవడం వల్ల వ్యవసాయ శాఖ కట్టలు సమయానికి అందించడంలో పూర్తిగా విఫలమవుతోంది. రైతులు ప్రైవేట్ మార్కెట్లలో అధిక ధరలకి యూరియా కొనుగోలు చేయాల్సిన దుస్థితిలో ఉన్నారు."విత్తనాలు ఉన్నా యూరియా లేక సాగు ఆగిపోతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం చేతకానివాళ్ల పాలనలో వ్యవసాయరంగం కుంగిపోతోంది," అంటూ రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.రైతులకు తక్షణ సహాయం అందించాలి. యూరియా మందు సరఫరా మెరుగుపరచాలని, సకాలంలో అవసరమైన ఎరువులు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేస్తున్నాం.

## వాణిజ్యం సరదాగా ఉంటుంది..... వాణిజ్యం అందరికీ ముఖ్యం



ప్రభుత్వ డిగ్రీ అటానమస్ కళాశాల పాల్వంచలో అంతర్జాతీయ వాణిజ్య దినోత్సవం డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ముందుగా డిపార్ట్మెంట్ కామర్స్ లెక్చరర్ బి రమేష్ స్వాగతం తెలియజేయగా,ముఖ్యఅతిథిగా విచ్చేసిన కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పోలారపు పద్మ మాట్లాడుతూ.. అంతర్జాతీయ వాణిజ్య దినోత్సవం అనేది ప్రపంచ ఆర్థిక వృద్ధి మరియు సాంస్కృతిక మార్పిడిలో అంతర్జాతీయ వాణిజ్యం యొక్క ప్రాముఖ్యతను గుర్తించే రోజు అని ఇది ప్రతి సంవత్సరం ఆగస్టు 1వ సోమవారం నాడు జరుపుకుంటారని ఈ రోజున, ప్రపంచ వాణిజ్యం యొక్క ప్రాముఖ్యత మరియు పరస్పర అనుసంధాన ప్రపంచంలో దాని పాత్ర గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తారు అని ఆమె తెలియజేశారు. ఈ సందర్భంగా డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ హెచ్ ఓ డి పారెల్లి శ్రీనివాస్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తో అంతర్జాతీయ వాణిజ్యం ప్రాముఖ్యత దాంట్లో ఉన్నటువంటి అంశాలు సాంప్రదాయక వాణిజ్యం మరియు డిజిటల్ వాణిజ్యానికి మధ్య గల భేదాలను వివరించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాలలో వ్యాసరచన మరియు వకృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు ప్రిన్సిపల్ చేతులమీదుగా బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. డిపార్ట్మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కోటగిరి రాంబాబు వందన సమర్పణ చేయగా కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ జై మాధవి డాక్టర్ టీ అరుణకుమారి డాక్టర్ కొండలరావు డాక్టర్ వేముల కామేశ్వరరావు డాక్టర్ ఎన్ శ్రీదేవి విమల దీపిక పవన్ పర్వీన్ లీల ధర్మరాజు శ్రీను వెంకటకృష్ణ, రమేష్ మరియు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఆదివాసీల ఆరాధ్యుడు. సున్నం రాజయ్య

### అసెంబ్లీలో ఆదివాసీల గళాన్ని వినిపించిన ఏకైక ఎమ్మెల్యే సున్నం రాజయ్య.




. భద్రాచలం మాజీ ఎమ్మెల్యే తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అమరుడు ఆదివాసీల ఆరాధ్యుడు సున్నం రాజయ్య అని వారి ఆశయ సాధన కోసం కృషి చేయాలని అవాజ్ జిల్లా కార్యదర్శి అబ్దుల్ నబి, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా నాయకులు వజ్జా సురేష్ పిలుపునిచ్చారు. ఇల్లందు మండలం సీఎస్పీ బస్తీ గ్రామపంచాయతీ సున్నం రాజయ్య నగర్ లో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఇల్లందు మండల కమిటీ ఆధ్వర్యంలో సున్నం రాజయ్య ఐదో వర్ధంతి సభ అదేవిధంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవ సభను మండల కార్యదర్శి కొడెం బోస్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. సంఘం జెండాని సీనియర్ సభ్యురాలు పాయం నాగమ్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంత ఆదివాసీల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేశారని భద్రాచలం శాసనసభ్యులుగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారని ముఖ్యంగా పోడు భూముల సమస్యలు పరిష్కారం ప్రత్యక్ష పోరాటాలు నిర్వహించారని అన్నారు. అసెంబ్లీలో జీవో నెంబర్ 3, 1/70,పీసా వంటి చట్టాలు ఉండాలని మీద ఆదివాసి ఎమ్మెల్యేలను కలుపుకొని ఆదివాసి గళాన్ని వినిపించిన ఏకైక శాసనసభ్యులు సున్నం రాజయ్య ఒక్కడేనని అన్నారు. అటువంటి శాసనసభ్యులు మరణించడం ఆదివాసీ సమాజానికి తీరనిలోటని ఆదివాసీల ఐక్యంగా తమ సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహించడం ద్వారా వారి ఆశయ సాధనకు కృషి చేయాలని ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఏదైతే సున్నం రాజయ్య ఆదివాసీల అభివృద్ధి పరిరక్షణ కోసం కృషి చేశారో ఆ రకమైన ఉద్యమాలను నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఆదివాసి గిరిజన సంఘంగా వారికి నివాళులు అర్పిస్తూ వారి ఆశయ సాధన కోసం కృషి చేస్తామని ప్రతిజ్ఞ పునారు. తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఇల్లందు మండల మహాసభ ఆగస్టు ఆరో తారీఖున జరుగుతున్న నేపథ్యంలో ఆదివాసీలందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో కేవీపీస్ జిల్లా నాయకులు మన్నెం మోహన్ రావు, టి ఏ జి ఎస్ మండల కార్యదర్శి కొడెం బోస్,మూతి జయసుధ, తోలేం కుమారి,తాటి కుమారి,ఈసం లక్ష్మి, పూనెం భవానీ, సంతోష, వీరభద్రం, నీలారాణి, కోటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు యాన్యువల్ ఇన్స్పెక్షన్

### జిల్లా ఆర్మడ్ రిజర్వు విభాగంలోని అన్ని కార్యాలయాలను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్



జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు యాన్యువల్ ఇన్స్పెక్షన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.ముందుగా జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ కు చేరుకున్న ఎస్పీ గారు జిల్లా ఆర్మడ్ రిజర్వు పోలీసుల చేత గౌరవ వందనాన్ని స్వీకరించారు.అనంతరం అక్కడ విధులు నిర్వర్తించే అధికారులు మరియు సిబ్బంది యొక్క ప్రభుత్వ కిట్ ఆర్టికల్స్ ను తనిఖీ చేశారు.తరువాత అడ్మిన్ ఆర్ఐ కార్యాలయం,మోటార్ ట్రాన్స్పోర్ట్ కార్యాలయం,వెల్ఫేర్ కార్యాలయం మరియు ఆర్ఐ హెూంగార్డ్స్ ఆఫీసులలో రికార్డులను తనిఖీ చేశారు.బాంబు డిస్పోజల్ టీం,డాగ్ స్క్వాడ్ బృందాలను పరిశీలించి ఇంచార్జ్ అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ పోలీస్ శాఖలో పనిచేసే అధికారులు మరియు సిబ్బంది క్రమశిక్షణతో,నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని సూచించారు.ఎప్పటికప్పుడు పోలీస్ శాఖలో వినియోగించే సాంకేతికతను,శిక్షణను నేర్చుకుంటూ ప్రజలకు సేవలు అందించడంలో ముందుండాలని తెలిపారు.పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ శారీరక దృఢత్వంతో పాటు మానసికంగా కూడా దృఢంగా ఉండాలని,అందుకుగాను ప్రతిరోజూ వ్యాయామంతో పాటు యోగా,ధ్యానం వంటి వాటిని అలవాటు చేసుకోవాలని సూచించారు.ప్రతి ఒక్కరూ తమకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు.అనంతరం అధికారులు మరియు సిబ్బంది యొక్క సమస్యలు తెలుసుకున్నారు.ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని,వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,%మీూ% సుధాకర్, ఆర్ఐ హెూమ్ గార్డ్స్ నరసింహారావు,ఆర్ఐ అడ్మిన్ లాల్ బాబు,ఆర్ఐ వెల్ఫేర్ కృష్ణారావు మరియు ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ




పినపాక నియోజకవర్గం కరకగూడెంలోని కస్తూరిబా బాలికల విద్యాలయాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా కలెక్టర్ పాఠశాల లోని తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్, వంటగది మరియు మరుగుదొడ్లను పరిశీలించారు. తరగతి గదిలో విద్యార్థులతో మమేకమై వారికి అందుతున్న సదుపాయాలు విద్య బోధన ఏమైనా సమస్యలు ఉన్నాయా? మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా? పాఠ్యాంశాలపై పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతాల్లో బాలికలకు సమగ్ర విద్యను అందించడంలో కస్తూరిబా బాలికల విద్యాలయాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. విద్యార్థులకు నాణ్యమైన వసతులు, భద్రతా ప్రమాణాలు, ఆరోగ్యకరమైన ఆహారం కల్పించాల్సిన బాధ్యత మనపై ఉంది. ప్రతి విద్యార్థి చదువులో ఉన్నత స్థాయికి చేరేందుకు అవసరమైన పరిసర వాతావరణం పాఠశాలలో ఉండాలి. మౌలిక వసతుల కల్పనలో రాజీ ఉండరాదు కలెక్టర్ స్పష్టం చేశారు.పరిసరాలు పరిశుభ్రత తప్పకుండా పాటించాలి. మరియు విద్యార్థులకు మంచి రుచికరమైన భోజనం అందించాలి అని ఆదేశించారు. మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు.పాఠశాల ఆవరణలో మునగ, కరివేపాకు, ఉసిరి మొక్కలను విస్తృతంగా నాటాలన్నారు. విద్యార్థులకు ఔషధ మొక్కలు పై అవగాహన కల్పించాలని అన్నారు. పాఠశాలల్లో మురుగునీరు బయటకు వెళ్లేందుకు వీలుగా డ్రైనేజీ నిర్మించాలని దీనివల్ల విద్యార్థులు ఇబ్బందులకు గురి అవుతున్నారని కలెక్టర్ దృష్టికి ఉపాధ్యాయులు తీసుకురాగా డ్రైనేజీ నిర్మాణానికి అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ కరకగూడెంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన నవోదయ పాఠశాలలో ఏర్పాటుచేసిన తరగతి గదిలు, మరుగుదొడ్లు ఇతర మౌలిక సదుపాయాలు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ వ్యత్యా సంవత్సరంలో నవోదయ పాఠశాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. పరిశీలనలో కలెక్టర్ వెంట మండల విద్యాశాఖ అధికారి మంజుల, తాసిల్దార్ ఘంటా ప్రతాప్, డిప్యూటీ తాసిల్దార్ కాంతారావు, పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి, ఆర్ ఐ కృష్ణ ప్రసాద్ మరియు ఏఈ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరులో నూతన బ్లడ్ బ్యాంక్ ప్రారంభం...

### రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచిన జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్..




మణుగూరులోని వంద పడకల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నూతన ఏర్పాటుచేసిన రక్త నిల్వ కేంద్రం సోమవారం ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్, రిబ్బన్ కటింగ్ చేసి, బ్లడ్ బ్యాంక్ లో ఏర్పాట్లను పరిశీలించారు . రక్త నిల్వ కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం కలెక్టర్ స్వయంగా రక్తదానం చేసి ప్రజలకు రక్తదానంపై అవగాహన కల్పిస్తూ ఆదర్శంగా నిలిచారు.

అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.."రక్తదానం అంటే ప్రాణదానం, మనం ఇచ్చే ఒక్క యూనిట్ రక్తం ఇతరరికి జీవం పోసే వరంగా మారుతుంది. గర్భిణీలు, తలసీమియా, సికిల్ సెల్, అనీమియా వంటి వ్యాధులతో బాధపడేవారు, ప్రమాదాల వల్ల గాయపడిన వారు రక్తానికి ముఖ్యంగా ఆధారపడుతారు. ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ సంవత్సరంలో కనీసం రెండు సార్లు రక్తదానం చేయాలిఅని పిలుపునిచ్చారు.రక్తదానం చేయడం ద్వారా రక్తహీనతతో బాధపడే గర్భిణీలు, తల సేమియా, సికిల్ సెల్, అనీమియా, వంటి రోగులకు మరియు ప్రమాదాల్లో గాయపడిన వారికి ఈ రక్తం ప్రాణ రక్షణగా మారుతుంది అన్నారు. మణుగూరులో ఈ రక్త నిల్వ కేంద్రం ఏర్పాటు కావడం ద్వారా, అత్యవసర పరిస్థితులలో పేషెంట్లకు రక్తాన్ని సమీపంలోనే అందుబాటులోకి తేవచ్చు. ఇప్పటి వరకు రక్త అవసరాల కోసం ఖమ్మం, భద్రాచలం తదితర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని, ఇకపై అది అవసరం లేదని కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇచ్చిన స్ఫూర్తితో డి సి హెచ్ ఎస్ డాక్టర్ రవిబాబు, ఆసుపత్రి సూపరిడెంట్ డాక్టర్ సునీల్ మరియు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది ముందుకు వచ్చి రక్తదానం చేశారు. సందర్భంగా 20 మంది రక్తదానం చేశారు. నూతనంగా ప్రారంభించిన రక్తనిల్వ కేంద్రానికి సరిపడా రక్త నిల్వల కోసం ఈ రక్తాన్ని ఉపయోగిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషలిస్ట్ వైద్యులు, నర్సులు, పారామెడికల్ సిబ్బంది, మరియు శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# సాటివారిగూడెం గ్రామ పంచాయతీ లో పలు అభివృద్ధి కార్యక్రమాలు

### శంకుస్థాపన శిలాఫలకం ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

లక్ష్మీదేవి పల్లి మండలం , సాటివారిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో ఎస్సి కాలనీ , సాటివారిగూడెం గ్రామంలో సి.సి రోడ్డు , డ్రైన్లు నిర్మాణానికై కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యుడు కూనంనేని సాంబశివరావు ఆధ్వర్యంలో శంకుస్థాపన శిలాఫలకం ప్రారంభించారు. సాటివారిగూడెం గ్రామ పంచాయతీ అభివృద్ధిలో భాగంగా విచ్చేసిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎస్.కె సాభిర్ పాష, లను సాటివారిగూడెం గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ పునేం సంధ్య ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. తమ గ్రామ పంచాయతీ అభివృద్ధి కొరకు రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి లను కొరినట్లుగానే గ్రామ పంచాయతీ అభివృద్ధికి సహకరించారని మాజీ సర్పంచ్ పునేం సంధ్య అన్నారు. ఎమ్మెల్యే కూనంనేని చొరవతో మరింత వేగంగా అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో సాటివారిగూడెం గ్రామ పంచాయతీ లో పలు అభివృద్ధి కార్యక్రమాల కొరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తుమ్ చౌదరి , పెదబాబు , కూచిపూడి జగన్ , పునేం శ్రీనివాస్ , కొంపెల్లి వీరయ్యల సహకారం ఉన్నదని అన్నారు. సాటివారిగూడెం గ్రామంలో జరగనున్న అభివృద్ధి కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎస్.కె సాభిర్ పాష, లకు తమ గ్రామ పంచాయతీ ప్రజల తరపున మాజీ సర్పంచ్ పునేం సంధ్య అభినందనలు తెలిపారు.





# పినపాక నియోజకవర్గం బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం





### ముఖ్యఅతిథిగా హాజరైన భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం మణుగూరు మండలం హనుమాన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై సమావేశంలో ప్రసంగించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పినపాక మాజీ శాసనసభ్యుడు రేగా కాంతారావుఈ సందర్భంగా రేగా కాంతారావు మాట్లాడుతూలిరాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో నియోజకవర్గ లో ఉన్న జడ్పిటిసి,ఎంపీపీ, ఎంపీటీసీ,సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు మెంబర్ల స్థానాలను అత్యధిక మెజారిటీతో కైవసం చేసుకోవడానికి ప్రతి ఒక్క బి ఆర్ ఎస్ కార్యకర్త కష్టపడాలని తెలియజేశారు ఎన్నికలలో పోటీ చేయాలనుకున్న అభ్యర్థులు ప్రతి ఒక్కరూ తమ గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి ఎల్లవేళలా ప్రజా సమస్యలను చూసుకుంటూ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకోవాలని అన్నారు అమలు కానీ ఆరు గ్యారెంటీలు 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ తప్పిదాలను అదేవిధంగా మన బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగినటువంటి అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలని అన్నారు స్థానిక శాసన సభ్యుడు ప్రజాపాలనన్ని వదిలేసి కమిషన్ల పాలన మీద నియోజకవర్గంలో తిరుగుతూ గెలిపించిన ప్రజానీకాన్ని గాలికి వదిలేసి గాలి మోటర్ లో తిరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం మొండి పాలనను ప్రజలకు తెలియజేయాలని సూచించారు...అదేవిధంగా రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అత్యధిక శాసనసభ స్థానాలను కైవసం చేసుకొని అధికారం చేపడుతుందని తెలియజేసి,బిఆర్ఎస్ పార్టీలో ఉన్న ప్రతి ఒక్క కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటాని,తెలియజేశారు..

## వీరికి అందని పీఎం కిసాన్ స్కీమ్ డబ్బులు.. కారణాలు ఏంటో తెలుసా..?



రైతులకు వ్యవసాయంలో సహాయం అందించడానికి ప్రభుత్వం సంవత్సరానికి మూడు సార్లు రూ. 2,000 ఉచితంగా సహాయం అందిస్తుంది. సంవత్సరానికి రూ. 6,000 విడుదల చేస్తుంది. 2019లో కేంద్రం ఈ స్కీమ్‌ను ప్రారంభించింది. ఈ పథకం కింద ఇప్పటివరకు 20 వాయిదాలు విడుదల చేసింది కేంద్రం.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శనివారం ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన (పిఎం కిసాన్ పథకం) కింద 20వ విడతగా రూ.20,500 కోట్లను విడుదల చేశారు. 9.7 కోట్లకు పైగా రైతులకు వారి బ్యాంకు ఖాతాల్లో నేరుగా రూ.2,000 బదిలీ అయ్యాయి. ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో వివిధ అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభిస్తూ నరేంద్ర మోడీ పిఎం కిసాన్ డబ్బును విడుదల చేశారు.రైతులకు వ్యవసాయంలో సహాయం అందించడానికి ప్రభుత్వం సంవత్సరానికి మూడు సార్లు రూ. 2,000 ఉచితంగా సహాయం అందిస్తుంది. సంవత్సరానికి రూ. 6,000 విడుదల చేస్తుంది. 2019లో కేంద్రం ఈ స్కీమ్‌ను ప్రారంభించింది. ఈ పథకం కింద ఇప్పటివరకు 20 వాయిదాలు విడుదల చేసింది కేంద్రం.కింది రైతులు వ్యవసాయ భూమిని కలిగి ఉన్నప్పటికీ, ప్రధాన మంత్రి కిసాన్ యోజనకు అర్హులు కాదు. ప్రధానమంత్రి కిసాన్ యోజన కుటుంబంలో రాజ్యాంగ పదవిలో ఉన్నవారు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, మేయర్లు, జిల్లా పంచాయతీ చైర్మన్లు, ప్రభుత్వ అధికారులు, ఆదాయపు పన్ను చెల్లింపుదారులు, నిపుణులు, ప్రస్తుత లేదా మాజీ సభ్యులకు ఈ పీఎం కిసాన్ స్కీమ్ అందుబాటులో ఉండదు. తల్లిదండ్రులు జీవించి ఉన్నప్పుడు వారి నుండి బదిలీ చేయబడిన భూమిని కలిగి ఉన్న పిల్లలకు కూడా %ూవీ% కిసాన్ డబ్బు అందదు. కుటుంబంలో భార్యాభర్తలకు ఇద్దరికి పీఎం కిసాన్ రాదు. ఇద్దరిలో ఎవరికో ఒకరికి వస్తుంది.పీఎంకిసాన్ పథకానికి అర్హత కలిగి ఉండి, నమోదు చేసుకున్నప్పటికీ %వఖ్జ% చేయని రైతులకు డబ్బు అందదు. లేదా బ్యాంకు ఖాతాకు ఆధార్ లింక్ చేయకపోతే డబ్బు అందదు. ఆధార్ ద్వారా %వఖ్జ%తో పాటు భూమి పత్రాలను తిరిగి సమర్పించడం తప్పనిసరి.

### ఆన్‌లైన్ ట్రేడింగ్ స్కామ్.. దీని బారిన పడకుండా ఉండాలంటే ఏం చేయాలంటే?

ఆన్‌లైన్ ట్రేడింగ్ స్కామ్‌లు ప్రజలను దోచుకుంటున్నాయి. నకిలీ యాప్‌లు, వాట్సాప్ గ్రూపులు, సెలబ్రిటీల పేర్లతో మోసగాళ్ళు అమాయకులను మోసం చేస్తున్నారు. అధిక రాబడి హామీ ఇచ్చి, డబ్బులు దోచుకుంటున్నారు. %ూజుదీ×% నమోదు ప్లాట్‌ఫామ్‌లు, యాప్‌లను ధృవీకరించడం, అవాస్తవిక రాబడిని నమ్మకపోవడం ద్వారా మనం మనల్ని మనం రక్షించుకోవచ్చు.%ఆన్‌లైన్ ట్రేడింగ్ స్కామ్‌లు దేశంలో ఎక్కువగా జరుగుతున్న సైబర్ నేరాలలో ఒకటిగా మారాయి. మోసగాళ్ళు నకిలీ ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్‌లు, వాట్సాప్ గ్రూపులు, సెలబ్రిటీల చిత్రాలను ఉపయోగించి అమాయకులను దారుణంగా మోసం చేస్తున్నారు.అధిక రాబడిని ఆశ చూపించి, బాధితులు డబ్బును డిపాజిట్ చేయడం ప్రారంభించిన తర్వాత స్కామర్లు వారికి రాబడిని చూపించడం ప్రారంభిస్తారు. అలా పెట్టుబడి దారులు పూర్తిగా నమ్మిన తర్వాత పెద్ద మొత్తంలో డబ్బులు డిపాజిట్ చేస్తే ఎక్కువ లాభాలు వస్తాయని ఆశపడిన సమయంలో పెద్ద మొత్తంలో డబ్బులు డిపాజిట్ చేయించుకొని స్కామర్లు సైట్‌ను క్లోజ్ చేస్తారు. పెట్టుబడి పెట్టిన వారు తమ డబ్బును పోగొట్టుకుంటారు.

ఈ ట్రేడింగ్ స్కామ్‌లు ఎలా పని చేస్తాయి?

నకిలీ యాప్‌లు, వెబ్‌సైట్‌లు.. స్కామర్‌లు నిజమైన ప్లాట్‌ఫారమ్‌లను అనుకరించే ప్రొఫెషనల్‌గా కనిపించే ట్రేడింగ్ యాప్‌లు, వెబ్‌సైట్‌లను సృష్టిస్తారు. బాధితులు మరింత పెట్టుబడి పెట్టడానికి ప్రోత్సహించడానికి ఈ యాప్‌లు తరచుగా నకిలీ లాభాలను చూపుతాయి.వాట్సాప్, టెలిగ్రామ్ గ్రూపులు.. మోసగాళ్ళు ట్రేడింగ్ చిట్కాలను అందిస్తున్నామని చెప్పుకుంటూ వ్యక్తులను వేర్వేరు గ్రూపులలో చేర్చుతారు. ఈ గ్రూపులు నమ్మకాన్ని పెంపొందించడానికి నకిలీ విజయగాథలతో నిండి ఉంటాయి. అలాగే వారి ఇతర గ్రూపు సభ్యులు పెట్టుబడి పెట్టి డబ్బు సంపాదించిన వ్యక్తిగా నటిస్తారు

నకిలీ సెలబ్రిటీ ఎండార్స్‌మెంట్‌లు .. స్కామర్లు రతన్ టాటా, ముఖేష్ అంబానీ, సచిన్ టెండూల్కర్ వంటి ప్రముఖుల చిత్రాలను దుర్వినియోగం చేసి, వారి నకిలీ ప్లాట్‌ఫారమ్‌లను విశ్వసనీయంగా చూపించడానికి ప్రయత్నిస్తారు.అధిక రాబడి హామీ.. బాధితులకు ప్రారంభంలో రోజువారీ రాబడిలో 5%-%10 శాతం వరకు హామీ ఇస్తారు.

## బీసీ బిల్లు ఆమోద ధర్నాకి బయలుదేరిన ఎమ్మెల్యే జారె



నేటి నుండి ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరగనున్న బీసీ కులగణన బిల్లు ఆమోదం కోసం చేపట్టే ధర్నాకి అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ కాంగ్రెస్ శ్రేణులతో బయలుదేరారు ఈ సందర్భంగా మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు అయితే కేంద్ర ప్రభుత్వమే బీసీ రిజర్వేషన్లకు ప్రధాన అడ్డంకిగా మారిందని ఆయన ఆరోపించారు బీసీల హక్కుల పరిరక్షణ కోసం ఆగస్టు 5, 6, 7 తేదీలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఢిల్లీలో భారీ ధర్నా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు దేశవ్యాప్తంగా ఉన్న ఓబీసీలకు రాహుల్ గాంధీ అండగా ఉంటారని వారి హక్కుల కోసం పోరాడుతున్నారని ఆయన పేర్కొన్నారు 9వ షెడ్యూల్‌లో బీసీ బిల్లును చేర్చడానికి కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ డిమాండ్ చేశారు బీసీలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు కల్పించడంలో కేంద్రం నిర్లక్ష్యం వహిస్తోందని ఆయన విమర్శించారు బీసీల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని కానీ కేంద్రం సహకరించకపోవడం వల్ల అవి పూర్తిగా ఆచరణలోకి రావడం లేదన్నారు బీసీల ఆశయాలను నెరవేర్చడానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఇందుకోసం అన్ని విధాలా పోరాడుతొందన్నారు బీసీల హక్కుల కోసం జరుగుతున్న ఈ పోరాటంలో అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు ఢిల్లీలో జరిగే ధర్నాకు రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో తరలిరావాలని ఆయన కోరారు రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బీసీల ప్రయోజనాలను కాపాడుతుందని వారి అభ్యున్నతికి కృషి చేస్తుందని ఆయన అన్నారు బీసీ రిజర్వేషన్ల సాధన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని బీసీలకు న్యాయం జరిగే వరకు ఈ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు పినపాక నియోజకవర్గం

## లివ్‌ఇన్ రిలేషన్‌లో ఉన్న మహిళలకు.. తమ భాగస్వామి ఆస్తిలో హక్కు ఉంటుందా?.. చట్టం ఏం చెబుతోంది!



భారతదేశంలో రోజురోజుకూ లివ్-ఇన్ రిలేషన్స్ పెరుగుతున్నాయి. ప్రస్తుత జనరేషన్‌లో ఇదొక ట్రెండ్‌గా మారింది. కొన్ని నివేదికల ప్రకారం.. 10 మంది జంటల్లో కనీసం ఒక జంటైనా లివ్‌ఇన్ రిలేషన్‌లో ఉంటున్నారు. అయితే వీరిమధ్య గొడవలు వచ్చి, వారు విడిపోవాలనుకుంటే.. అప్పుడు మహిళల రక్షణకు ఎలాంటి చట్టపరమైన హక్కులు ఉన్నాయో తెలుసుకుందాం పదండి.భారతదేశంలో రోజురోజుకూ లివ్-ఇన్ రిలేషన్స్ పెరుగుతున్నాయి. ప్రస్తుత జనరేషన్‌లో ఇదొక ట్రెండ్‌గా మారింది. ఈ సంబంధాన్ని సమాజం ఒప్పుకోకపోయినా.. చట్టం వాటిని నేరంగా మాత్రం పరిగణించట్లేదు. ఇండియాలో లివ్‌ఇన్ రిలేషన్స్ చట్టబద్ధంగా గుర్తించబడినప్పికీ వాటికి కోర్టులు కొన్ని షరతులను విధించాయి. మేజర్స్ మాత్రమే ఇలా కలిసి ఉండడానికి అర్హులు.. అయితే, లివ్-ఇన్ రిలేషన్‌లో జంటల మధ్య భిన్నాభిప్రాయాలు కారణంగా కొన్ని సార్లు విభేదాలు రావచ్చు. అలాంటి సందర్భాల్లో మహిళలపై దుర్వినియోగం లేదా హింస జరగవచ్చు. అప్పుడు వారు విడిపోవాలనుకుంటారు. అయితే ఇలా విడిపోయేప్పుడు వారి భాగస్వామి ఆస్తిలో మహిళలకు హక్కు ఉంటుందా లేదా అని చాలా మందిలో కొన్ని ప్రశ్నలు ఉంటాయి. అయితే ఇప్పుడు వాటి గురించి తెలుసుకుందాం పదండి.కొన్ని అధ్యయనాలు నివేదికల ప్రకారం, భారతదేశంలో ముఖ్యంగా ఢిల్లీ, ముంబై, బెంగళూరు, పూణే, హైదరాబాద్ వంటి మెట్రోపాలిటన్ నగరాల్లో లైవ్-ఇన్ రిలేషన్‌లో ఉండే జంటల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ప్రతి 10 జంటలలో 1 జంట లైవ్-ఇన్ రిలేషన్‌లో ఉంటున్నారు. ఉత్తరాఖండ్‌లో యూనిఫాం సివిల్ కోడ్ ) అమలు తర్వాత మొదటిసారిగా లైవ్-ఇన్ సంబంధాలలో ఉన్న జంటలకు చట్టపరమైన గుర్తింపు లభించింది. ఈ కోడ్ ప్రకారం ఎక్కువకాలం లివింగ్-ఇన్ రిలేషన్‌షిప్‌లో ఉన్న స్త్రీ కూడా ఇల్లాలుగా పరిగణించబడుతుంది. గహ హింస, జీవనాధారం వంటి చట్టాల నుంచి ఆమె రక్షణ కూడా పొందుతుంది. ఎక్కువ కాలం లివ్‌ఇన్ రిలేషన్‌లో ఉన్న మహిళను ఆమె భాగస్వామి వదిలేసి వెళ్లాలని నిర్ణయించుకుంటే.. అతడి నుంచి ఆమె భరణం కూడా పొందవచ్చని కొన్ని నివేదికలు పేర్కొన్నాయి.ఒక వ్యక్తితో లివిన్‌లో ఉన్న మహిళకు తన భాగస్వామి ఇంట్లో నివసించే హక్కు ఉంటుందని %ఖజజ% తెలిపింది. ఒక వేళ ఆమెను ఇంట్లో ఉండగానికి తన భాగస్వామి నిరాకరిస్తే, ఆమె చట్టబద్ధంగా తన హక్కును వినియోగించుకోవచ్చని పేర్కొంది. ఇద్దరు లివింగ్‌లో ఉన్నప్పుడు బిడ్డకు జన్మనిస్తే.. ఆ పిల్లలను కూడా చట్టబద్దంగా పరిగణించబడుతారు. పిల్లలు తమ తండ్రితో సమానమైన హక్కులను పొందువచ్చు. అంతేకాకుండా తండ్రి సంపాదించిన ఆస్తిపై ఆ పిల్లలకు పూర్తి హక్కులు ఉంటాయి.

## లివ్‌ఇన్ రిలేషన్‌లో ఉన్న మహిళలకు.. తమ భాగస్వామి ఆస్తిలో హక్కు ఉంటుందా?.. చట్టం ఏం చెబుతోంది!

భారతదేశంలో రోజురోజుకూ లివ్-ఇన్ రిలేషన్స్ పెరుగుతున్నాయి. ప్రస్తుత జనరేషన్‌లో ఇదొక ట్రెండ్‌గా మారింది. కొన్ని నివేదికల ప్రకారం.. 10 మంది జంటల్లో కనీసం ఒక జంటైనా లివ్‌ఇన్ రిలేషన్‌లో ఉంటున్నారు. అయితే వీరిమధ్య గొడవలు వచ్చి, వారు విడిపోవాలనుకుంటే.. అప్పుడు మహిళల రక్షణకు ఎలాంటి చట్టపరమైన హక్కులు ఉన్నాయో తెలుసుకుందాం పదండి.భారతదేశంలో రోజురోజుకూ లివ్-ఇన్ రిలేషన్స్ పెరుగుతున్నాయి. ప్రస్తుత జనరేషన్‌లో ఇదొక ట్రెండ్‌గా మారింది. ఈ సంబంధాన్ని సమాజం ఒప్పుకోకపోయినా.. చట్టం వాటిని నేరంగా మాత్రం పరిగణించట్లేదు. ఇండియాలో లివ్‌ఇన్ రిలేషన్స్ చట్టబద్ధంగా గుర్తించబడినప్పికీ వాటికి కోర్టులు కొన్ని షరతులను విధించాయి. మేజర్స్ మాత్రమే ఇలా కలిసి ఉండడానికి అర్హులు.. అయితే, లివ్-ఇన్ రిలేషన్‌లో జంటల మధ్య భిన్నాభిప్రాయాలు కారణంగా కొన్ని సార్లు విభేదాలు రావచ్చు.